Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 107 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 23-4-2025 పేజీలు :12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

## లోయలో పడిన వ్యాన్..16 మంది మృతి



దక్షిణ పాకిస్థానలో వేగంగా వెళుతున్న వ్యాన్ లోయలో పడిపోవడంతో మహిళలు, పిల్లలు సహా కనీసం 16 మంది మృతి చెందగా, 30 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. సింధ్ ప్రాంతంలోని జంషోరో జిల్లాలో సోమవారం ఈ ప్రమాదం జరిగింది. అందిన వివరాల ప్రకారం, కొండ ప్రాంతంలో వ్యాన్ డ్రైవర్ అతి వేగం కారణంగా వాహనం అదుపు తప్పి గంటలో పడిపోయింది. 16 మంది అక్కడికక్కడే మృతి చెందగా, 30 మంది గాయపడ్డారని సమాచారం.పంజాబ్ ప్రాంతం లోని లాపారి నుండి సింధ్ ప్రాంతంలోని బాడిన్‌కు కోల్హి తెగకు చెందిన వ్యక్తులను వ్యాన్ తీసుకెళుతుండగా దర్ఘటనకు గురయింది.

## కశ్మీర్ లో ఉగ్రదాడి..
## బాధ్యులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు: కిషన్‌రెడ్డి



**హైదరాబాద్:** పౌరులపై జరిగిన ఉగ్రదాడి తనను తీవ్ర వేదనకు గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం అనంతనాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులపై ఆయన స్పందించారు. ఇది పిరికిపంద, అమానవీయ క్రూరమైన చర్య అని..ఈ ఘటనలో బాధ్యులను వదిలిపెట్టబోమని అన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నానని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం ఐక్యంగా ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

మిగతా

## 'భూ భారతి'ని
## దుర్వినియోగం చేస్తే ఉపేక్షించం


-మంత్రి పొంగులేటి



'భూ భారతి' చట్టాన్ని ఎవరు దుర్వినియోగం చేసినా ఉపేక్షించేది లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మంగళవారం ఏర్పాటు చేసిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక ఎంఎల్ఏ కుంభం అనిల్

మిగతా 2లో

## మరోసారి నెత్తురోడిన
# కశ్మీర్ లోయ



దక్షిణ కాశ్మీర్‌లోని పహల్గామ్, ఒకప్పుడు పర్యాటకులతో కళకళలాడే ప్రశాంత లోయ, ఒక్కసారిగా భీతావహ దృశ్యానికి సాక్ష్యంగా నిలిచింది. లష్కరే తోయిబా (%హాజు%) ఉగ్రవాదులు జరిపిన హఠాత్ దాడిలో అమాయక పర్యాటకుల రక్తం నేలపై చిందింది. ప్రకృతి ఒడిలో సేద తీరాలని వచ్చిన ఆ 27 మంది ఊహించని రీతిలో మృత్యు ఒడికి చేరుకున్నారు. వారి ఆనందపు కేరింతలు కాస్తా ఆర్తనాదాలుగా మారి, ఆ లోయంతా విషాద ఛాయలు అలముకున్నాయి

ప్రకృతి ఒడిలో సేద తీరాలని వచ్చిన ఆ 27 మంది ఊహించని రీతిలో మృత్యు ఒడికి చేరుకున్నారు. వారి ఆనందపు కేరింతలు కాస్తా ఆర్తనాదాలుగా మారి, ఆ లోయంతా విషాద ఛాయలు అలముకున్నాయి.

ప్రకృతి ఒడిలో సేద తీరాలని వచ్చిన ఆ 27 మంది ఊహించని రీతిలో మృత్యు ఒడికి చేరుకున్నారు. వారి ఆనందపు కేరింతలు కాస్తా ఆర్తనాదాలుగా మారి, ఆ లోయంతా విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ దుర్ఘటన కేవలం ఒక ప్రాంతాన్ని మాత్రమే కాదు, యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. పర్యాటకంపై ఆధారపడి జీవిస్తున్న ఎన్నో కుటుంబాలు ఒక్కసారిగా దిక్కుతోచని స్థితికి చేరుకున్నాయి. అందమైన లోయ రక్తంతో తడిసి ముద్దవడం, శాంతిని కోరుకున్న వారి ప్రాణాలు ఉగ్రవాదుల చేతుల్లో అంతమవ్వడం మానవత్వానికే కళంకంగా నిలిచింది. ఈ దాడి మన భద్రతా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతోంది. పర్యాటక ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉగ్రవాదుల యొక్క ఈ పిరికి చర్య వారి దుర్మార్గపు ఆలోచనలకు నిదర్శనం. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని భీభత్సం సృష్టించడం వారి పిరికితనానికి నిదర్శనం. భారత ప్రభుత్వం ఈ దాడిని తీవ్రంగా పరిగణించి, బాధ్యులైన ఉగ్రవాదులను గుర్తించి కఠినంగా శిక్షించాలి. అంతేకాకుండా, కాశ్మీర్ లోయలో శాంతిని నెలకొల్పడానికి మరింత దృఢమైన చర్యలు చేపట్టాలి. అమాయక పర్యాటకుల ప్రాణాలు పోవడానికి కారణమైన ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకోవడమే వారికి మనం అర్పించే నిజమైన నివాళి. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు మనమందరం అండగా నిలబడాలి. పహల్గామ్‌లో చిందిన ఆ రక్తపు మరకలు ఎప్పటికీ మానని గాయాలై మనల్ని వెంటాడుతూనే ఉంటాయి. ఈ ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడిని అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు జరిపిన ఈ దాడి మానవత్వానికే మాయని మచ్చ అని ఆయన అన్నారు. అమాయక ప్రజల ప్రాణాలను బలిగొనే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. దక్షిణ కాశ్మీర్‌లోని పహల్గామ్, ఒకప్పుడు పర్యాటకులతో కళకళలాడే ప్రశాంత లోయ, ఒక్కసారిగా భీతావహ దృశ్యానికి సాక్ష్యంగా నిలిచింది. లష్కరే తోయిబా (%హాజు%) ఉగ్రవాదులు జరిపిన హఠాత్ దాడిలో అమాయక పర్యాటకుల రక్తం నేలపై చిందింది. ప్రకృతి ఒడిలో సేద తీరాలని

మిగతా 2లో

- మరోసారి నెత్తురోడిన కశ్మీర్ లోయ
- ప్రఖ్యాత పర్యాటక కేంద్రంపై ఉగ్ర పంజా
- ఘటన స్థలంలో హృదయ విదారక దృశ్యాలు
- దక్షిణ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడి
- ప్రభుత్వ వర్గాల ప్రకారం కనీసం 27 మంది మృతి
- మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన రావాల్సి ఉందన్న సీఎం ఒమర్ అబ్దుల్లా
- దాడిని ఖండించిన ప్రధాని మోదీ, కఠిన చర్యలకు ఆదేశం
- పరిస్థితి సమీక్షకు శ్రీనగర్ బయలుదేరిన హోం మంత్రి అమిత్ షా



## సౌదీ అరేబియాలో మోదీ ..
## గగనతలంలోనే అపూర్వ స్వాగతం

జెడ్డా -భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండురోజుల పర్యటనకు నేడు సౌదీ అరేబియా చేరుకున్నారు. ఈ సందర్భంగా సౌదీ అరేబియా ప్రభుత్వం ఆయనకు అపూర్వ రీతిలో స్వాగతం పలికింది. ప్రధాని మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే, రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన యుద్ధ విమానాలు దానిని అనుసరిస్తూ ప్రత్యేక గౌరవం అందించాయి. ప్రధాని విమానానికి ఇరువైపులా ఎస్కార్ట్‌గా వచ్చిన ఎఫ్-15 ఫైటర్ జెట్‌లు ఆయనకు స్వాగతం పలికినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇటువంటి గౌరవం చాలా అరుదుగా లభిస్తుంది. ఈ ప్రత్యేక స్వాగతం ఇరు దేశాల మధ్య, ముఖ్యంగా రక్షణ రంగంలో బలపడుతున్న సంబంధాలకు నిదర్శనంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక ఈ పర్యటనలో ప్రధానంగా ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించనున్నారు. ఇటీవల ప్రధాని మోదీ, సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌ల మధ్య జరిగిన చర్చల అనంతరం పలు కీలక ఒప్పందాలు కుదిరాయి. ఈ నేపథ్యంలో తాజా పర్యటన మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత్, సౌదీ అరేబియాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోంది. ఈ పర్యటన ద్వారా ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఇరు దేశాలు ఆకాంక్షిస్తున్నాయి. సౌదీ అరేబియా యువరాజు మొ హమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు



2

## ఆ పోలీసు అధికారుల పేర్లు రాసి పెట్టుకుంటాం.. రిటైరైనా వదిలేది లేదు!:

- కేటీఆర్ హెచ్చరిక
- లగచర్ల బాధితులను కొంతమంది పోలీసులు వేధిస్తున్నారని తెలిసిందన్న కేటీఆర్
- మూడేళ్లలో అధికారంలోకి వచ్చి చర్యలు తీసుకుంటామన్న కేటీఆర్
- సీఎం క్షమాపణ చెప్పాలని, పోలీసులను తొలగించాలని డిమాండ్

## హైదరాబాద్ మెట్రో రైలుకు బెట్టింగ్ యాప్స్ సెగ..

- హైదరాబాద్ మెట్రో రైళ్లలో బెట్టింగ్ యాప్స్ ప్రచారం ఆరోపణలు
- హైకోర్టులో మెట్రో సంస్థపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు
- న్యాయవాది నాగూర్‌బాబు పిటిషన్



2



2లో

## హిరోషిమా అసెంబ్లీని సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి !

## అలా రుణాలు ఇచ్చే యాప్‌ల ఉచ్చులో చిక్కుకోవద్దు: సజ్జనార్

- ఆకర్షణీయ ప్రకటనలతో రుణ యాప్‌ల నిర్వాహకులు ప్రజలను మోసం చేస్తున్నారని వెల్లడి
- రిజిస్ట్రేషన్ సమయంలో వ్యక్తిగత డేటాను సేకరిస్తున్నారన్న సజ్జనార్



రుణాలిచ్చే యాప్‌ల ఉచ్చులో చిక్కుకోవద్దని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఆయన ట్వీట్ చేశారు. రుణ యాప్ నిర్వాహకులు ఆకర్షణీయమైన ప్రకటనలతో ప్రజలని ఏమారుస్తున్నారని పేర్కొన్నారు. లోన్ రిజిస్ట్రేషన్ పేరుతో ఫోన్

మిగతా 2లో

సత్యమేవ జయతే



# మరోసారి నెత్తురోడిన కశ్మీర్ లోయ

వచ్చిన ఆ 27 మంది ఊహించని రీతిలో మృత్యు ఒడికి చేరుకున్నారు. వారి ఆనందపు కేరింతలు కాస్తా ఆర్తనాదాలుగా మారి, ఆ లోయంతా విషాద ఛాయలు అలముకున్నాయిప్రకృతి ఒడిలో సేద తీరాలని వచ్చిన ఆ 27 మంది ఊహించని రీతిలో మృత్యు ఒడికి చేరుకున్నారు. వారి ఆనందపు కేరింతలు కాస్తా ఆర్తనాదాలుగా మారి, ఆ లోయంతా విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ దుర్ఘటన కేవలం ఒక ప్రాంతాన్ని మాత్రమే కాదు, యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. పర్యాటకంపై ఆధారపడి జీవిస్తున్న ఎన్నో కుటుంబాలు ఒక్కసారిగా దిక్కుతోచని స్థితికి చేరుకున్నాయి. అందమైన లోయ రక్తంతో తడిసి ముద్దవడం, శాంతిని కోరుకున్న వారి ప్రాణాలు ఉగ్రవాదుల చేతుల్లో అంతమవ్వడం మానవత్వానికే కళంకంగా నిలిచింది. ఈ దాడి మన భద్రతా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతోంది. పర్యాటక ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉగ్రవాదుల యొక్క ఈ పిరికి చర్య వారి దుర్మార్గపు ఆలోచనలకు నిదర్శనం. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని భీభత్సం సృష్టించడం వారి పిరికితనానికి నిదర్శనం. భారత ప్రభుత్వం ఈ దాడిని తీవ్రంగా పరిగణించి, బాధ్యులైన ఉగ్రవాదులను గుర్తించి కఠినంగా శిక్షించాలి. అంతేకాకుండా, కాశ్మీర్ లోయలో శాంతిని నెలకొల్పడానికి మరింత దృఢమైన చర్యలు చేపట్టాలి. అమాయక పర్యాటకుల ప్రాణాలు పోవడానికి కారణమైన ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకోవడమే వారికి మనం అర్పించే నిజమైన నివాళి. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు మనమందరం అండగా నిలబడాలి. పహల్గామ్‌లో చిందిన ఆ రక్తపు మరకలు ఎప్పటికీ మానని గాయాలై మనల్ని వెంటాడుతూనే ఉంటాయి.

ఈ ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడిని అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. అమాయక





పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు జరిపిన ఈ దాడి మానవత్వానికే మాయని మచ్చ అని ఆయన అన్నారు. అమాయక ప్రజల ప్రాణాలను బలిగొనే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. దక్షిణ కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన పహల్గాంలో తీవ్ర ఉగ్రదాడి జరిగింది. పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఈ దాడిలో కనీసం 20 నుంచి 25 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రభుత్వ వర్గాలు ప్రాథమికంగా వెల్లడించాయని ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ ఘటనతో కశ్మీర్ లోయ మరోసారి ఉలిక్కిపడింది. మృతుల సంఖ్యను ఇంకా ధృవీకరించాల్సి ఉందని, పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటిస్తామని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ఇటీవలి సంవత్సరాలలో పౌరులే లక్ష్యంగా జరిగిన దాడుల్లో ఇది అత్యంత తీవ్రమైనదని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. గాయపడిన వారికి చికిత్స అందిస్తున్న ఒక ఆసుపత్రిలోని వైద్యుడు మాట్లాడుతూ, ఈ ఘటనలో గాయపడిన 12 మంది తమ ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు. పర్యాటకుల వివరాల కోసం అనంత్‌నాగ్ పోలీసులు అత్యవసర సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పర్యాటకులకు సహాయం లేదా పర్యాటకుల సమాచారం కోసం ఈ ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వివరాలు తెలుసుకోవాలనుకునే వారు 9596777669, 01932225870 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని లేదా 9419051940 నెంబర్‌కు వాట్సాప్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపింది.

# సౌదీ అరేబియాలో మోదీ .. గగనతలంలోనే అపూర్వ స్వాగతం

భారత ప్రధాని మోడీ తన రెండు రోజుల పర్యటన నిమిత్తం జెడ్డాకు మంగళవారం అరుదెంచారు. సౌదీ అరేబియాకు మోడీ వెళ్లడం ఇది మూడోసారి కాగా, చారిత్రక కోస్తా పట్టణమైన జెడ్డాకు వెళ్లడం ఇదే మొదటిసారి. జెడ్డాలో దిగగానే మోడీ కొన్ని ఫోటోలు ఎక్స్‌పోస్టులో విడుదల చేశారు. "ఈ సందర్శన భారత్, సౌదీ అ రేబియా దేశాల మధ్య స్నేహాన్ని మరీ బలోపేతం చేస్తుంది. ఈరోజు, రేపు వివిధ కార్యక్రమాల్లో పా ల్గొనడం ఆసక్తి కలిగిస్తుంది " అని ఎక్స్‌పోస్టులో పేర్కొన్నారు. 2019 లో మోడీ సౌదీ అరేబియాలో పర్యటించినప్పుడు ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం అయ్యాయి. ఇప్పుడు మళ్లీ సౌదీ అరేబియా యువరాజుతో ఉభయ దేశాల వ్యూహాత్మక భాగస్వామ్య సమావేశంలో పాల్గొనబోతున్నారు. మో డీ ప్రయాణించిన విమానం సౌదీ అరేబియా గగనతలం లోకి ప్రవేశించగానే, రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్15 విమానాలు దానిని అనుసరించి సగౌరవంగా స్వాగతించడం విశేషం. రెండు దేశాల మధ్య పటిష్టమైన రక్షణ సహకారా న్ని ఇది ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా మోడీ సౌదీ యువరాజు తన సోదరునిగా ప్రశంసించారు. మోడీ ఈ పర్యటనలో ఉభయ దేశాల మ ధ్య కనీసం ఆరు ఒప్పందాలపై సంతకం చేయనున్నారు. హాజ్ యాత్రకు సంబంధించి భారత యా త్రికుల కోటాపైన కూడా మోడీ సౌదీ యువరాజుతో చర్చించనున్నారు. అంతరిక్ష పరిశోధన, ఇంధనం, ఆరోగ్యం, సైన్స్, సైన్సులో పరిశోధన, సాంస్కృతిక రంగం, అత్యంత ఆధునిక సాంకేతికత తదితర అంశాలపై ఉభయ దేశాల మధ్య ఒప్పందాలు కుదరనున్నాయి. మోడీకి స్వాగతంగా హిందీ చిత్ర గీతం ఆలపించిన సౌదీ గాయకుడుసౌదీ గాయకుడు హాషిం అబ్బాస్ మోడీకి స్వాగ తం పలుకుతూ అలియాభట్ వికీ కౌసల్ హిందీ చిత్రం లోని 'అయె వతన్ మేరే ఆబాద్ రహే తు ' అనే గీతాన్ని పాడి వినిపించారు. ఈ పాటకు మో డీ తన చప్పట్లతో లయ వేయగా జనం లోంచి ఎ ద్దగా స్పందన లభించింది. భారత్‌తో వాణిజ్య ఒప్పందం రూపురేఖలను యుఎస్ ఖరారు చేసింది. యుఎస్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ మంగళవారం జైపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ విషయం తెలియజేశారు. వాన్స్ తన భార్య ఉషా వాన్స్, పిల్లలతో పాటు నాలుగు రోజుల పర్యటనపై సోమవారం న్యూఢిల్లీ చేరుకున్న విషయం విదితమే. 'అమెరికా, భారత్ వాణిజ్య సంప్రదింపులకు పరిశీలనాంశాలను అధికారికంగా ఖరారు చేశాయి' అని ఆయన తెలిపారు. యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 26 శాతం ప్రతీకార టారిఫ్‌లు పరిశ్రమలను కలవరపరచగా రెండు దేశాల మధ్య ప్రస్తుతం సాగుతున్న వాణిజ్య చర్చలపై తాజా సమాచారాన్ని వాన్స్ అందజేశారు. ట్రంప్ ఆ



తరువాత 90 రోజుల విరామం ప్రకటించారు. దీనితో టారిఫ్ బాధిత దేశాలకు తాత్కాలికంగా ఊరట లభించింది. మరొక వైపు దేశ ప్రయోజనాలకు అగ్ర ప్రాధాన్యం ఇస్తూ భారత్ సంప్రదింపులు సాగిస్తున్నట్లు తెలియజేసింది. 'అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోడీ లక్ష్యం సాకారం దిశగా ఇది కీలక అడుగు అని నా విశ్వాసం. ఎందుకంటే ఇది మన దేశాల మధ్య తుది ఒప్పందం దిశగా ఒక రోడ్‌మ్యాప్‌ను నిర్దేశిస్తుంది' అని వాన్స్ చెప్పారు. ఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ మరునాడు వాన్స్ మాట్లాడుతూ, భారత్, యుఎస్ రెండూ వృద్ధి చెందాలని ట్రంప్ వాంఛిస్తున్నట్లు తెలియజేశారు. ప్రధాని మోడీని 'గట్టి సంభాషణలకర్త'గా వాన్స్ అభివర్ణిస్తూ, ఆయనను యుఎస్ గౌరవిస్తున్నది అందుకే అని చెప్పారు. 'ప్రధాని మోడీ గట్టి సంభాషణలకర్త. ఆయన బాగా బేరసారాలు ఆడతారు. మేము ఆయనను గౌరవిస్తుండడం ఒక కారణం' అని ఆయన పేర్కొన్నారు. భారత్‌ను వాన్స్ కొనియాడుతూ, అమెరికా 'ఇక్కడ ఉన్నది భారత్‌కు ప్రవచనం ఇవ్వడానికి కాదు, ఒక భాగస్వామిగా ఉండడానికే' అని చెప్పారు. 'ఈ విధంగా మీరు చేయవలసిందని చెప్పేందుకు మేము ఇక్కడ లేము. గతంలో తరచు ప్రవచనం దృక్పథంతోనే వాషింగ్టన్ ప్రధాని మోడీని సంప్రదించింది. పూర్వపు ప్రభుత్వాలు భారత్‌ను మాకు తక్కువ వ్యయంతో శ్రామికులను సమకూర్చే దేశంగా భావించాయి' అని వాన్స్ తెలియజేశారు. ప్రధాని మోడీ ప్రజాదరణ పెరుగుతోందని కూడా ఆయన చెప్పారు. అది తనను ఈర్ష్యాళువును చేస్తోందని ఆయన జోక్ చేశారు. 'ప్రజాస్వామ్య ప్రపంచంలో అత్యంత పాప్యులర్ అయిన ప్రధాని ప్రభుత్వాన్ని వారు ఒక వైపు విమర్శిస్తుండగా, సోమవారం రాత్రి ప్రధాని మోడీతో చెప్పినట్లుగా ఆయన అప్రూవల్ రేటింగ్‌లు నన్ను ఈర్ష్యాళువును చేస్తున్నాయి' అని వాన్స్ జైపూర్‌లో చెప్పారు. యుఎస్, భారత్ భాగస్వామ్యం కుటుంబం తరహా అనుబంధంగా రూపుదిద్దుకుంటున్నదని వాన్స్ పేర్కొన్నారు. తమ భారత పర్యటనలో తన పిల్లలు ప్రధాని మోడీను అమితంగా ఇష్టపడ్డారని ఆయన వెల్లడించారు. సోమవారం రాత్రి మోడీ ఆతిథ్యం తనను అమితంగా ఆకట్టుకున్నదని, తన పిల్లలు ఆయనను ఇష్టపడ్డారని వాన్స్ తెలిపారు.

# ఆ పోలీసు అధికారుల పేర్లు రాసి పెట్టుకుంటాం.. రిటైరైనా వదిలేది లేదు!: కేటీఆర్ హెచ్చరిక

మూడేళ్లలో అధికారంలోకి వచ్చి చర్యలు తీసుకుంటామన్న కేటీఆర్
సీఎం క్షమాపణ చెప్పాలని, పోలీసులను తొలగించాలని డిమాండ్
చర్యలు తీసుకోకుంటే సుప్రీంకోర్టుకు వెళతామని హెచ్చరిక

లగచర్ల బాధితులను ఇంకా కొందరు పోలీసులు వేధిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి అధికారుల పేర్లను రాసిపెట్టుకుంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరో మూడేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అప్పుడు అతిగా ప్రవర్తించిన అధికారులు రిటైర్ అయినా, ఎక్కడ ఉన్నా వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నిర్వహణకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, లగచర్ల భూసేకరణ వివాదంలో మహిళలపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. బాధ్యులైన పోలీసు అధికారులను వెంటనే విధుల్లోంచి తొలగించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ ఘటనపై తాము జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్సీ), జాతీయ మహిళా కమిషన్‌లను ఆశ్రయించినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్ఆర్సీ తీవ్రంగా తప్పుబట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు. మానవ హక్కుల కమిషన్ నివేదిక తర్వాత అయినా రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోని పక్షంలో సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని అన్నారు. ఎన్‌హెచ్‌ఆర్సీ సూచించిన విధంగా ఆరు వారాల్లోగా చర్యలు తీసుకోకుంటే రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి పాత్ర ఉందని భావించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. లగచర్లలో భూసేకరణపై హైకోర్టు స్టే విధించినప్పటికీ భూసేకరణ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కేటీఆర్ అన్నారు. దీనిని వెంటనే నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, హోం మంత్రి, కొడంగల్ ఎంఎల్ఏగా లగచర్లలో పోలీసులు చేసిన దౌర్జన్యానికి బాధ్యత తీసుకొని రేవంత్‌రెడ్డి ముక్కు నేలకి రాసి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. దళిత గిరిజనులపై జరిగిన అరాచకాలు, లైంగిక వేధింపులకు బాధ్యత వహించి సిఎం రాజీనామా చేసి క్షమాపణ కోరేవారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఏమాత్రం సిగ్గు లేనందునే ఇంకా సిఎంగా కొనసాగుతున్నారని మండిపడ్డారు. అధికారం మదంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి చెంప మీద కొట్టినట్టుగా జాతీయ మానవ హక్కుల కమీషన్(ఎన్‌హెచ్‌ఆర్‌సి) రిపోర్ట్ ఇచ్చిందని అన్నారు. లగచర్ల ఆడబిడ్డలను లైంగికంగా హింసించిన పోలీసులను సర్వీస్ నుంచి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్లలో మళ్లీ బిఆర్ఎస్సే అధికారంలోకి వస్తుందని, రేవంత్ రెడ్డికి ప్రైవేటు సైన్యంలాగా ఓవరాక్షన్ చేస్తున్న పోలీసు అధికారులను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. రిటైర్డ్ అయి ఏ మూలలో దాక్కున్నా పట్టుకొచ్చి హిసాబ్ కితాబ్ బరాబర్ చేస్తామని అన్నారు. నందీనగర్‌లో నివాసంలో మంగళవారం లగచర్ల బాధితులు కెటిఆర్‌ను కలిసి బిఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం రూ.లక్ష విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ, లగచర్ల రైతులను పోలీసులు చిత్రహింసలు పెట్టి, దారుణంగా కొట్టారని ఎన్‌హెచ్‌ఆర్‌సి రిపోర్ట్‌లో చెప్పారని అన్నారు. ఒక మనిషిని ఎన్ని రకాలుగా శారీరకంగా చిత్రవధ చేసే అవకాశం ఉంటుందో అన్ని రకాలుగా లగచర్ల గిరిజనులను పోలీసులు హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. హీర్యానాయక్‌కు ఛాతిల గుండెనొప్పి వస్తే బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకుపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వ దమనకాండకు బలైన లగచర్ల రైతులు తెలంగాణ భవన్‌కు వస్తే న్యాయం దక్కేలా చూస్తామని వాళ్లకు తమ పార్టీ తరపున మాటిచ్చామని, లగచర్ల బాధితులను ఢిల్లీ దాకా తీసుకుపోయి మానవ హక్కుల కమిషన్, జాతీయ ఎస్‌సి, ఎస్‌టి కమిషన్, జాతీయ మహిళా కమిషన్‌ను తమ పార్టీ నేతలు కలిశారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన దుర్మార్గమైన పనిని బిఆర్ఎస్ దేశం దృష్టికి తీసుకుపోయిందని చెప్పారు. దేశంలో ఇంకా న్యాయం, ధర్మం బతికే ఉన్నాయని, మానవత్వం కూడా మిగిలే ఉన్నదని ఎన్.హెచ్.ఆర్.సి రిపోర్ట్‌తో స్పష్టం అయిందని తెలిపారు. హెచ్.సి.యూ భూముల విషయంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకుని బడా ఆర్థిక మోసానికి పాల్పడిందని ఇటీవల సుప్రీం కోర్టు నియమించిన సెంట్రల్ ఎంపవర్ కమిటీ నివేదిక ఇచ్చిందని అన్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి కూడా అధికారం మదంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి చెంప మీద కొట్టినట్టుగా రిపోర్ట్ ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి వచ్చేదాకా కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ఇంత కష్టంలో కూడా తమ గురించి ఆలోచించి బిఆర్ఎస్ రజతోత్సవ సభకు విరాళం ఇచ్చిన లగచర్ల ఆడబిడ్డలకు కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు.

## హైదరాబాద్ మెట్రో రైలుకు బెట్టింగ్ యాప్స్ సెగ.. హైకోర్టులో పిల్

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ల సెగ తాజాగా హైదరాబాద్ మెట్రో రైలు సంస్థను కూడా తాకింది. మెట్రో రైళ్లలోనూ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ప్రచారాలు నిర్వహించారంటూ ఆరోపిస్తూ తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. న్యాయవాది నాగూర్‌బాబు ఈ పిల్‌ను దాఖలు చేశారు. పజా రవాణా వ్యవస్థగా అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన మెట్రో రైలు సంస్థ, చట్టవిరుద్ధమైన బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించడంపై చర్యలు తీసుకోవాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఈ వ్యాజ్యంలో కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీ, హైదరాబాద్ మెట్రో రైలు మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) సహా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ని కూడా ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం, తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది. బెట్టింగ్ యాప్‌ల బారిన పడి తెలుగు రాష్ట్రాల్లో ఎంతో మంది యువత ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారం తీవ్రత సంతరించుకుంది. ఇప్పటికే ఈ కేసులో భాగంగా పలువురు సినీ ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లు, యూట్యూబర్‌లపై పోలీసులు కేసులు నమోదు చేసి, కొందరికి నోటీసులు జారీ చేయగా, మరికొందరిని విచారించిన విషయం తెలిసిందే. తాజాగా మెట్రో రైలు సంస్థపై పిల్ దాఖలు కావడం గమనార్హం.

## అలా రుణాలు ఇచ్చే యాప్‌ల ఉచ్చులో చిక్కుకోవద్దు: సజ్జనార్

కాంటాక్టులు, గ్యాలరీ ఫొటోలు, ఇతర వివరాలను సేకరించి, రుణం చెల్లించలేని పరిస్థితులు వచ్చినప్పుడు వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేస్తూ వేధిస్తున్నారని తెలిపారు. దీంతో ఎంతోమంది మనోవేదనకు గురై ప్రాణాలు తీసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

లోన్ యాప్స్ నిర్వహకులు వేధింపులకు గురిచేస్తే భయపడవద్దని అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ కాల్ చేసి వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఏం చేయలేమనే ఆందోళనకు గురికావొద్దని ధైర్యం చెప్పారు. ఇందుకు సంబంధించిన ఒక వార్తా కథనాన్ని కూడా ఆయన తన ట్వీట్‌కు జతపరిచారు.

## హిరోషిమా అసెంబ్లీని సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి !

%తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని "తెలంగాణ రైజింగ్" బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్‌ను సందర్శించింది. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, వారి శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతించింది. ముఖ్యమంత్రి వెంట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, అధికారులు జయేష్ రంజన్, వి. శేషాద్రి, అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి అసెంబ్లీని సందర్శించారు. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'హిరోషిమాకు రావటం గౌరవంగా ఉంది. హిరోషిమా అంటే ఆశ. ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. హిరోషిమా మాదిరిగానే ప్రజలు ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం' అని అన్నారు. 'శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామని మంత్రి శ్రీధర్బాబు హిరోషిమా ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. పెట్టుబడులకు కాకుండా పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చామని, కలిసికట్టుగా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దామని అన్నారు. ఇప్పటికే యాభైకి పైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో అద్భుతంగా పనిచేస్తున్నాయని, మరిన్ని కంపెనీలను మంత్రి స్వాగతించారు. క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ, ప్రిసిసన్ మ్యానుఫాక్చరింగ్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో గొప్ప అవకాశాలున్నాయని అన్నారు. తెలంగాణను సందర్శించి, రాష్ట్ర ప్రగతిని స్వయంగా చూడాలని హిరోషిమా ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించారు. తెలంగాణ దేశానికి గేట్ వేగా.. ప్రపంచానికి విస్తరించే వేదికగా ఉంటుందని అన్నారు. హిరోషిమా–హైదరాబాద్, జపాన్–తెలంగాణ మధ్య బలమైన సంబంధాల వారధిని నిర్మిద్దామన్నారు. అసెంబ్లీ సందర్శన తర్వాత తెలంగాణ ప్రతినిధి బృందం హిరోషిమా చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులతో సమావేశమయ్యారు. అనంతరం, శాసనసభ్యుల బృందం రేవంత్ రెడ్డి బృందాన్ని గాంధీ మెమోరియల్, హిరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అణుబాంబు డోమ్‌ల వద్దకు తీసుకెళ్లింది.

## 'భూ భారతి'ని దుర్వినియోగం చేస్తే ఉపేక్షించం

కుమార్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ%ౌ%తమ ప్రభుత్వం రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందని అన్నారు. రైతు లేనిదే.. రాజ్యం లేదని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యోచనతో ఈ చట్టం తీసుకువచ్చామని తెలిపారు. గ్రామ పరిధిలో ఉండే అధికారులతోనే ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పారదర్శకంగా ఈ చట్టాన్ని రూపొందించినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం చేసిన ధరణి వల్ల రైతులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని, భూ వివాదాలు పెరిగాయే కానీ తగ్గలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. స్థానిక ఎంఎల్ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రభుత్వం నడుస్తోందని, ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు జరగలేదన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ అవగాహన సదస్సుకు చుట్టుపక్కల గ్రామాల రైతులు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎంఎల్ఏ వేముల వీరేశం, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, డిఆర్‌డిఓ నాగిరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్‌రెడ్డి పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

%హైదరాబాద్: బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ పూర్తయింది. కౌశిక్ రెడ్డి పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది. కమలాపురం పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసు కొట్టేయాలని కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. గతేడాది నవంబర్ 1న ఎన్నికల ప్రచార సభ నిర్వహించిన కౌశిక్ రెడ్డి.. తనకు ఓటు వేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించినట్లు ఎన్నికల అధికారి కమలాపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై కేసు నమోదు అయింది. దర్యాప్తు నిర్వహించిన పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు.

నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు విచారణ పెండింగ్‌లో ఉంది. అయితే రాజకీయ కక్షల వల్లే కేసు నమోదు చేశారన్న కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. పోలీసులు తప్పుడు సెక్షన్లు నమోదు చేశారని న్యాయవాది రమణారావు తెలిపారు. మరోవైపు ఎన్నికల ప్రచారసభలో ఆత్మహత్య పేరుతో కౌశిక్ రెడ్డి ఓటర్లను బెదిరించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. కోడ్ ఉల్లంఘించినందుకే నోడల్ అధికారి ఫిర్యాదుతో కేసు పెట్టారని పిపి అన్నారు. అయితే సాక్షులుగా ఓటర్ల వాంగ్మూలం ఎందుకు నమోదు చేయలేదని లాయర్‌ని హైకోర్టు ప్రశ్నించింది. ఇరువైపులా వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.

## ముర్షిదాబాద్ హింసాకాండ 'బయటి వ్యక్తుల' పనే:సిఎం మమత

వక్ఫ్ చట్టంపై ముర్షిదాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజ్వరిల్లిన హింసాకాండకు 'బయటి వ్యక్తులు' బాధ్యులు అని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారం ఆరోపించారు. పరిస్థితిని మదింపు వేయడానికి తాను మే మొదటి వారంలో కల్లోలిత ప్రాంతాలను సందర్శించగలనని ఆమె తెలియజేశారు. మిడ్నపూర్‌లో ఒక అధికారిక కార్యక్రమంలో మమత మాట్లాడుతూ, ముర్షిదాబాద్ జిల్లాలోని ధులియాన్‌లో రెండు వార్డుల్లో జరిగిన అల్లర్ల వెనుక 'కుట్రదారులను' తన ప్రభుత్వం 'త్వరలో బహిర్గతం చేస్తుంది' అని తెలిపారు. 'హింసాకాండ దురదృష్టకరం. మేము అల్లర్లను కోరుకోవడం లేదు. బయటి వ్యక్తులు కొందరు దానికి కుట్ర పన్నారు. వారిని, వారి కుట్రను వెలుగులోకి తెస్తాం' అని మమత చెప్పారు. 'ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు వంతున పరిహారం చెల్లిస్తామని హింసాకాండ మృతుల కుటుంబాలకు వాగ్దానం చేశాను.

## ప్రభుత్వ కాలేజీలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన పేద కుటుంబం చెందిన విద్యార్థిని...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో టెమ్రీస్(తెలంగాణ బాలికల మైనారిటీ కళాశాల, శివారెడ్డిపేట్ )విద్యార్థి అఫ్షా తరన్నుమ్ 907 మార్కులతో సత్తా చాటింది, తండ్రి మొహమ్మద్ సలీం పెయింటర్, తల్లి గృహిణి. పేదింటి బిడ్డ ప్రభుత్వ కళాశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల తల్లి దండ్రులు సంతోషం వ్యక్తపరిచారు. ఇటీవలే జరిగిన ఉపాధ్యాయ నియామకాల్లో తమ కుమారుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు గా ఎంపికవ్వడం,ఇప్పుడు కూతురు కూడా మంచి ఫలితం సాధించడంతో వారి ఆనందం రెట్టింపు అయ్యింది.

డాక్టర్ అయ్యి పేదలకు సేవ చేస్తా అన్ని అభిప్రాయపాడారు

డాక్టర్ కావాలన్నదే నా లక్ష్యం, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న దాతల సహకారంతో పై చదువులకు వెళ్తా, ఎం. బి. బి. ఎస్. చేసి డాక్టర్ అయి పేదలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం, ఇంటి వారి పూర్తి సహకారం ఉంటుందని వారు అన్నారు.

## నాగారం ఆనంద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్..





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ పట్టణ పరిదిలోని 18వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నాగారం ఆనంద్ అమ్మగారు మరణించడంతో వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్అనంతరం వారి కుటుంబ సభ్యులని పరామర్శించి, ప్రగాడ సానుభూతి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ వికారాబాద్ పట్టణ జనరల్ సెక్రటరీ గాండ్ల మల్లికార్జున్ మరియు సీనియర్ నాయకులు ఆర్. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో సత్తా చాటిన సాయి కీర్తన...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ పట్టణం చెందిన జులకంటి వైద్యనాథ్ సవిత దంపతుల కూతురు సాయి కీర్తన ఎంపీసీ 470 మార్కులకు 466 మార్కులు సాధించి ఏ గ్రేడ్ తో ఉత్తీర్ణత సాధించినందుకు కళాశాల యజమాన్యం ఆమెను అభినందించారు. విద్యార్థి తల్లిదండ్రులను కూడా అభినందించారు.వికారాబాద్ జిల్లా లో ఆమెను అభినందించారు.

## రిలయన్స్ మార్ట్ సూపర్ మార్కెట్ ను తనిఖీ చేసిన శానిటరీ ఇన్స్పెక్టర్ యేసు దాస్....



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... కమీషనర్ గారి సూచనల మేరకు మంగళవారం వికారాబాద్ పట్టణం లోని రిలయన్స్ మార్ట్ సూపర్ మార్కెట్ కాలం చెల్లిన ఆహార పదార్థాలు చెక్ చేయటం జరిగింది మరియు రిలయన్స్ మార్ట్ వారికి రూ.10,000/- జరిమానా విధించారు.ఇట్టి కార్యక్రమములో పర్యవరణ అధికారి శ్రీనివాస్, శానిటరీ జవాన్లు వినోద్ కుమార్,శంకర్, చిన్నయ్య, రాజు, ఆశయ్య మరియు మహేందర్ పాల్గొన్నారు..

## మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో సమ సమాజ స్థాపనకై పోరాడుదాం..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ 56వ ఆవిర్భావ దినోత్సవ

మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ జయంతి, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో ఘనంగా కామ్రేడ్ లెనిన్ జయంతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై. మహేందర్ మాట్లాడుతూ,దేశంలో నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. శ్రమకు తగిన ఫలితం రావాలని, ప్రజల మౌలిక సమస్యల పరిష్కరించబడాలని, ఒక మనిషి మరొక మనిషి దోపిడీ చేయని వ్యవస్థ కావాలని న్యూ డెమోక్రసీ పోరాడుతుందని ఆయన తెలిపారు. మార్క్సిస్టు మహోపాధ్యాయులు లెనిన్ జన్మదినం పార్టీ పుట్టినరోజుగా నిర్వహించుకుంటున్నామని, ఆయన వివరించారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక వర్గం అడుగడుగునా దోపిడీకి అవమానలకు గురవుతుందని, ఆయన అన్నారు . నరేంద్ర మోడీ సబ్కా వికాస్ నినాదం ఒక మాటల గారడి అని అన్నారు . భారతదేశం ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో ఆకలిలో 107వ, పర్యావరణంలో 108వ, పత్రిక స్వేచ్ఛలో 150వ స్థానంలో ఉన్నదని యుఎన్ డి పి వెల్లడించిందని ఆయన తెలిపారు. సమస్త సంపద సృష్టించే రైతు, కార్మికుల వద్ద కేవలం మూడు శాతం మాత్రమే సంపద ఉందని ఆక్స్ఫాం నివేదిక వెల్లడించిందని ఆయన తెలిపారు. మోడీ సర్కార్ లౌకిక విలువలని విస్మరించి, ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి ఫాసిస్టు విధానాలతో పరుగులు తీస్తున్నారని ఆయన అన్నారు. కనుక కార్మికులు, రైతులు ఐక్యంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, సమసమాజ స్థాపనకై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గీత, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు పి మల్లేష్, జిల్లా నాయకుడు రాములు,పిడి ఎస్ యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. శ్రీనివాస్, రాజేష్ , శ్రీకాంత్, అశోక్ , శివన్న, ప్రభావతి, వరమ్మ, మహేందర్, మాణిక్యం ,తదితరులు %ి9:26 ాపీ, 4/22/2025ి% ం91 95730 42872: నాగారం ఆనంద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్.. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా

## వివిధ శాఖల అధికారులతో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.....

వికారాబాద్ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన కలెక్టరేట్ లో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, గడ్డం ప్రసాద్ కుమార్ , చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య , జిల్లా ఉన్నతాధికారులు.

పోషణా పక్షం లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్ళను పరిశీలించి, అనంతరం ప్రభుత్వ వసతి గృహాలకు వంట సామాగ్రిని పంపిణీ చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్

ఈ సందర్భంగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ..

వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజా అవసరాలకు తగ్గట్టుగా నీటి సరఫరా చేపట్టాలన్నారు. నీటి కొరతను అధిగమించేందుకు గాను ప్రభుత్వం అధిక నిధులను కేటాయించడం జరుగుతుందని స్పీకర్ తెలిపారు. నీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా అవసరమైన బోర్ల మరమ్మత్తు పనులను చేపట్టాలని ఆయన తెలిపారు.

మిషన్ భగీరథ ద్వారా అందించే ఓహెచ్ఆర్ నీటి ట్యాంకులను శు భ్రం చేస్తూ నాణ్యమైన నీటిని సరఫరా చేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు కష్టపడి ప్రత్యేక కార్యచరణతో పనిచేసి ప్రజలకు సేవలందించాలని ఆయన తెలిపారు.

ట్రాన్స్ ఫార్మర్ ల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న రైతులను ఇబ్బందికి గురిచేయకుండా త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను స్పీకర్ ఆదేశించారు.

అర్హులైన ప్రతి పేదవారికి గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలు వర్తించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు.

ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ద్వారా వచ్చిన జాబితాను పరిగణనలో తీసుకొని ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారుల దృష్టికి వచ్చిన తర్వాత అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేపట్టాలని స్పీకర్ అధికారులకు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ యువ వికాస్ పథకం కింద యువతకు ఉపాధి కలిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పీకర్ సూచించారు.

సన్న బియ్యం ను పండించేందుకు రైతులను ప్రోత్సహించాలని స్పీకర్ తెలిపారు. సన్న బియ్యం కొనుగోలుకు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల సౌకర్యార్థం నూతన చౌకధర దుకాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు అకాల వర్షాల వల్ల పంట నష్ట జరిగిన రైతులకు నష్ట పరిహారాన్ని అందించాలని స్పీకర్ తెలిపారు. పంటలు వేసే సమయం ఆసన్నమైనందున రైతులకు ఎరువులు, విత్తనాలు గోదాముల్లో అందుబాటులో ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఇప్పటికే మంజూరైన రహదారుల నిర్మాణాల పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు స్పీకర్ సూచించారు..

## భూభారతి అవగాహన సదస్సు (భూమి హక్కుల రికార్డు 2025) లో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి అదనపు కలెక్టర్ శ్రీమతి డి.మాదురి, ఖేడ్ శాసనసభ్యులు









సత్యమేవజయతేబినారాయణఖేడ్ కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలోనీ దేవి ఫంక్షన్ హాల్లో మరియు కల్హేర్ తహసీల్దార్ కార్యాలయం జరిగిన తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు -2025) మండల స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి మరియు అదనపు కలెక్టర్ శ్రీమతి డి.మాదురి ,నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం తీసుకున్న ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాది మంది విజ్ఞప్తుల మేరకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లో భాగంగా ధరణి పోర్టల్ ను తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదని ప్రస్తుతం చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు భూభారతి చట్టంలో తీసుకువచ్చిన మార్పులను క్షేత్రస్థాయిలో రైతులకు వివరించి రైతులను చైతన్యం చేయాలని ఆయన కోరారు అధికారులు తప్పు చేస్తే సహించేది లేదన్నారు గత ప్రభుత్వంలోని బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వానికి సంబంధించిన భూములు మరియు అక్రమంగా రైతుల వద్ద నుండి ఎంతోమంది రైతుల భూములను వారిని బెదిరించి అట్టి భూములను బిఆర్ఎస్ నాయకులు కబ్జా చేయడం జరిగింది అలాంటి సమస్యలను పరీక్షించి రైతులకు వారి భూమి వారికి తిరిగి వచ్చేలా ఈ భూభారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అలాంటి భూ సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి వెంటనే పరిష్కారం చేసుకోవడానికి ఈ భూభారతి చట్టం ఎంతో మేలు చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు

ఈ కార్యక్రమంలో వారితోపాటు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు నారాయణఖేడ్ %=ఞా% అశోక్ చక్రవర్తి మరియు రెవెన్యూ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు కంగ్టి మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## -మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు గున్నాల నర్సింహులు




సత్యమేవ జయతే/హత్నూర:
మత్స్యకారుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు గున్నాల నర్సింహులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన హత్నూర రైతు వేదికలో హత్నూర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మత్స్యశాఖ జిల్లా అధికారి ఆర్ఎల్. మధుసూధన్, కోఆపరేటివ్ సొసైటీ జిల్లా అధికారి కిరన్ కుమార్ లు హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ మత్స్యకారులు ప్రభుత్వం అమలుచేసే ఆయాపథకాల ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించడానికి కృషిచేయాలన్నారు. అదేవిధంగా చేపల పెంపకం, మార్కెటింగ్ చేయడంలో అనుభవం కలిగివుండటం ద్వారా లాభాలు ఆర్జించవచ్చున్నారు. కొత్తగా సభ్యత్వాల కొరకు వృత్తినైపుణ్య పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాల్సి వుంటుందన్నారు. అనంతరం జిల్లా అధికారులు మాట్లాడుతూ మత్స్యకారులు క్రమం తప్పకుండా సొసైటీలలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. . కోఆపరేటివ్ సొసైటీల ద్వారా అవసరం ఉన్న సంఘాలకు స్వయం ఉపాధినిమిత్తం రుణాలు మంజూరుచేయడానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నాయని వారు సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ వినయక్కుమార్, శ్రీనివాస్ రావు, హత్నూర సొసైటీ అధ్యక్షుడు బిక్షపతి, డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

# వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలందరూ అప్రమత్తంగా



## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

సత్యమేవ జయతే, మెదక్, రేగోడ్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రేగోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రక్త పరీక్ష కేంద్రం, మందులు నిల్వ చేయు స్టోర్ రూమ్, ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించి వైద్యాధికారికి వైద్య సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆరోగ్య కేంద్రంలో ఎండ వేడిమి కారణంగా వడదెబ్బ తగిలి. ఆస్పత్రికి చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. ఆశా కార్యకర్తలతో కలెక్టర్ పలు సూచనలు వేస్తూ ఎండ వేడిమికి వడ దెబ్బలపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.
ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రజలు తగినన్ని మంచినీరు తీసుకోవాలని
ఎండలకు ఎంతో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళవద్దని, ముఖ్యంగా ఉపాధి హామీ పథకం పనిచేసే కూలీలు పనిచేసే ప్రాంతంలో త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని ఉపాధి హామీ పని వేళలు ఉదయం 06.00 గంటల నుండి 11 గంటల వరకు ముగించాలని, సూచించారు.
ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథపై అధికారుల నిర్లక్ష్యం.. నీరు వృథాగా పోతున్నా పట్టింపు కరువు

సత్యమేవ జయతే - జహీరాబాద్
జహీరాబాద్ : ఎండాకాలం అంటే నీటి ఎద్దడి ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రతీ చుక్క నీరును జాగ్రత్తగా కాపాడుకోవాల్సి ఉంటుంది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చుతో ప్రజల దాహం తీర్చేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంపై అధికారుల పర్యవేక్షణ కరువైంది. తాగునీరు వృథాగా పోతున్నా అధికారుల తీరు మాత్రం ఇవేవి పట్టనట్టుగా ఉంది. అసలే ఎండాకాలం రోజురోజుకు ఎండలు తీవ్రతరం అవుతుండటంతో దాహార్తి తీర్చుకునేందుకు ప్రజలు నానా అవస్థలకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ అవడంతో నీరు బయటకు చిమ్ముతూ వృథాగా పోతోంది. ఝరాసంగం మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామ శివారులో రోడ్డు పక్కల భగీరథ పైప్ లైన్ వాల్ లీకేజీ ఏర్పడడంతో సోమవారం రాత్రి నుంచి నీరు పైకి ఎగజిమ్ముతూ నేలపాలవుతుంది. మొన్నటి వరకు మిషన్ భగీరథ కార్మికులకు ప్రభుత్వం నెలనెలా వేతనాలు చెల్లించకపోవడంతో నిరసన తెలిపి విధులకు రాకుండా స్ట్రైక్ చేయడంతో ప్రజలు బిందెడు నీళ్ల కోసం గ్రామాల సమీపంలోని వ్యవసాయ బోరు బావుల వద్దకు వెళ్లి తాగునీరు తెచ్చుకున్నారు.
ఇప్పుడు మిషన్ భగీరథ పైప్‌లైన్ వాల్స్ లీకేజీతో వృథాగా నీరు పోతుంది. ఇంటింటికీ తాగునీరందించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చుతో తీసుకువచ్చిన మిషన్ భగీరథ పథకంపై అధికారుల పర్యవేక్షణ కరువైందని ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పైప్ లైన్ కు ఏర్పడిన లీకేజీని బాగుచేయించాలని.. వృథాగా పోతున్న నీటిని కోరుతున్నారు.



# జవహర్‌నగర్ వాసులు త్వరలోనే శుభవార్త వింటారు : కాప్రా తహశీల్దార్



సత్యమేవ జయతే - మేడ్చల్
మేడ్చల్ : మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని సర్కారు భూముల్లో అక్రమ కట్టడాలను సహించబోమని కాప్రా తహశీల్దార్ సుచరిత హెచ్చరించారు. పేద ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో ప్రభుత్వ భూముల్లో అక్రమాలను నేలమట్టం చేస్తామని అన్నారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ లేఅవుట్‌లు వేస్తూ అమాయకులను దోచుకుంటున్న కబ్జాదారులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని సుచరిత హెచ్చరించారు. కార్పొరేషన్‌లోని భూములపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారని, త్వరలోనే కంచెలు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను కాపాడుతామని తెలిపారు. వర్షాలకు కూలిపోయిన ఇళ్లు, పాతది కూలగొట్టి కొత్తగా నిర్మించుకోవాలనే పేదల కోరికను కలెక్టర్‌కు విన్నవించామని చెప్పారు. త్వరలోనే జవహర్‌నగర్ వాసులకు శుభవార్త తెలుపుతా

# మోదీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం : రాచర్ల బాలరాజు

సత్యమేవ జయతే - వరంగల్
వరంగల్ : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న సామ్రాజ్యవాద విధానాలకు మద్దతు ఇస్తూ భారతదేశ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నదని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు విమర్శించారు. మంగళవారం రష్యా సోషలిస్టు విప్లవ నిర్మాత కామ్రేడ్ లెనిన్ 145వ జయంతి, సీపీఐ ఎంఎల్ పార్టీ 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఖిలా వరంగల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మన దేశానికి వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు వ్యాన్స్ తో మోడీ దేశానికి అవమానకరమైన ఒప్పందాలు చేసుకునే ప్రమాదం ఉందన్నారు. అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థుల జీవితాలతో దురంకార ట్రంప్ చెలగాటమాడుతుంటే ఇక్కడ మోదీ మాత్రం జేడి వ్యాన్స్ పిల్లలతో ఆటలాడుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నాడని ఆరోపించారు. కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా వివిధ వర్గాల ప్రజలు చేస్తున్న పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల జీవన్, బండి కోటేశ్వరరావు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్రి మహేష్, ఏఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు భైరబోయిన ఐలయ్య, పివైఎల్ జిల్లా నాయకులు గంద్రతి హరిబాబు, రాజేష్, గద్దల ప్రభాకర్, ఎండీ ఖాన్, పాలకుర్తి సత్యనారాయణ, ఇనుముల కృష్ణ, సుద్దాల వీరన్న, బండి రవి, మన్నే కరుణాకర్,అయితే యాకయ్య రాతి పెల్లి కృష్ణ, ఎండీ అక్బర్, పుప్పాల రవి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# కంటెయినర్ క్లినిక్ ప్రారంభించిన సంగారెడ్డీ జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి నారాయణఖేడ్ ఎమ్మెల్యే





సత్యమేవజయతేబినారాయణఖేడ్‌కంగ్టి మండల కేంద్రంలో మంగళ వారం రోజు ఇండియన్ ఆయిల్ ద్వారా ఒక సిఎస్ఆర్ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన కంటెయినర్ క్లినిక్ ప్రారంభించిన సంగారెడ్డీ జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు ఈ కంటెయినర్ క్లినిక్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వారు సూచించారు
ఈ కార్యక్రమంలో వారితో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు సిడిసి చేర్మెన్ షాదుల్ సాబ్, మాజీ ఎంపీపీ దామ నాగన్న ,వినోద్ పాటిల్,రమేష్ చౌహాన్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాలే రాజు, మాజీ సర్పంచులు దిగంబర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, సర్దార్,మరియు కంగ్టీ మండల గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాల్లో అంబేద్కర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ.

సత్యమేవ జయతే/హత్నూర: కార్పొరేట్ కళాశాలల్లోనే కాదు ప్రభుత్వ కళాశాలల్లో కూడా అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు నిరూపించారు. మండల కేంద్రమైన హత్నూర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 99.14 శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 98.3 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో కే.ఉత్తేజ్,సిహెచ్.శివరాం లు 466,మార్కులు,వి.సురేష్,టి.సాయి చైతన్య 465,మార్కులు,బైపీసీ విభాగంలో పి.అజయ్ కుమార్ 434,ఎన్.నిఖిల్ 430,మార్కులు సాధించారు.ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఎం.వంశీ 971, పి.శ్రావణ్ 965, బైపీసీలో ఏం.ఆర్యన్ 983, కె.సాయి వివేక్ 976 మార్కులు సాధించి వారి ప్రతిభను కనబరిచారు.ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడంతో ప్రిన్సిపాల్ మధుసూదన్ కళాశాల అధ్యాపక బృందాన్ని అభినందించారు. ప్రభుత్వ కళాశాలలో మంచి మార్కులు సాధించిన సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు అందుకు కారణమైన కళాశాల అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో అధ్యాపకులు మెరుగైన విద్యా బోధన అందించడం ద్వారానే తమ పిల్లలు అధిక మార్కులు సాధించారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# గతంలో పనిచేసిన విలేజ్ రెవిన్యూ ఆఫీసరు మరియు వీఆర్వోలను త్వరలో నియమించనున్న రాష్ట్ర ప్రభుత్వం..

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.....రాష్ట్రంలో 10954 గ్రామ గ్రామ పాలన (జిపిఓ) పోస్టుల భర్తీపై ప్రభుత్వా నిర్ణయం. గతంలో పనిచేసిన విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు (వీఆర్వోలు) మరియు వీరికి అసిస్టెంట్లుగా పనిచేసిన విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు (వీఆర్ఏలు) వంటి అనుభవజ్ఞులను ఈ పదవుల్లో నియమించనున్నట్టు సమాచారం.
ఇటీవల గాంధీభవన్లో జరిగిన కాంగ్రెస్ సమీక్షలో కీలకంగా స్పష్టం చేసినట్టు సమాచారం%-% జిపిఓ పోస్టుల భర్తీకి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియామకం అవసరం లేదని తేల్చి చెప్పింది. అనుభవం కలిగిన మాజీ వీఆర్వోలు, వీఆర్ఏల సేవలను తీసుకుంటూ, నియామకానికి మార్గం సుగమం చేస్తామని పేర్కొన్నారు.
ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది మాజీ వీఆర్వోలు, వీఆర్ఏల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. గ్రామ స్థాయిలో పరిపాలనలో అనుభవమున్న వారికి మరోసారి అవకాశం లభించనున్నదన్న ఆశలు మళ్లీ చిగురించాయి.
వీఆర్వోల సర్వీసు విషయంలో ప్రభుత్వం ఆలోచన చేస్తుంది,
ఇప్పటికే రెవెన్యూ శాఖ అధికారులచే నియామక ప్రక్రియకు రూపురేఖలు రూపొందిస్తున్నట్టు సమాచారం. త్వరలోగా దీనికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. ఏది ఏమైనాప్పటికీ అనుభవజ్ఞుల అవసరం ఉందని ప్రభుత్వా ఆలోచన ఉందని వారు అభిప్రాయపాడారు.

# కీర్తిశేషులు పట్లోల్ల ఇంద్రారెడ్డి గారి 25వ వర్ధంతి లో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా ..... కీర్తిశేషులు ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ ఆయనకు నివాళులర్పించారు చేవెళ్ల మండల కేంద్రంలోని ఇంద్రారెడ్డి విగ్రహానికి ఆయన సతీమణి మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారితో కలిసి పూలమాల వేసి, నివాళులర్పించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

# పేదలకు సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా అందించాలి : గురజా రామచంద్రం

సత్యమేవ జయతే - మునుగోడు

మునుగోడు : ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా అందించాలని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యుడు గురిజా రామచంద్రం అన్నారు. మంగళవారం మునుగోడు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు పండించిన పంటలు నీటిపాలవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత కల్లోలాలను సృష్టించేందుకు పాటుపడుతుందని, అందులో భాగంగానే వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టమే నిదర్శనమన్నారు. గ్రామాల్లో ప్రజల మౌలిక వసతుల కల్పన కోసం అధిక నిధులు కేటాయించాలన్నారు. ఇంటి స్థలాలు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు కట్టివ్వాలని, పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలను అందించాలన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. నల్లగొండ జిల్లాలో నూతన పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరారు.

పెండింగ్‌లో ఉన్న డిండి ఎత్తిపోతల, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుల నీటితో మునుగోడు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలని కోరారు. సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను మాట్లాడుతూ..





పార్టీ.బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని, మేడే ఉత్సవాలు గ్రామ గ్రామాన కార్మికులు, కర్షకులు ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ సమావేశానికి బిలాలు అధ్యక్ష వహించగా మాజీ జడ్పిటిసి గోస్కొండ లింగయ్య, మండల సహాయ కార్యదర్శి మందుల పాండు, సింగిల్ విండో డైరెక్టర్, మాజీ సర్పంచ్ ఉప్పునూతల రమేశ్, బిసి హక్కుల సాధన సమితి నాయకులు ఈదులకంటి కైలాస్, ఎండీ జానీ, కాగితం వెంకన్న, దుబ్బ వెంకన్న, కృష్ణయ్య, ఎల్లయ్య, శంకర్, లింగస్వామి, దయాకర్, మందకృష్ణ సత్యనారాయణ పాల్గొన్నారు.

# సూర్యాపేట-దంతాలపల్లి రహదారిపై రైతుల ధర్నా







ఎస్సారెస్పీ నీళ్లు అందకపోవడంతో కొంత నష్టపోయామని, ఇప్పుడు ధాన్యం కొనకపోవడంతో పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలలు కష్టపడి పంట పండిస్తే అమ్ముకునేందుకు ఇన్ని అవస్థలా అంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు. వరికోత మిషన్‌కు, మిత్తికి తెచ్చిన ఆసామికి డబ్బులు ఎలా ఇవ్వాలని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వేడుకున్నారు. రైతుల ధర్నాతో సూర్యాపేట %-% దంతాలపల్లి రహదారిపై సుమారు 3 కిలోమీటర్ల మేర ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ సంతోష్‌కుమార్, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ధాన్యం కొనుగోళ్లకు చర్యలు తీసుకుంటామని చెప్పడంతో రైతులు ధర్నా విరమించారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : షాబాద్ సీఐ

ˇత్యమేవ జయతే - రంగారెడ్డి

రంగారెడ్డి : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని షాబాద్ సీఐ కాంతారెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో ఎస్ఐ రమేశ్‌తో కలిసి ప్రజలకు సైబర్ నేరాలపై, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ొ% మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువకులు త్రిబుల్ రైడింగ్, అతి వేగంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో పేకాట ఆడితే తమకు వెంటనే సమాచారం అందించాలన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని సూచించారు.

ఆన్‌లైన్ బెట్టింగ్‌ల మోజులో పడి మోసపోవద్దని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలిపారు. శాంతియుత వాతావరణంలో జీవనం సాగించాలన్నారు. చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి కేసులు పెట్టుకుని ఇబ్బందులు పడవద్దని సూచించారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి మార్గంలో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.



## ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో మేడ్జీ క్లాసెస్ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయ దుందుభి

- విద్యార్థులను అభినందించిన కళాశాల డైరెక్టర్ పివి రావు

సత్యమేవ జయతే - సికింద్రాబాద్


సికింద్రాబాద్ : సికింద్రాబాద్.. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో వెస్ట్ మారేడ్ పల్లి మెడ్జి క్లాసెస్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. కళాశాల ప్రారంభించిన మొదటి ఏడాదిలోనే విద్యార్థులు గొప్ప ఫలితాలతో తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా మెడ్జి క్లాసెస్ జూనియర్ కళాశాల అకాడమీ డైరెక్టర్ పి వెంకటేశ్వరరావు, కళాశాల సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడ్జి క్లాసెస్ జూనియర్ కళాశాల ప్రారంభ సంవత్సరంలోనే విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇతర కళాశాలల మాదిరిగా పదుల సంఖ్యలో బ్రాంచ్ లు తమకు లేకున్నా తెలంగాణలో ఉన్న ఏకైక కళాశాలలో అనూహ్యమైన ఫలితాలు వచ్చాయని అన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్ లో సాయి కీర్తి అనే విద్యార్థికి రాష్ట్రంలోనే రెండవ ర్యాంక్ రాగా, బైపిసి గ్రూపులో సయ్యద్ అరిఫ్ సిద్ధికి రాష్ట్రంలోనే రెండవ




అత్యుత్తమ ర్యాంకును సాధించినట్లు తెలిపారు. నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యాబోధన చేస్తూ వారిలో ప్రతిభను వెలికితీయడమే తమ లక్ష్యమని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ భార్గవి, అడ్మినిస్ట్రేషన్ అధికారి సంధ్య విద్యార్థులను అభినందించారు.

బైట్.. పి వెంకటేశ్వర్ రావు..మెడ్జి క్లాసెస్ జూనియర్ కళాశాల డైరెక్టర్

## మీ దంతాలపై ఉండే పాచి, గార, పసుపుదనం పోవాలంటే.. ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించండి..



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు

నలుగురిలోకి వెళ్లినప్పుడు దంతాలు పసుపు రంగులో లేదా గార పట్టి ఉంటే చూసేందుకు అసహ్యంగా ఉంటుంది. ఆ బాధను అనుభవించే వారికే తెలుస్తుంది. దీంతో కొందరు అందరిలోనూ కలిసేందుకు వెనుకడుగు వేస్తుంటారు. దంతాలు సరిగ్గా లేకపోతే ఆత్మన్యూనత భావం కూడా వస్తుంది. అదో రకంగా ఫీల్ అవుతుంటారు. అయితే పలు రకాల సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే మీ దంతాలను తెల్లగా మార్చుకోవచ్చు. పసుపు రంగులో ఉండే మీ దంతాలు తెల్లగా మారుతాయి. అలాగే దంతాలపై ఉండే పాచి, గార కూడా పోతాయి. దంతాలు, చిగుళ్లపై ఉండే ఇన్ఫెక్షన్ తగ్గుతుంది. అలాగే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. మీ దంతాలు తెల్లగా మారాలంటే అందుకు ఎలాంటి చిట్కాలను పాటించాలో ఇప్పుడు తెలుసుకుందాం.

బేకింగ్ సోడా..

దంతాలను తెల్లగా మార్చేందుకు బేకింగ్ సోడా అద్భుతంగా పనిచేస్తుంది. బేకింగ్ సోడాను కాస్త తీసుకుని అందులో కొన్ని నీళ్లు కలిపి పేస్ట్‌లా చేయాలి. దీన్ని మీరు రోజూ వాడే టూత్‌పేస్ట్‌పై వేసి దాంతో దంతాలను తోముకోవాలి. ఇలా వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు చేస్తుండాలి. దీంతో దంతాలపై ఉండే పాచి, గారతోపాటు పసుపు దనం పోతుంది. దంతాలు తెల్లగా మారి మెరుస్తాయి. బేకింగ్ సోడాతో కొబ్బరినూనెను కలిపి వాడుతున్నా ప్రయోజనం ఉంటుంది. నోట్లో ఉండే బ్యాక్టీరియాను నిర్మూలించి నోటి దుర్వాసనను తగ్గించేందుకు కూడా ఈ చిట్కా పనిచేస్తుంది. ఒక టేబుల్ స్పూన్ కొబ్బరినూనెను తీసుకుని దాన్ని నోట్లో పోసుకుని 15 నుంచి 20 నిమిషాల పాటు బాగా పుక్కిలిస్తూ ఆయిల్ పుల్లింగ్ చేయాలి. నోట్లో నూనెను బాగా అన్ని మూలలకూ తిప్పుతూ పుక్కిలించాలి. ఇలా తరచూ చేస్తుంటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలలో ఇరుక్కునే ఆహార వ్యర్థాలు బయటకు పోతాయి. దంతాలపై ఉండే పసుపు దనం పోయి తెల్లగా మారుతాయి.

పసుపు..

పసుపును కొద్దిగా తీసుకుని నీళ్లు కలిపి పేస్ట్‌లా చేయాలి. దాన్ని టూత్ బ్రష్‌పై వేసి దాంతో దంతాలను తోముకోవాలి. నీళ్ల స్థానంలో కొబ్బరినూనెను కూడా ఉపయోగించవచ్చు. ఈ మిశ్రమాన్ని వాడుతుంటే దంతాలపై ఉండే పాచి, గార పోతాయి. పసుపుదనం తగ్గి దంతాలు తెల్లగా మారుతాయి. అలాగే నోటి దుర్వాసన తగ్గుతుంది. పసుపులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు చిగుళ్ల వాపులను తగ్గిస్తాయి. దీంతో చిగుళ్ల నుంచి అయ్యే రక్త స్రావం తగ్గుతుంది. అలాగే దంతాలను తెల్లగా మార్చడంలో అరటి పండు తొక్క కూడా బాగానే పనిచేస్తుంది. అరటి పండు తొక్కను తీసుకుని దాని లోపలి వైపును దంతాలపై సున్నితంగా మర్దనా చేసినట్లు రుద్దాలి. ఇలా రోజూ చేస్తుంటే దంతాలపై ఉండే పసుపుదనం పోతుంది. దంతాలు తెల్లగా మారి మిలమిలా మెరుస్తాయి. అలాగే నోటి దుర్వాసన తగ్గుతుంది.

నిమ్మరసం..

బేకింగ్ సోడా, హైడ్రోజన్ పెరాక్సైడ్ మిశ్రమాన్ని టూత్ బ్రష్‌పై వేసి దాంతో దంతాలను తోముకోవాలి తరువాత నోటిని నీళ్లతో శుభ్రం చేయాలి. ఇలా చేస్తున్నా కూడా సమస్య తగ్గుతుంది. అలాగే నిమ్మరసం, బేకింగ్ సోడా మిశ్రమాన్ని కూడా ఉపయోగించవచ్చు. ఈ మిశ్రమంతోనూ దంతాలను తోముకోవచ్చు. అన్ని రకాల దంత సమస్యలు తగ్గుతాయి. అయితే ఈ చిట్కాలను పాటించినా ఎలాంటి ఫలితం లేకపోతే కచ్చితంగా డెంటిస్ట్‌ను సంప్రదించాలి. వారు మీ సమస్యకు మూల కారణం కనిపెట్టి అందుకు తగిన విధంగా చికిత్సను అందిస్తారు. అప్పుడు దంతాలు, చిగుళ్లు, నోటి సమస్యల నుంచి బయట పడవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## డంపింగ్ యార్డుపై పోరు ఆగదు.. 77వ రోజు రిలే నిరాహార దీక్షలో రైతు జేఏసీ నాయకులు




సత్యమేవ జయతే - గుమ్మడిదల

గుమ్మడిదల : ప్యారానగర్ డంపింగ్‌యార్డుపై పోరు ఆగదని రైతు జేఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇవాళ మండలంలోని నల్లవల్లి పంచాయతీ పరిధి ప్యారానగర్ సమీపంలో జీహెచ్‌ఎంసీతో ఏర్పాటు కాబోతున్న డంపింగ్‌యార్డు (ఎంఎస్‌డబ్ల్యూ)ను రద్దు చేయాలని కొనసాగిస్తున్న రిలే నిరాహారదీక్షలు 77వ రోజుకు చేరుకున్నాయి. నల్లవల్లి, ప్యారానగర్ గ్రామాల్లో రైతు జేఏసీ నాయకులు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డంపింగ్‌యార్డు ఏర్పాటును ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడి గ్రామాల ప్రజలు వ్యవసాయాన్ని నమ్ముకుని బతుకుతున్న రైతుల పొట్ట కొట్టొద్దని తెలిపారు.

ఇకనైనా సర్కారు వెంటనే స్పందించి డంపింగ్‌యార్డు అనుమతులు విరమించుకోవాలని సూచించారు. ఈ దీక్షలో నల్లవల్లి, ప్యారానగర్ రైతు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

### ఉప్పల్ స్టేడియంలో స్టాండ్‌కు పేరు తొలగింపు.. తీవ్రంగా స్పందించిన అజారుద్దీన్

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) మాజీ అధ్యక్షుడు మహ్మద్ అజారుద్దీన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో గల రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలోని నార్త్ స్టాండ్‌కు తన పేరును తొలగించాలని హెచ్‌సీఏ అంబుడ్స్‌మన్ ఆదేశించడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఇది చాలా బాధాకరమని, క్రీడకు జరిగిన అవమానమని ఆయన వ్యాఖ్యానించారు.హెచ్‌సీఏ సభ్య సంఘం లార్డ్స్ క్రికెట్ క్లబ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన అంబుడ్స్‌మన్, రిటైర్డ్ జస్టిస్ వి. ఈశ్వరయ్య ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. అజారుద్దీన్ హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, ముఖ్యంగా 2019 డిసెంబర్‌లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో జనరల్ బాడీ ఆమోదం లేకుండానే నార్త్ స్టాండ్‌కు ఆయన పేరు పెట్టుకునేలా తీర్మానం చేయించుకున్నారని పిటిషన్‌లో ఆరోపించారు.

# ఇందిరమ్మ ఇండ్లు.. ఇంకుడు గుంతల బిల్లులపై కాంగ్రెస్ నేతల ఒత్తిడి..

## సిరిసిల్లలో పంచాయతీ కార్యదర్శి మిస్సింగ్!



సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల
రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లాలు పంచాయతీ సెక్రెటరీ మిస్సింగ్ కలకలం రేపుతుంది. తంగళ్లపల్లి మండలం బద్దనపల్లిలో గ్రామపంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న ప్రియాంక సోమవారం నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు సిరిసిల్ల డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. ప్రియాంక తిరుపతిలో ఉన్నట్టు గుర్తించారు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు తిరుపతికి బయలు దేరారు.
కాగా ప్రియాంకను బద్దనపల్లిలో కొందరు విధుల్లో వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. ఇంకుడు గుంతల బిల్లులు చెల్లింపులపై అందరి ముంగటే పంచాయతీ సెక్రెటరీని దూషించినట్లు సమాచారం. దీంతోపాటు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుపై కాంగ్రెస్ నేతలు తాము చెప్పిన పేర్లే ప్రకటించాలని, గ్రామసభ లేకుండానే ఎంపిక చేయాలని ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. సోమవారం ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జాబితా ఎంపీడీవోకు అందించాల్సి ఉండగా, ప్రియాంక మండల పరిషత్ కార్యాలయానికి రాలేకపోయింది. వాట్సాప్ గ్రూప్‌లో తాను ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు లెటర్ పంపి, ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది.
దీంతో ఇటు ఉద్యోగులు, అటు కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే సిరిసిల్ల డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఆమె రాసిన లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ విషయంపై ఎంపీడీవో లక్ష్మీనారాయణ వివరణ కోరగా.. సోమవారం మధ్యాహ్నం తనకు వాట్సాప్ ద్వారా రాజీనామా చేస్తున్నట్లు లేకను పోస్ట్ చేసిందన్నారు. తర్వాత ఫోన్ చేయగా స్విచాఫ్ ఉందని తెలిపారు. డీపీఓను కలిసి సమస్య పరిష్కరించుకోవాలని వాట్సాప్ ద్వారా మెసేజ్ చేసినట్లు వెల్లడించారు

# వరంగల్ సభను విజయవంతం చేద్దాం.. బండారి లక్ష్మారెడ్డి పిలుపు



సత్యమేవ జయతే – మేడ్చల్
మేడ్చల్ : వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఏఎస్‌రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేకత వరంగల్ వేదికగా ఎండగట్టాలని సూచించారు. 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గం వ్యాప్తంగా గులాబీ జెండా ఎగురవేయాలని పార్టీ శ్రేణులను కోరారు. "రేవంత్ రెడ్డి పాలన ఫెయిల్ అయిందని, హైడ్రా పేరుతో పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండు, భూముల అమ్మకాల పేరుతో మూగజీవాల గోస పోసుకున్నాడు, మూగజీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవు" అని ఎమ్మెల్యే అన్నారు. రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండు అని ఎమ్మెల్యే తెలిపారు. "వానకాలం రైతు బంధు ఎగ్గొట్టిన సొమ్ము రూ.13 వేల కోట్లు, రుణమాఫీ చేసింది రూ.14 వేల కోట్లు.. అంటే రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీ సగం చేసిండు" అని ఎమ్మెల్యే దుయ్యబట్టారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో రజోత్సవ ఆవిర్భావ బహిరంగ సభకు తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# మానవతా విలువల పెంపునకు పండుగలు దోహదం : శ్యామ్ ప్రసాద్



సత్యమేవ జయతే – రామవరం
రామవరం : మనిషిని మనిషిగా, మానవతా విలువలు కలిగిన మంచి వాడిగా తీర్చిదిద్దేందుకు పండుగలు దోహదం చేస్తాయని కొత్తగూడెం సింగరేణి కాలరీస్ పివికే పై 5ఇంక్లైన్ గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. మంగళవారం గనిలో జరిగిన ఈద్ మిలాఫ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి పండుగలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జమాతే ఇస్లామి హింద్ సభ్యుడు షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ.. రంజాన్ ఉపవాసాలు ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా తెలుసుకుని ఆకలితో అల్లాడే పేదవారికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకునేలా చేస్తాయన్నారు. తల్లిదండ్రుల పట్ల మంచితనంతో వ్యవహరించాలి అని, బంధువులు, ఇరుగు పొరుగు వారితో సత్సంబంధాలు కలిగి ఉండటమే నిజమైన ఆరాధన అని తెలిపారు.
కార్మిక సంఘాల నాయకులు వట్టికొండ మల్లికార్జున్, మహమ్మద్ రజాక్ మాట్లాడుతూ.. కుల మత భేదభావం లేకుండా అందరూ కలిసి అన్ని పండుగలను జరుపుకునే సంప్రదాయం కేవలం కొత్తగూడెం ఏరియాలోనే ఉండటం గర్వకారణం అన్నారు.
సీనియర్ ఇంజినీర్ నజీర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ కిశోర్, సంక్షేమ అధికారులు హరీశ్, షకీల్, ఇంజినీర్ శ్రీనివాస్, కార్మిక సంఘాల నాయకులు గట్టయ్య, రాజయ్య, వీరాస్వామి, హుమాయున్, ఆంజనేయులు, వీరభద్రం, ఆసీఫ్, ఈద్ మీలాబ్ కమిటీ సభ్యులు మొహమ్మద్ ఉమర్, రఫీ, జానీ, ఖాజా పాషా, రబ్బానీ, అక్తర్ అలి, అక్బర్, సమీర్, మనోహర్, సలీం పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడి పాలక మండలి ప్రమాణ స్వీకారంలో ఉద్రిక్తత



సత్యమేవ జయతే - భద్రాద్రి కొత్తగూడెం
భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ పెద్దమ్మతల్లి గుడి పాలక మండలి ప్రమాణ స్వీకారం ఉద్రిక్తంగా మారింది. ప్రమాణ స్వీకారం జరిపించొద్దంటూ అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలో గల జగన్నాధపురంలో ఉన్న పెద్దమ్మ తల్లి గుడికి ఇటీవల నూతన పాలక మండలిని నియమించారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు చెరో కమిటీని వేసుకున్నారు. ఈ కమిటీలు స్థానికేతరుడికి పెద్దమ్మ గుడి చైర్మన్ పదవిని కట్టబెట్టడంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు.
గతంలో కూడా ప్రమాణ స్వీకారం జరిగే సమయంలో యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు పాల్పడుతామని చెప్పడంతో ప్రమాణ స్వీకారాన్ని వాయిదా వేశారు. మళ్లీ అదే కార్యక్రమాన్ని మంగళవారం కొనసాగించే ప్రయత్నం చేయగా ప్రమాణ స్వీకారం వద్ద యువకులు కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యా యత్నం చేయడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసు బందోబస్తు నడుమ ప్రమాణ స్వీకారం జరిపించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ముందు మీడియా వాళ్లు గౌరవిస్తే... ఆ తర్వాత అందరూ గౌరవిస్తారు: విజయశాంతి

**సినీ మీడియా ప్రతినిధులకు విజయశాంతి కీలక రిక్వెస్ట్**

**ఇంటర్వ్యూల సమయంలో హీరోయిన్లను నువ్వు అని కాకుండా మీరు అని గౌరవంగా సంభోధించాలని సూచన**

**అర్జున్ సన్నాఫ్ వైజయంతి సక్సెస్ మీట్ లో ఈ సూచన చేసిన విజయశాంతి**



ఎమ్మెల్సీ విజయశాంతి మీడియాకు ఒక విజ్ఞప్తి చేశారు. నటీమణులను మీడియా గౌరవిస్తే అందరూ గౌరవిస్తారని ఆమె అన్నారు. ఒకప్పుడు లేడీ సూపర్ స్టార్‌గా వెలుగొందిన విజయశాంతి ప్రస్తుతం రాజకీయ నాయకురాలిగా కొనసాగుతూనే 'సర్కార్ వారి పాట' సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చారు. తాజాగా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' మూవీలో నిజాయితీగల పోలీస్ అధికారి పాత్రలో నటించారు. ఈ సినిమా సక్సెస్ మీట్‌లో ఆమె విలేఖరుల ప్రవర్తనపై అభిప్రాయం వ్యక్తం చేశారు.

కొందరు విలేఖరులు నటీమణులను ఇంటర్వ్యూ చేసే సమయంలో 'నువ్వు' అంటూ ఏకవచనంతో సంబోధిస్తున్నారని ఆమె అన్నారు. అలా కాకుండా 'మీరు' అని సంబోధిస్తే గౌరవంగా ఉంటుందని ఆమె సూచించారు. తాను చాలా ఇంటర్వ్యూలు చూశానని ఆమె తెలిపారు.

హీరోలతో పాటు హీరోయిన్లను కూడా గౌరవించాలని ఆమె కోరారు. మీడియా గౌరవిస్తే అందరూ గౌరవిస్తారని ఆమె పేర్కొన్నారు. తన సూచనను తప్పుగా అర్థం చేసుకోవద్దని, ఇది కేవలం తన అభిప్రాయం మాత్రమేనని విజయశాంతి స్పష్టం చేశారు.

## లెనిన్ ఆశయాలకోసం యువత పాటుపడాలి : మేకల రవి




సత్యమేవ జయతే - వరంగల్
వరంగల్ : రష్యన్ విప్లవ సేనాని, సమ సమాజ నిర్మాత లెనిన్ ఆశయసాధనకు యువత పాటుపడాలని సీపీఐ కార్యదర్శి మేకల రవి అన్నారు. మంగళవారం శివనగర్‌లోని తమ్మెర భవన్‌లో లెనిన్ 150వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భగా రవి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మార్క్సిజాన్ని అధ్యయనం చేసిన లెనిన్ ప్రపంచంలోనే మొట్టమొదటి కమ్యూనిస్టు దేశాన్ని ఏర్పాటు చేశాడని అన్నారు. ప్రజల్లో అంతరాలు లేకుండా సమసమాజాన్ని నిర్మించిన యోధుడు లెనిన్ అని
సామ్రాజ్యవాదాన్ని బలంగా వ్యతిరేఖించడమే కాకుండా సామ్రజ్యవాద వ్యతిరేఖ సిద్ధాంతాన్ని రచించి ప్రపంచ కమ్యూనిస్టు సిద్ధాంతాలకు బీజం వేశాడని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే ప్రపంచ వ్యాప్తంగా చాలా కమ్యూనిస్టు ఉద్యమాలు, పోరాటాలు పుట్టుకువచ్చాయని అన్నారు. ప్రజావ్యతిరేఖ విధానాలను అమలుచేస్తున్న కేంద్ర ప్రభుత్వం తీరుపై అలుపెరుగని పోరాటాలు చేయడానికి దేశవ్యాప్తంగావున్న యువత, కార్మికులు, కర్షకులు ఏకమై ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కే. భాషుమియా, పనాస ప్రసాద్, కార్యవర్గ సభ్యులు సంగి ఎలేందర్, జిల్లా సమితి సభ్యులు రమేష్, శరత్, రాజేంధర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## 'కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి'



సత్యమేవ జయతే - పెద్దపల్లి
పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని పెరిక పల్లి, మియాపూర్, చిన్న బొంకూర్, రెబల్దేవపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇవాళ సింగిల్ విండో చైర్మన్ దేవరనేని మోహన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.
పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పెరిక పల్లి, మియాపూర్, చిన్న బొంకూర్, రెబల్దేవపల్లి గ్రామాల్లో ఇవాళ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ దేవరనేని మోహన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఇంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావులు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కందుల రాజు, పాలకవర్గ సభ్యులు మేకల వీరయ్య, నలవాల శ్రీకాంత్, పోచంపల్లి పద్మ లక్ష్మణ్, తాండ్ర నిర్మల శంకర్ లతో పాటు మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు రైతు , సంఘ సిబ్బంది, సీఈవో రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి సంక్షేమం పట్ల అవగాహన లేదు : గంప గోవర్ధన్



సత్యమేవ జయతే - కామారెడ్డి
కామారెడ్డి : సీఎం రేవంత్ రెడ్డికి సంక్షేమం పట్ల అవగాహన లేదని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ విమర్శించారు. మంగళవారం చలో వరంగల్ సభ సన్నాక సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. అలవి కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనతి కాలంలోనే ప్రజల ఆగ్రానికి గురైందన్నారు. రైతుల రుణమాఫీ, రైతుబంధు సైతం అమలు చేయలేక చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెళ్లిపోయిన నాయకులను తిరిగి పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.
కేసీఆర్ నాయకత్వంలో పార్టీ పూర్వ వైభవం సంతరించుకుంటుందని, అనతి కాలంలోనే అధికారంలోకి వస్తుందని ఆకాంక్షించారు. 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుంభాల రవి, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్, కృష్ణాజీ రావు, కాసర్ల స్వామి, పిట్లవేలు లక్ష్మీనారాయణ, పార్టీ అధికార ప్రతినిధులు శ్రీనివాస్ గౌడ్, బలవంతరావు, లింగారావు, జగదీష్ యాదవ్, భూమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్ ఫలితాల్లో అంబేడ్కర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ.

సత్యమేవ జయతే/హత్నూర: కార్పొరేట్ కళాశాలల్లోనే కాదు ప్రభుత్వ కళాశాలల్లో కూడా అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు నిరూపించారు. మండల కేంద్రమైన హత్నూర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 99.14 శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 98.3 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో కే.ఉత్తేజ్,సిహెచ్.శివరాం లు 466,మార్కులు,వి.సురేష్,టి.సాయి చైతన్య 465,మార్కులు,బైపీసీ విభాగంలో పి.అజయ్ కుమార్ 434,ఎన్.నిఖిల్ 430,మార్కులు సాధించారు.ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఎం.వంశీ 971, పి.శ్రావణ్ 965, బైపీసీలో ఏం.ఆర్యన్ 983, కె.సాయి వివేక్ 976 మార్కులు సాధించి వారి ప్రతిభను కనబరిచారు.ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడంతో ప్రిన్సిపాల్ మధుసూదన్ కళాశాల అధ్యాపక బృందాన్ని అభినందించారు. ప్రభుత్వ కళాశాలలో మంచి మార్కులు సాధించిన సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు అందుకు కారణమైన కళాశాల అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో అధ్యాపకులు మెరుగైన విద్యా బోధన అందించడం ద్వారానే తమ పిల్లలు అధిక మార్కులు సాధించారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# సాగులోకి సరికొత్త పంట.. తక్కువ నీరు, ఎక్కువ లాభం

జొన్న, తెల్లజొన్న, ఎర్రజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముళ్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. ఎ మాఘి జొన్న, తెల్లజొన్న, ఎర్రజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముళ్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. విత్తన కంపెనీ ప్రోత్సాహంతో ఎల్కతుర్తి మండల రైతులు ఏడెకరాల్లో పంట వేయగా ప్రస్తుతం ఏపుగా పెరిగి కోతకు వచ్చింది. ఎకరానికి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చే పంటకు క్వింటాల్‌కు రూ.4వేల ధర చెల్లించనుండగా తొలిపంట విజయవంతమైతే వచ్చే యాసంగిలో వరి, మక్కజొన్న కన్నా జొన్న సాగే మేలని రైతాంగం భావిస్తోంది. జిల్లా వ్యవసాయ యవనికపై మరో కొత్త పంట ఆవిష్కృతమైంది. ప్రపంచానికే విత్తన భాండాగారంగా ప్రసిద్ధికెక్కిన మన ప్రాంతం మరో విత్తన పంట పండించేందుకు రైతాంగం కసరత్తు మొదలుపెట్టింది. ఇప్పటికే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో రైతులు పండిస్తూ లాభాలు గడిస్తుండగా ఇప్పుడు హనుమకొండ జిల్లాలోనూ రైతులు ఈ పంట సాగు మొదలుపెట్టారు. రెండు మూడు దశాబ్దాల క్రితం వరకు మనం పండించి మరిచిపోయిన జొన్న పంట ఇప్పుడు సరికొత్త రూపంలో మళ్లీ మన ముందుకొచ్చింది. ముళ్లజొన్న పేరుతో వచ్చిన ఈ పంటను ఎల్కతుర్తి మండలంలోని జీల్గుల, జగన్నాథపూర్ గ్రామాల్లో ఏడెకరాల్లో రైతులు సాగుచేస్తున్నారు. ప్రోలైన్ అనే సీడ్ కంపెనీ బైబ్యాక్ పద్ధతిలో ప్రయోగాత్మకంగా సాగు మొదలుపెట్టింది. మొదటి పంటగా సాగుచేస్తున్న పంట విజయవంతంగా దిగుబడి వచ్చినట్లయితే వచ్చే యాసంగి లో రైతులకు లాభదాయకంగా ఉన్న ఈ పంట వైపు అనేక మంది రైతులు మొగ్గుచూపే అవకాశం ఉంది.

**పూర్వకాలపు పంటే అయినా..**

సోర్ఘం అనే నామంతో పిలిచే ఈ జొన్న పంట 30 దేశాల్లో పండిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా 500 మిలియన్ల మంది జొన్నలను మాత్రమే ప్రధాన ఆహారంగా తీసుకుంటారు. సింధూ నాగరికతతో సమాంతరంగా కృష్ణా, గోదావరి నదీ తీర ప్రాంతాల్లో పూర్వకాలంలోనే జొన్నలను పెద్ద ఎత్తున పండించినట్లు చరిత్ర చెబుతోంది. 20 ఏండ్ల క్రితం వరకు మనదేశంలో 15లక్షల మెట్రిక్ టన్నుల జొన్నలు పండిస్తే అది ఇప్పుడు కేవలం 7లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోయినట్లు అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ(ఇక్రిశాట్) పేర్కొంది. అయితే జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ రకరకాల రంగుల్లో సాగవుతోంది. ముఖ్యంగా మాఘి జొన్న, పచ్చ జొన్న, ఎర్రజొన్న, తెల్లజొన్న ఇంకా అనేక రకాల్లో జొన్నను రైతులు పండిస్తారు. నగేరియా, అమెరికా, ఇథియోపియా, ఇండియా, అర్జెంటీనా, చైనా, బ్రెజిల్ లాంటి దేశాల్లో ఈ జొన్న పంట విస్తృతంగా పండుతుంది. అనేక దేశాల్లో వీటిని నేరుగా తినడంతో పాటు పలు తినుబండారాల్లోనూ వినియోగిస్తారు. ప్రపంచంలో పాడి ఉత్పత్తిలోనూ జొన్న కీలక పాత్ర పోషిస్తున్నది. ఇప్పుడు ముళ్ల జొన్నగా..జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ ఇప్పుడు ముళ్ల జొన్నగా వచ్చింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే బహుళ ప్రాచుర్యం పొందింది.

ప్రతి యాసంగిలోనూ విరివిగా సాగు చేస్తున్నారు. మన వాతావరణం, భూములు కూడా ఈ పంటకు అనుకూలంగా ఉండడంతో ప్రోలైన్ అనే విత్తన కంపనీ ఇక్కడికి ఈ పంటను తీసుకొచ్చింది. ఎల్కతుర్తి మండలంలో ఏడెకరాల్లో సాగు చేస్తున్నారు. ఏపుగా పెరిగి మంచి దిగుబడి అంచనా కనిపిస్తోంది. మరోవారం, పది రోజుల్లో కోతకు వస్తుంది. దీని కంకి చుట్టూరా అత్యంత పదునుతో సన్నని ముండ్లు ఉండడంతో పిట్టలు దీనిపై వాలవు. ఎకరానికి 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటాలుకు రూ.4వేల చొప్పున విత్తన కంపెనీ కొనుగోలు చేస్తుంది. సాధారణ



హార్వెస్టర్‌తోనే ఈ పంటను కోయవచ్చు. ఈ పంటకు చీడపీడలు కూడా తక్కువేనని.. కేవలం మూడు నీటి తడులతో పంట కాలం పూర్తవుతుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. దిగుబడిలో గనుక విజయవంతం అయినట్లయితే మక్కజొన్న, వరికి ప్రత్యామ్నాయంగా పండించవచ్చంటున్నారు.

**ఆశాజనకంగానే ఉంది**

నేను ప్రతీసారి యాసంగిలో మక్కజొన్న వేస్తా. ఈసారి సీడ్ కంపినోళ్లు వచ్చి కొత్త పంట ఒక్కసారి వేసి చూడు అని చెప్పారు. వాళ్లను నమ్మి నేను ఈ జొన్న పంటను వేశాను. ఇప్పటివరకైతే మంచిగనే ఉంది. పంట కోసిన తర్వాత దిగుబడి సుత బాగనే వస్తుందనుకుంటున్న. ఈసారి అక్కెరకు వస్తే వచ్చే సంవత్సరం కూడ వేస్తా, మక్కజొన్న కంటే నయంగానే కనవడుతాంది.

**రైతులకు మంచి లాభాలొస్తాయి**

జొన్న పంట పండిస్తే మంచి లాభాలు వస్తాయి. ప్రపంచ దేశాల్లో ఈ జొన్నలకు ఎక్కువగా డిమాండ్ ఉంది. ఎన్ని వందల ఎకరాలైనా విత్తనం ఇవ్వడానికి కంపెనీ సిద్ధంగా ఉంది. మళ్లీ మేమే కొనుగోలు చేస్తాం. ఈ పంట పశుగ్రాసంగా కూడా ఎక్కువగా ఉపయోగపడుతుంది. తక్కువ పెట్టుబడి, తక్కువ నీరుతో ఎక్కువగా లాభం పొందవచ్చు. మక్కజొన్న, వరి కంటే ఎక్కువగా డబ్బులు వస్తాయి. గీసిడి కొండాల్‌రెడ్డి, సీడ్ ఆర్గనైజర్

# సాఫ్ట్‌వేర్ జాబ్స్ వదిలి.. వ్యవసాయం చేస్తున్న కవలలు

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు.. తమ సొంత పొలం వైపు వెళ్లిన వారు నేలతల్లి ప్రేమలో పడ్డారు.. చిన్ననాటి నుంచి మట్టితో ఉన్న అనుబంధాన్ని గుర్తుకుతెచ్చుకున్నారు.. అప్పుడే నిర్ణయించుకున్నారు.. ఉద్యోగాలు వదిలేశారు.. వ్యవసాయం వైపు అడుగులు వేశారు.. అయితే ఇటు ప్రకృతిని, అటు మనిషిని సర్వనాశనం చేస్తున్న రసాయనాలపై కోపం వచ్చింది.. ఆర్గానిక్ వ్యవసాయమే లక్ష్యంగా ముందుకు కదిలారు.. వ్యవసాయ ఉద్యమకారులు విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రామ్‌ల ద్వారా 'ప్రకృతి వ్యవసాయం'పై పట్టు సాధించారు. మొదటి సంవత్సరమే 15 ఎకరాల్లో చెలక సేద్యం పేరుతో ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేసి లాభాలు గడించారు.. ఓ వైపు ప్రకృతిని ఆస్వాదిస్తూ.. మరోవైపు డబ్బులు సంపాదిస్తున్న ఈ అన్నదమ్ముల విజయగాథ ఓ సారి లుక్కేద్దాం రండి. టేకులపల్లి మండలంలోని చింతోనిచెలక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కంభంపాటి చంద్రశేఖర్‌రావు- విజయ దంపతుల కుమారులు కంభంపాటి నరేశ్, నవీన్. వీరిద్దరూ కవలలు. వ్యవసాయ ఆధారిత కుటుంబం కావడంతో చిన్నతనం నుంచి తండ్రి చేస్తున్న పనుల్లో సాయం చేస్తూ వచ్చారు. కాలక్రమేన పెద్ద చదువులు చదివి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. ఈక్రమంలో కరోనా ప్రభావం వల్ల లాక్‌డౌన్ ఏర్పాటు చేయడంతో ఇంటికి చేరుకున్నారు. తండ్రితోపాటు పొలానికి వెళ్తూ వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు. మనిషి శరీరంలో ఇమ్యూనిటీ తగ్గుటకు కారణం రసాయనాలతో కూడిన పదార్థాలని తెలుసుకున్న సోదరులు రసాయనరహిత పంటలను సాగుపై దృష్టి పెట్టారు. భవిష్యత్ తరాల రైతులకు ఆదర్శంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడువుగా ఉద్యోగం వదిలి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేశారు.

'సేవ్ సాయిల్' లక్ష్యంగా..


విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రాంలకు సోదరులిద్దరూ ఆకర్శితులయ్యారు. భవిష్యత్‌తరాలకు మంచి భూమిని అందించేందుకు రసాయనరహిత సేద్యం చేయాలని తెలుసుకున్నారు. ప్రకృతి వనరులతో ఆర్గానిక్ వ్యవసాయం చేసేందుకు నిశ్చయించుకున్నారు. హైదరాబాద్‌లో జరిగే ప్రోగ్రాంలకు హాజరవుతూ ఆర్గానిక్ వ్యవసాయంపై పూర్తిగా పట్టు సాధించారు.

తొలి సంవత్సరమే మంచి ఫలితాలు

ప్రకృతి వ్యవసాయంలో భాగంగా గత వానకాలంలో ఐదెకరాల్లో వరి, రెండున్నర ఎకరాల్లో కూరగాయలు, ఎకరంలో మిర్చి సాగు చేశారు. పంట ప్రారంభం నుంచే పశువుల వ్యర్థాలనే ప్రధాన ఎరువులుగా వినియోగించారు. పంచగవ్య, జీవామృతం, బ్రహ్మాస్త్రం వంటి ఆర్గానిక్ ఎరువులను పిచికారీ చేశారు. దీంతో రూపాయి ఖర్చు లేకుండా అధిక దిగుబడి సాధించి లాభాలు పొందారు. అదేవిధంగా ప్రస్తుతం యాసంగిలో పుచ్చకాయ, కాకర, గుమ్మడికాయ, దోస పంటలు సాగు చేస్తున్నారు.

చెలక- సేద్యం పేరుతో..

వారికి ఉన్న 30 ఎకరాల భూమిలో మొదటి సంవత్సరం 15 ఎకరాల్లో చెలక-సేద్యం అనే పేరుతో



ఆర్గానిక్ వ్యవసాయం చేశారు. గత వానకాలం మూడు ఎకరాల్లో కాకర, బెండ, బీరకాయ, సొరకాయ, కొత్తిమీర, క్యారెట్ వంటి కూరగాయలు పండించారు. వాటిని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో 240మందికి సరఫరా చేసి ప్రతినెలా రూ.35 వేలు సంపాదిస్తున్నారు. ఐదెకరాల వరి సాగులో రెండున్నర ఎకరాల్లో బ్లాక్ రైస్, రెండున్నర ఎకరాల్లో కుంకుమపువ్వు రైస్ సాగు చేశారు. సహజ వనరులైన జీవామృతం, ఘన జీవామృతం, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, పశువుల వ్యర్థాలతో తయారు చేసిన మందులను మాత్రమే పిచికారీ చేసి మంచి దిగుబడి సాధించారు. బ్లాక్ రైస్ ఎకరాకు 20 బస్తాల చొప్పున 50బస్తాలు పండాయి. వాటిని బియ్యం పట్టించి ఆసక్తి గల వారికి విక్రయించారు. బ్లాక్ రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.2500, కుంకుమపువ్వు రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.1800 చొప్పున విక్రయించారు. వరి పంటతో లాభం రూ.2 లక్షలు వచ్చింది. అలాగే లావు మిరప ఎకరాకు 8క్వింటాలు వచ్చాయి. వాటిని కారంపొడి చేయించి కిలో రూ.600 చొప్పున కొంత, మిర్చి కిలో రూ.350 చొప్పున కొంత విక్రయించగా మొత్తం రూ.3 లక్షల లాభం వచ్చింది.

ఉద్యోగంలో తృప్తి లేదు..

మాది వ్యవసాయ ఆధారిత కుటుంబం. పొలంలోకి వెళ్లినప్పుడు ఎంతో హాయిగా అనిపించేది. కానీ చదువు నిమిత్తం దూరంగా ఉన్నాం.. మంచి ఉద్యోగం సాధిం చాం. అక్కడ సంతృప్తి లేకపోవడంతో వ్యవసాయం చేయాలని నిర్ణయించుకున్నాం. ఆర్గానిక్ వ్యవసాయం చేసి భూమిని కాపాడాలని అనుకున్నాం. మా చుట్టుపక్కల రైతులకు ఈ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నాం.

'ప్రకృతి వ్యవసాయం' చేయాలిద..

రైతులు పండించిన పంటను ప్రతిఒక్కరూ ఏదో రూపంలో ప్రతిరోజు తింటున్నారు. కానీ ఆ ఆహారంలో హాని కలిగించే రసాయనాలు ఉంటున్నాయి. కృత్రిమ ఎరువులు, పురుగుమందులు వాడడంతో పెట్టుబడి పెరిగి రైతులు అప్పుల పాలవుతున్నారు. దాన్నిచూసి కొంతమంది రైతులనైనా ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకురావాలని నిర్ణయించుకున్నాం. ఉద్యోగం వదిలి ఆర్గానిక్ వ్యవసాయం వైపునకు వచ్చాము.

# బుగ్గ సేంద్రియ పాలు..!



చీనీ చెట్లకు వచ్చే వ్యాధుల నివారణకు పురుగు మందులతో అలసిపోయి పాలేకర్ సూచించిన ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించడానికి ఒక దేశీ ఆవుతో మొదల్కె గేదెలతో సహా రోజుకు 200 లీటర్ల పాలను ఉత్పత్తి చేసి సేంద్రీయ పరంగా విక్రయిస్తున్న బుగ్గ సుబ్బారెడ్డి. ఇతని పూర్తి పేరు సంసాని సుబ్బారెడ్డి. ఊరు కడప మండలం వెంకట గారి పల్లి. కడపలో బీటెక్ పూర్తి చేసి వ్యవసాయము మీద ఆసక్తితో తన దగ్గర ఉన్న 20 ఎకరాలలో చీనీ తోటను ప్రారంభించాడు.సుబ్బారెడ్డిది వ్యవసాయ నేపథ్యం, ఉన్నత చదువులు చదివిన తరువాత ఎలాంటి ఉద్యోగ ప్రయత్నాలు చేయకుండా వ్యవసాయం మీద ఉన్న మక్కువతో వ్యవసాయరంగంలోనే స్థిరపడ్డాడు. 20 ఎకరాలలో బత్తాయి సాగు ఉంది. 2005వ సంవత్సరములో బత్తాయి మొక్కలు నాటి 2010 వరకు రసాయనాలు కూడా ఉపయోగించి 2010 నుంచి రసాయనాలను పూర్తిగా మానివేసి సేంద్రియ పద్ధతులు మొదలుపెట్టాడు.సేంద్రియ సాగు చేయాలంటే పాడి పశువులు తప్పనిసరి అని గ్రహించి 2015వ సంవత్సరం నుండి పాడి పశువులను కొనుగోలు చేస్తూ వస్తున్నాడు. ప్రస్తుతానికి 50 గేదెలు, 10 నాటు ఆవులు ఉన్నాయి. వీటి మేత కొరకు 10 ఎకరాలలో సూపర్ నేపియర్, 4 ఎకరాలలో కో-4 గ్రాసాన్ని పెంచుతున్నాడు. పశువులకు మేత కోసం సూపర్ నేపియర్, కో-4 గ్రాసంతోపాటు వేరుశనగ చెక్క, వరిగడ్డి, అలసంద పొట్టు, శనగచెత్త, అలసంద మొక్కలు, తవుడు అందిస్తున్నాడు. పశువులకు ఆహారం కొరకు బయట నుంచి ఏమీ కొనుగోలు చేయడం లేదు. ప్రతిరోజు సగటున 200 లీటర్ల గేదె పాలు, లీటరు 70/-ల చొప్పున 20 లీటర్ల ఆవుపాలు పొందుతూ లీటరు 80/-ల చొప్పున అమ్మకం చేస్తున్నాడు. పాల దిగుబడి తగ్గకుండా చూసుకుంటూ అవసరమయితే పాడి పశువుల కొనుగోలు చేసుకుంటూ వస్తున్నాడు.

చీనీ తోటలో కాయలు వచ్చే సమయానికి మరియు వచ్చిన తరువాత 3 ఏళ్ల వరకు వ్యాధుల నివారణకు అతను చెట్లకు కొట్టని పురుగు మందు లేదు. వచ్చే దిగుబడి కన్నా పురుగుమందులకు అయ్యే ఖర్చు ఎక్కువగా ఉంది. ఆ సమయంలో పాలేకర్ సూచించిన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయానికి మారడం జరిగినది. దీనికి ముఖ్యముగా దేశీ ఆవు పేడ అత్యవసరం. ఎందుకంటే ప్రకృతి కషయాలు తయారు చేయాలంటే దేశీ ఆవు పేడ తప్పనిసరి. ఈ గోఆదారిత వ్యవసాయములో దిగుబడి కోసం సమయం వెచ్చించిన సుబ్బారెడ్డి తరువాతి మూడు ఎండ్లలో రెట్టింపు దిగుబడి మరియు రుచికరమయిన కాయలతో విజయవంతముగా పురుగు మందులు లేని చీనీ కాయలు సాధించాడు. అదే మూడు సంవత్సరాలలో మరో వైపు సేంద్రియ పాలను కుడా ఉత్పత్తి చేసాడు.ఈ ప్రకృతి వ్యవసాయం కోసం మంచి ఒంగోలు దేశీ ఆవు కోసం మమ్మల్ని సంప్రదించడం జరిగినది. దేశీ ఆవు ను కొనుగోలు చేసిన తర్వాత ఆవు ద్వారా వచ్చే పాలను ఇంటి వద్దనే విక్రయించడం మొదలుపెట్టాడు. అతని దగ్గర అంతకు మునుపు ఉన్న గేదెలతో ఇంటి దగ్గరకు వచ్చి గేదె పాలు వేపించుకునే ప్రైవేటు డ్కరీ వారు వెన్న శాతం ప్రకారం లీటరుకు 40 రూపాయలు మాత్రమె వచ్చేవి.వ్యవసాయములోనే గాక పాలలో కూడా ఎటువంటి కల్తీ లేకుండా సేంద్రియ పాలను ఉత్పత్తి చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ పశు వులకు సరి కొత్తగా పశువుల పాక ఏర్పాటు చేసి సేంద్రియ పద్ధతిలో ఎటువంటి మందులు మరియు రసాయనాలు వాడని గడ్డిని మేతగా ఇవ్వడం ప్రారంభించాడు. ఈ విధమయిన దేశీ పాల యొక్క ప్రాముఖ్యత తెలిసిన వాళ్ళు తన ఊరిలో కూడా సేంద్రియ పాలకు మంచి డిమాండు ఏర్పడి మొదటగా లీటరు 50 రూపాయలకు విక్రయించాడు. అంతేగాక తన వద్ద ఉన్న మూడు నాటు గేదెలకు వచ్చే పాలను కూడా లీటరు రూ.50లకు విక్రయించేవాడు. తద్వారా ఎక్కువ డిమాండ్ రావడంతో కడపలో బుగ్గ సేంద్రియ పాలు అని షాపు ప్రారంభించాడు. అదే క్రమములో ఎక్కువ దేశీ ఆవు పాలు ఇచ్చే గిర్ జాతి ఆవులను మరియు ఇంకా కొన్ని గ్రేడేడ్ ముర్రా జాతి గేదెలను కొనుగోలు చేసాడు. ప్రస్తుతం రోజుకు ఈ దేశీ ఆవులు మరియు గేదెల నుండి 200 లీటర్లకు పైగా సేంద్రియ ఆవు మరియు గేదె పాలను ఉత్పత్తి చేసి లీటరు గేదె పాలు 70 /- లకు, దేశీ ఆవు పాలు అయితే లీటరు 80/- లకు విక్రయిస్తూ సేంద్రియ ఆవు పాలకు మార్కెట్ చేయడం జరిగినది.

ఇతనిని ఆదర్సముగా మరి కొందరు అదే ల్కెన్లో చాల వరకు సేంద్రియ ఆవు పాలు మరియు పల్లె పాలు అని పేర్లతో అవుట్ లెట్లు ప్రారంభించారు. మాములుగా అయితే మన రైతు పేరు సంసాని సుబ్బారెడ్డి. ఈ సేంద్రియ పాలు ప్రారంభించిన తరువాత అతని ఇంటి పేరు బుగ్గ సుబ్బారెడ్డిగా మారిపోయింది. ఈ విధముగా యువరైతు తన ఆలోచన పరిధిని మార్చుకోవడం వలన మిగతా పాడి రైతులకు ఆదర్సంగా నిలిచాడు.

# రైతులకు గుడ్ న్యూస్.. ఈ మెషీన్‌తో అడవి పందులు, కోతుల పరార్



అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది.

అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది. ఈ యంత్రం సహాయంతో 5 నుంచి 10 ఎకరాల విస్తీర్ణంలోని పంటలను అడవి పందులు, కోతుల బారి నుంచి రక్షించుకోవచ్చు. ఈ యంత్రం నుంచి వెలువడే శబ్దాలు, వివిధ రకాల జంతువుల అరుపులకు అడవి పందులు, కోతులు పారిపోతాయి. దీనిని వర్సిటీ అధికారులు ప్రయోగాత్మకంగా పరీక్షించగా 80-90 శాతం పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చునని తేలింది.

యంత్రం ఎలా పనిచేస్తుంది?

జీవ ఆర్తనాద యంత్రంలో స్పీకర్, మదర్ బోర్డు, బ్యాటరీతో కూడిన ఒక బాక్స్ ఉంటుంది. మదర్‌బోర్డులో పలు రకాల జంతువుల అరుపులను రికార్డు చేసి పెడతారు. ముఖ్యంగా అడవి పందులను భయపెట్టే పులులు, అడవి కుక్కలు, చిరుత పులులు ధ్వనులను నిక్షిప్తం చేస్తారు. ఇది పూర్తిగా సోలార్ ప్యానెల్, బ్యాటరీతో పనిచేస్తుంది. రైతులు ఈ పరికరాన్ని ఒక స్టాండ్ సాయంతో పంటకు అడుగు దూరంలో కాస్త ఎత్తులో అమర్చుతారు. రాత్రి సమయంలో ఈ బాక్స్ ను ఆన్ చేయడం వల్ల అందులో నుంచి వచ్చే జంతువుల అరుపులకు అడవి పందులు భయపడి పంట పొలాల వైపు రాకుండా వెళ్లిపోతాయి. బ్యాటరీ ఒక్కసారి ఫుల్ అయితే రోజుకు 18-20 గంటలు పనిచేస్తుంది. బ్యాటరీ ఐదేండ్లపాటు పనిచేస్తుంది. ఈ పరికరాన్ని అమర్చిన ప్రదేశం నుంచి 5-10 ఎకరాల పరిధి వరకు ప్రభావం ఉంటుంది. ఈ ఆర్తనాద యంత్రాన్ని రైతులు తమ స్మార్ట్‌ఫోన్‌తో అనుసంధానం చేసి ఆపరేట్ చేసుకోవచ్చు. ఈ యంత్రాలు వ్యవసాయ యూనివర్సిటీలోని అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగంలో లభిస్తాయి. దీని ధర రూ.26 వేలు. అవసరమైన రైతులు 9490806018 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

సత్యమేవ జయతే



# రైతుకు అధిక దిగుబడికి సూచనలు..!



దేశంలో దాదాపు 80 శాతానికి పైగా చిన్న సన్నకారు రైతులే ఉన్నారు. వీరికి పంటల బీమా, మార్కెటింగ్ సదుపాయాలు, మద్దతు ధరలు, రాయి తీల వంటి విషయాల్లో సరైన సహకారం అందడం లేదు. అనేక సంవత్సరా లుగా భూమి, నీరు వంటి సహజ వనరులను నిర్లక్ష్యం చేశాం. దీనివల్ల వాటిపై ఒత్తిడి పెరిగి, పంట దిగుబడులు పూర్తిగా పడిపోతున్నాయి. మనం అనుసరిస్తున్న నూతన విధానాలు సహజ వనరులను తక్కువ వినియోగిం చుకుంటూ.. వాతావరణానికి ఎలాంటి హాని చేయకుండా ఉండాలి. నూతన పరిజ్ఞానం, పద్ధతులు, రకాల అభివృద్ధిపైన దృష్టి సారించాలి. వ్యవసాయంలో రైతులు సుస్థిరాభివృద్ధి సాధించాలంటే అస్థిరమైన రుతుపవనాలు, మార్కెట్ సమస్యలను ఎదుర్కొనేలా సంస్థాగతమైన విధానాలను రూపొందించాలి.
విశ్వవిద్యాలయాల్లో, విస్తరణ కార్యక్రమాల్లో, సహకార సంఘాల్లో చిన్న, సన్న కారు రైతులను నిర్లక్ష్యం చేయకుండా కృషిచేస్తేనే వ్యవసాయంలో సుస్థిరాభి వృద్ధి సాధ్యమవుతుంది. తాత్కాలికంగా వచ్చే సంక్షోభాలను తట్టుకొని కరవు పరిస్థితుల్లో కూడా రైతులు ఆదాయాన్ని గడించేలా విధానాలు ఉండాలి. దేశ వ్యవసాయరంగంలో కావాల్సినంత మానవ, సాంకేతిక వనరులున్నాయి. అయితే ప్రణాళికా వేత్తలు దీన్ని వ్యాపార అవకాశాలుగా మార్చడంలో నిర్లక్ష్యం చేశారు. రెండో పంచవర్ష ప్రణాళిక నుంచి సేద్యానికి కేటాయింపులు తగ్గి చారు. పట్టణ నిరుపేదలకు చౌకగా ఆహారధాన్యాలను పంపిణీచేసే వనరు గానే వ్యవసాయరంగాన్ని చూశారు. దీనితోనే ప్రజాపంపిణీ వ్యవస్థ వచ్చింది. ఆహారధాన్యాల సేకరణ, ధరల విధానంతో రైతులు తాము పండించిన ధాన్యం రవాణాలో ఆంక్షలు విధించారు. మారుతున్న పరిస్థితులకు అనుగు ణంగా ప్రభుత్వాల తీరు మారకపోవడంతో వ్యవసాయరంగంలో ఎన్నో సమ స్యలు తలెత్తుతున్నాయి.

**అధిక ఉత్పత్తి ఖర్చులు:** సుస్థిర సాంకేతిక పరిజ్ఞానం ఆచరణలో సరైన పరిశోధన, అభివృద్ధి లేకపోవడం.స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి పరచ కపోవడం. వ్యవసాయ విస్తరణ వ్యవస్థ పూర్తిగా విఫలమవ్వడం.ఎరువులపైన రాయితీ అసంబద్ధంగా ఉండటం.కాంప్లెక్సు ఎరువులు, పురుగుమందుల ధరల విధానంపై నియంత్రణ లేక పోవడం.విచక్షణారహితంగా పురుగుమందులు, ఎరువులు వాడటం వల్ల పెట్టుబడి ఖర్చులు భారీగా పెరగడం.పంట ఉత్పాదకతలు తక్కువగా ఉండటం..

**రైతుకొచ్చే వాటా స్వల్పం:** వినియోగదారుడు చెల్లించే దానిలో రైతులకు వచ్చేది చాలా తక్కువగాఉంటుంది. సింహభాగం దళారులకే వెళుతోంది.

**దీనికి కారణాలు:** రైతు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం. రైతు మార్కెట్లు లేకపోవడం.మార్కెట్ యార్డుల్లో నిల్వ సదుపాయాలు లేకపోవడం. సరైన సారథ్యం, అవగాహన లేమితో సహకార సంఘాలు విఫలమ య్యాయి.

**సూచనలు:** ఉత్పత్తి ఖర్చు తగ్గించి, ఉత్పాదకతను పెంచాలి. పెట్టుబడులు తగ్గించాలి. వ్యవసాయం సుస్థిరంగా, ఆచరణీయంగా, అనుకూలంగా ఉండాలి. ఈ దశలో పరిశోధనలు ఎక్కువగా జరగాలి.రైతుల్లో సమగ్ర సస్యరక్షణ (ఐ.పి.ఎం.) సమగ్ర పోషక యాజమాన్యంలో (ఐ.ఎన్.ఎం.) అవగాహన కల్పించేందుకు పెద్దపీట వేయాలి. పోలియో నిర్మూలనలో చేస్తున్నట్లుగా ప్రభుత్వం తీవ్రస్థాయిలో దీనిపై ప్రచారం చేయాలి.రైతులకు అవసరమయ్యే విషయాలపైన ప్రభుత్వం విస్తృత ప్రచారం చేపట్టి వారు ఆచరించేలా ఒప్పించాలి.పరిశోధన సంస్థల్లో శాస్త్రవేత్తలు తమ ఇష్టానుసారంగా కాకుండా స్థానిక సమస్యల ప్రాతిపదికన పరిశోధనలు నిర్వహించాలి. ప్రభుత్వం యూరియా పైన రాయితీ తగ్గించాలి. లేదంటే దాని వాడకం.
విపరీతంగా పెరిగి వాతావరణ, పర్యావరణ సమస్యలు తలెత్తుతాయి. లి హానికర పురుగుమందులపైన ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. అధిక పన్నులు విధించి వీటి ఉత్పత్తి తగ్గేవిధంగా కట్టడి చేయాలి. అత్యవసర పరిస్థితుల్లోనే రైతులు వీటిని వాడేలా చూడాలి. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో చదువులు కేవలం పట్టాల కోసమే కాకుండా స్వల్పకాలిక స్వయం ఉపాధి పరిశ్రమలు నిర్వహించుకునేందుకు వీలుగా విద్యాప్రణాళిక ఉండాలి.
వ్యవసాయంలో సుస్థిర సాంకేతిక పరిజ్ఞానం తెలిసేవిధంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రస్తుత పరిస్థి తుల్లో ఇది చాలా ముఖ్యం. ఉదాహరణకు వరిసాగు తీసుకుంటే రైతులు ఎకరాకు 25-30 కిలోల విత్తనంతో పెంచిన నారు వాడుతున్నారు.

# పట్టుపురుగులలో సోకే సున్నపుకట్టు రోగం ఎలా వస్తుంది..!



వర్షాకాలం, చలికాలాల్లో పట్టుపురుగుల పెంపకంలో సున్నపుకట్టు రోగం ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తుంది. ఈ సంవత్సరం కొన్ని ప్రాంతాలలో మంచి వర్షాలు కురిసి, గాలిలో తేమ పెరిగినందున ఈ రోగం పట్టు పురుగులకు ఎక్కువగా సోకేందుకు ఆస్కారముంది. అందువల్ల వర్షాకాలం, చలికాలంలో పురుగులు ఈ రోగ బారిన పడకుండ అవగాహన కల్గి, తగిన ముందు జాగ్రత్త.

**చర్యలు పాటించాలి :** సున్నంకట్టు రోగం ఎలా సోకుతుంది? పట్టు పురుగులకు సున్నంకట్టు రోగం బావిరియా బాసియానా అనే శిలీంద్రం వల్ల సోకుతుంది. ఇది అంటువ్యాధి. రోగగ్రస్త పురుగులు ఆరోగ్యవంతమైన పురుగుల దేహానికి తగిలినా అంటుకున్నా ఈ రోగం సోకుతుంది. ఈ రోగం పట్టుపురుగు లకే కాక మల్బరీ, ఇతర తోటల్లోని కీటకాలకూ సోకుతుంది. రోగ లక్షణాలు: ఈ రోగం సోకిన పట్టుపురుగులు మొదట మెత్తబడి చనిపోతాయి. చనిపోయిన పురుగులు దేహం నెమ్మదిగా గట్టిపడి, దేహం నుంచి శిలీంద్రజాలం బయటికి చొచ్చుకొని వచ్చి దేహమంతా తెల్లనిసుద్దముక్కవలె మారుతుంది. పురుగులు మొదట గోధుమరంగుతో గృహ పట్టు కూడిన పింక్ రంగులోకి మారుతాయి. ఈ రంగు ఒకరకమైన బ్యాక్టీరియా (సెర్రిషియా మార్సిసెన్స్) వల్ల వస్తుంది. తరువాత క్రమంగా కొన్ని వల్ల శిలీంద్రజాలం దేహమంతా కప్పి వెలువ ఆ. ఈ తెల్లని సుద్దముక్కవలె మారుతుంది.
రోగవ్యాప్తి: రోగ వ్యాప్తికి మూలాధారం రోగగ్రస్త పురుగులు, ఇతర కీటకాలైన ఆకు చుట్టు పురుగు ఎర్రగొం గళి పురుగులు మొదలైనవి. ఈ రోగ గ్రస్త పురుగులపై ఉన్న అసంఖ్యాక జాగ్రత్త శిలీంద్ర కొనిడియాలు తేలికగా , గాలి ద్వారా వ్యాప్తి చెందుతాయి. కొన్నిసార్లు పల్లెలోని రైతుల గృహాల్లోకి కూడా ఇవి వ్యాపిస్తుంటాయి. పురుగుల 5వ దశలో (ఆఖరి బ్యాక్తి దశలో) ఈ రోగం సోకితే, చనిపో సెన్స్) ఒక పురుగు దేహం నుంచి కొన్ని కోట్ల శిలీంద్ర కొనిడియాలు వెలువడుతాయి. ప్రతి ఒక కొనిడియారోగాన్ని కలిగించే సామ ర్థ్యాన్ని కలిగి ఉంటుంది.ఇతర కీటకాలనుంచి ఈ రోగం సోకకుండా పట్టుపురుగులను కాపాడాలి. దీనికోసం మల్బరీ, ఇతర తోటలోని కీటకాలను నివారించాలి. పట్టుపురుగుల పడకల నుంచి రోగగ్రస్థ పురుగులు చనిపోయి గట్టి ఏర్ప పడకముందే వాటిని తీసివేసి,వాటిపై శిలీంద్ర నాశక పొడులను చల్లి తరువాత కాల్చివేయాలి. రోగ గ్రస్థ పురుగులను బయట పడవేయాలి. మిశ్రమం తయారీ: 2 శాతం కాప్టాన్ సున్నపు పొడి , 2 పాళ్ళ కాప్టాన్ పొడిని 98 పాళ్ళ సున్నపు పొడినందు (20 గ్రా. కాప్టాను 980 గ్రా. సున్నపుపొ డిలో కలిపితే ఒక కిలో మిశ్రమం తయారవుతుంది) బాగా కలపాలి. 2 శాతం డైథేన్ ఎం-45 కెవొలిన్ మిశ్రమం: 2 పాళ్ళ డైథేన్ ఎం-45 పొడిని 98 పాళ్ళ కెవొలిన్ (20గ్రా. డైథేన్ ఎం-45ను 980 గ్రా. కెవొలిన్ పొడితో కలిపితే ఒక కిలో మిశ్రమం తయారవుతుంది) పొడి తో కలపాలి.

# ఆరుతడి.. సిరుల దిగుబడి

జొన్న, మక్కజొన్నకు దక్కుతున్న మద్దతు ధర
వరికన్నా ఆరుతడి పంటలే మేలంటున్న రైతులు
ఆశాజనకంగా దిగుబడులు
పంటల సాగులో ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు
జొన్నకు రూ.5 వేలపైనే మద్దతు ధర

**యాసంగిలో ఆరుతడి పంటలు పండించిన రైతులకు సిరుల వర్షం కురుస్తున్నది. అన్నదాతలు తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలను ఆర్జిస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడం.. చెరువులు, కుంటలు, కాలువల్లో పుష్కలంగా నీరుండడంతో యాసంగిలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గత సీజన్ కన్నా 43 వేల ఎకరాల్లో పంటలు అధికంగా సాగయ్యాయి. ఇందులో ఆరుతడి పంటలైన మక్కజొన జొన్న, శనగ పంటల సాగు విస్తీర్ణం గత ఏడాదితో పోలిస్తే భారీగానే పెరిగింది. ప్రభుత్వం రైతులను ప్రతి వానకాలం, యాసంగి సీజన్లలో మొత్తానికి మొత్తం వరి పంటనే వేయకుండా ఇతరత్రా వాణిజ్య, ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయాధికారుల ద్వారా అవగాహన కల్పిస్తున్నది. అయితే కొంతమంది రైతులు వ్యవసాయాధికారుల సూచనలను పట్టించుకోకపోగా కొందరు రైతులు మాత్రం ఇతర పంటలు వేసి లాభాలను ఆర్జించారు. దీంట్లో భాగంగానే ఈ సంవత్సరం యాసంగి పంటలో జొన్న, మక్కజొన్న వేసిన రైతులు వరి పంటకు మించి లాభాలు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.**

**జొన్నకు రూ.5వేల మద్దతు ధర**
ధర్పల్లి మండలంలోని మైలారం, సల్లగరిగె గ్రామాల్లోని రైతులు సుమారు 200 ఎకరాల మేర జొన్న పంట వేశారు. రైతులు ప్రధానంగా జొన్న విత్తనాలు అందించిన కంపెనీతోనే బైబ్యాక్ ఒప్పందం చేసుకున్నారు. దిగుబడి సైతం ఎకరాకు సుమారు 30 క్వింటాళ్లకు రావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
మద్దతు ధర సైతం క్వింటా లుకు రూ.5వేలకు పైనే మద్దతు ధర చెల్లించి విత్తన కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. ఈ లెక్కన వరి పంటతో పోలిస్తే ఎంతో మేలని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మక్కజొన్నకు రూ.2,200 మద్దతు ధర**
ఈ యాసంగి పంటలో వరికి బదులు మక్కజొన్న పంటలు వేసిన రైతులు సైతం అధిక లాభాలను ఆర్జించారు. మండలంలో సుమారు 350 ఎకరాల మేర మక్కజొన్న పంటను వేయగా ప్రభుత్వం ప్రకటించిన రూ.1960ల మద్దతు ధర కన్నా ఎక్కువగానే వెచ్చించి ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. ఎకరానికి 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.
మక్కజొన్నకు మొదట రూ.2,100 నుంచి రూ.2,200 వరకు కూడా క్వింటాలుకు మద్దతు ధరను చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారు. దీంతో వరికి బదులు మక్కజొన్న పంట వేసినందుకు దిగుబడి బాగా వచ్చి మద్దతు ధర సైతం బాగా రావడంతో ఖర్చులు పోను నాలుగు రాళ్లు మిగిలాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

**ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు**
ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ఈ యాసంగిలో ధర్పల్లి మండలంలో 350 ఎకరాల్లో మక్కజొన్న, 200 ఎకరాల్లో జొన్న పంటను రైతులు సాగు చేశారు. అయితే పంట దిగుబడి సైతం బాగా వచ్చి పంటకు ఆశించిన దాని కన్నా ఎక్కువగానే మార్కెట్‌లో మద్దతు ధర లభించడంతో రైతులకు అధిక లాభాలు వచ్చి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా రైతులు వరి పంటపైనే ఆధారపడకుండా ఆరుతడి, వాణిజ్య పంటలు వేసి అధిక లాభాలు గడించవచ్చని మక్కజొన్న, జొన్న వేసిన రైతులు నిరూపించారు.

**జొన్న పంటతో అధిక లాభాలు**
యాసంగిలో నీటి ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశంతో వరికి ప్రత్యామ్నాయంగా జొన్న పంటను వేశాను. ఎకరం 12 గుంటల భూమిలో జిల్లా కేంద్రానికి చెందిన ప్రైవేట్ కంపెనీతో బైబ్యాక్ ఒప్పందం కింద విత్తనాలు కొనుగోలు చేసి పంట వేశాను. మొత్తంగా 38.40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటాలుకు రూ.5 వేల పైచిలుకు చెల్లించి కంపెనీ ప్రతినిధులు పంటను కొనుగోలు చేశారు. దీంతో ఈ సంవత్సరం జొన్న పంటను వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇదే విషయాన్ని ఇతర రైతులకు సైతం తెలియజేస్తున్నాను.

**ఈ సారి దిగుబడి బాగానే వచ్చింది**
ఈ యాసంగిలో మక్కజొన్నపంటను వేసినందుకు దిగుబడి బాగానే వచ్చింది. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం ఖర్చులు పోను నాలుగు పైసల్ చూడగలుగుతున్నాం. క్వింటాలుకు రూ.2,060 చెల్లించి కొనుగోలు చేశారు. మా కన్నా ముందు ఇతరులకు రూ.2,200/-లకు క్వింటాలుకు చెల్లించారు. అయితే ఈ సంవత్సరం మక్కజొన్న వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. దిగుబడులు, లాభాలు బాగానే వచ్చాయి.



## మనిషి కంటే ముందే అంతరిక్షానికి వెళ్లిన జంతువులు.! ఈగలు మొదటి వెళ్లిన జీవులు.!

**అమెరికా:** అంతరిక్ష రంగంలో నూతన విజయాలు సాధించినప్పుడల్లా మనం శాస్త్రవేత్తల కృషిని మెచ్చుకుంటాం. అయితే పలు జంతువులు కూడా ఈ విజయంలో భాగస్వామ్యమయ్యాయనే సంగతిని మరచిపోతుంటాం. మనుషులు అంతరిక్షంలోకి వెళ్లకముందు వివిధ రకాల జంతువులను అక్కడికి పంపించారు. ఆ తర్వాతే మనుషులను అక్కడికి సురక్షితంగా పంపించవచ్చని శాస్త్రవేత్తలు గ్రహించారు. అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి జీవులు.. ఈగలు, వీటిని 1947లో అమెరికా శాస్త్రవేత్తలు పంపారు. ఆనాడు శాస్త్రవేత్తలు.. వ్యోమగాములపై ??ఖగోళ రేడియేషన్ ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకోవాలనుకున్నారు. %ఎ%-2 బాలిస్టిక్ క్షిపణిని ఉపయోగించి, 109 కిలోమీటర్ల ఎత్తుకు ఈగలను అంతరిక్షంలోకి పంపారు. పారాచూట్ ద్వారా వాటిని న్యూ మెక్సికోలో దింపారు. క్యాప్సూల్స్ తెరిచినప్పుడు ఈగలు సజీవంగా కనిపించాయి.

అంతరిక్షంలోకి పంపబడిన జంతువులలో కోతుల జాతులు ఉన్నాయి. వీటిలో రీసస్ మకాక్స్, పిగ్-టెయిల్డ్ కోతులు, స్క్విరెల్-టెయిల్డ్ కోతులు, చింపాంజీలు కూడా ఉన్నాయి. ఆల్బర్ట్-%××% అనే పేరుగల రీసస్ మకాక్ 1949లో 134 కిలోమీటర్ల వరకూ చేరుకుంది. అయితే అది తిరిగి వస్తుండగా మృతి చెందింది. దీని తరువాత 1961 లో కోతి జాతికి చెందిన హామ్ అనే చింపాంజీని నాసా అంతరిక్షంలోకి పంపింది, అది సురక్షితంగా తిరిగి వచ్చింది. మానవులపై అంతరిక్ష వాతావరణం ప్రభావాన్ని తెలుసుకునేందుకు ఎలుకలను అంతరిక్షంలోకి పంపారు. 1950లో 137 కిలోమీటర్ల వరకు అంతరిక్షంలోకి తొలి ఎలుకను పంపారు. అయితే అది పారాచూట్ ఫెయిల్యూర్‌తో మృతి చెందింది. సోవియట్ యూనియన్ అధిక సంఖ్యలో కుక్కలను అంతరిక్షంలోకి పంపింది. వాటిలో అత్యంత ప్రసిద్ధమైంది 1957లో లైకా అనే శునకం.

## యుద్ధంతో రాసిన ప్రేమకథ.. పెళ్లి నుంచి నేరుగా దేశం కోసం..



ఇజ్రాయెల్: ఈ యుద్ధంలో మరణించిన ఇజ్రాయెల్‌ల సంఖ్య 1,000 దాటిందని, 2,400 మందికి పైగా గాయపడ్డారని తెలిసింది. కనీసం 150 మందిని హమాస్ కిడ్నాప్ చేసినట్లు సమాచారం. గాజా స్ట్రిప్‌లో ఇజ్రాయెల్ హమాస్‌పై ప్రతీకార దాడులను ప్రారంభించడంతో, హమాస్ బందీలను చంపేస్తానని బెదిరించింది.

హమాస్ దాడి తర్వాత ఇజ్రాయెల్‌లో అత్యవసర యుద్ధ పరిస్థితి తలెత్తింది. దీంతో ఇజ్రాయెల్ హడావిడిగా తన సైన్యాన్ని పిలిచింది. హమాస్‌పై యుద్ధం చేసేందుకు ఇజ్రాయెల్ అదనంగా 3 లక్షల రిజర్వు సైనికులను మళ్లీ సైన్యంలోకి రమ్మని ఆదేశించింది. ఈ సమయంలో, ఇద్దరు సైనికులు తమ యూనిట్‌లకు తిరిగి వెళ్లడానికి ముందు ప్రేమ వివాహం చేసుకున్నారు. గత శనివారం హమాస్ చేసిన ఆకస్మిక దాడి మొత్తం ఇజ్రాయెల్‌ను దిగ్భ్రాంతికి గురి చేసింది. అయితే, ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవడానికి ఇజ్రాయెల్ చేసిన నిరంతర బాంబు దాడుల కారణంగా, 2 మిలియన్ల జనాభా ఉన్న గాజా భవనాల సముదాయం ఇప్పుడు స్మశానవాటికగా మారడం ప్రారంభించింది. ఎక్కడ చూసినా శవల దిబ్బలు, కూలిల భవన శిథిలాలు, ధ్వంసమైన వాహనాలు, ఆస్తులతో పాటు మొత్తమంతా ఆకాశం ఎత్తుకు కమ్మేసిన పొగలు మాత్రమే కనిపిస్తున్నాయి.

హమాస్ దాడి తర్వాత యుద్ధం తప్పదని తెలిసిన వెంటనే.. ఇజ్రాయెల్ తన సైన్యాన్ని హుటాహుటినా వెనక్కి రావాలని పిలిచింది. అందులో సెలవులో ఉన్న సైనికులు కూడా తిరిగి రావాలని ఆదేశించారు. %ఖతీఱ వీఱత్‌ఓవతీ , జుశ్రీఱఅశీతీ‾శీంవటఱఅ% అనే ఇద్దరినీ కూడా విధులకు హాజరుకావాలని పిలిచిన వేలాది మంది ఇజ్రాయెలీ మిలిటరీ రిజర్విస్ట్‌లలో ఉన్నారు. వారు తమ సంబంధిత యూనిట్లకు వెళ్లే ముందు ఆదివారం రాత్రి పెద్ద నిర్ణయం తీసుకున్నారు. పోస్టింగ్‌కి వెళ్లేలోపు ఇంటికి చేరుకుని రాత్రికి రాత్రే పెళ్లి చేసుకున్నారు ఆ ఇద్దరూ. 300,000 మంది రిజర్విస్ట్‌లను విధుల కోసం మోహరించినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియల్ హగారి సోమవారం తెలిపారు. %×ఙఖీ% ఇంత త్వరగా చాలా మంది రిజర్విస్ట్‌లను సమీకరించలేదు %--% 48 గంటల్లో 300,000 రిజర్విస్ట్‌లు విధుల్లో చేరినట్టుగా హగారి చెప్పారు. వివాహానికి హాజరైన రబ్బీ డేవిడ్ స్టేవ్ మాట్లాడుతూ, "యుద్ధానికి వెళ్లే ముందు ఒక జంట వివాహం చేసుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ వివాహం ఈ జంట అనుబంధాన్ని వారి ప్రేమకున్న బలానికి నిదర్శనం అన్నారు. వారు పోరాడుతున్న దేశం, ఇల్లు క్షేమంగా ఉండాలని కోరుకున్నారు. వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు ఇంత సింపుల్‌గా పెళ్లి చేసుకున్నప్పటికీ వారిద్దరూ యుద్ధం నుండి క్షేమంగా తిరిగి వచ్చాక గ్రాండ్‌గా జరుపుకుందామని వారికి వారు ధైర్యం చెప్పుకున్నారు. మంగళవారం అందిన సమాచారం మేరకు.. ఈ యుద్ధంలో మరణించిన ఇజ్రాయెల్‌ల సంఖ్య 1,000 దాటిందని, 2,400 మందికి పైగా గాయపడ్డారని తెలిసింది. కనీసం 150 మందిని హమాస్ కిడ్నాప్ చేసినట్లు సమాచారం. గాజా స్ట్రిప్‌లో ఇజ్రాయెల్ హమాస్‌పై ప్రతీకార దాడులను ప్రారంభించడంతో, హమాస్ బందీలను చంపేస్తానని బెదిరించింది.

## బిల్డింగ్‌ను ఢీకొని 1000 పక్షుల మృతి.. కారణమేంటంటే..? శాస్త్రవేత్తల విశ్లేషణ ఏంటంటే.?

**అమెరికా:** అమెరికాలోని చికాగోలో ఇటీవల ఒక్కరోజులో 1000 పక్షులు మృతి చెందడం సంచలనం కలిగించింది. ఆ పక్షులు శీతాకాలపు వలస కోసం దక్షిణ అమెరికా మైదానాలకు తరలివెళ్లాయి. అక్కడి నుండి ఉత్తర అమెరికాకు తిరిగి వస్తుండగా, చికాగోలోని మెక్‌కార్మిక్ ప్లేస్ సమీపంలో ఒకటిన్నర మైళ్ల వ్యాసార్థంలో పక్షులు చనిపోయి కుప్పలుగా పడిపోయాయి. స్థానికులు ఆ పక్షులను ఆసుపత్రులకు తీసుకెళ్లారు. అమెరికాలోని చికాగోలో ఇటీవల ఒక్కరోజులో 1000 పక్షులు మృతి చెందడం సంచలనం కలిగించింది. ఆ పక్షులు శీతాకాలపు వలస కోసం దక్షిణ అమెరికా మైదానాలకు తరలివెళ్లాయి. అక్కడి నుండి ఉత్తర అమెరికాకు తిరిగి వస్తుండగా, చికాగోలోని మెక్‌కార్మిక్ ప్లేస్ సమీపంలో ఒకటిన్నర మైళ్ల వ్యాసార్థంలో పక్షులు చనిపోయి కుప్పలుగా పడిపోయాయి. స్థానికులు ఆ పక్షులను ఆసుపత్రులకు తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు వాటి మరణానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. పక్షులు ఇలా చనిపోవడానికి కారణం అవి భవనాన్ని ఢీకొని కింద పడిపోవడమేనని నిపుణులు చెబుతున్నారు. భవనం సమీపంలో నేలకొరిగిన పక్షులలో మృతిచెందినవి, గాయపడినవి ఉన్నట్లు గుర్తించారు. దాదాపు 1.5 మిలియన్ పక్షులు ఈ ప్రాంతం నుంచి వలస వెళుతుంటాయి. వీటిలో టేనస్సీ వార్బ్లర్స్, హెర్మిట్ థ్రష్‌లు, అమెరికన్ వుడ్‌కాక్స్, ఇతర రకాల సాంగ్‌బర్డ్‌లు ఉంటాయి. యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్రన్ అంటారియోలో కిటికీలకు తగిలి చనిపోయే పక్షులపై పరిశోధన చేసిన శాస్త్రవేత్తలు కిటికీకి తగిలిన ప్రతి పక్షి చనిపోదని చెప్పారు. పక్షుల మరణాలకు గాలి, వర్షం, పొగమంచు వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు కారణం కావచ్చన్నారు. ప్రతి సంవత్సరం ఒక బిలియన్ పక్షులు గాజు కిటికీలను ఢీకొనడంతో చనిపోతున్నాయని, పక్షులు అద్దంలో తమ ప్రతిబింబాన్ని చూసినప్పుడు, భయపడి కిందపడి చనిపోతాయని పరిశోధన జరిపిన శాస్త్రవేత్తలు తెలిపారు. ఇటువంటి సందర్భాల్లో కొన్ని పక్షులు గాయపడతాయన్నారు. భవనాల లైట్లు స్విచ్ ఆఫ్ చేయడం పక్షుల మరణాలను తగ్గించడానికి ఒక మార్గమని తెలిపారు.

# గాలి నుంచి తాగునీటి తయారీ.. ప్రపంచాన్ని మరిపించిన ఇజ్రాయెల్ టెక్నాలజీ




**ఇజ్రాయెల్:** ప్రపంచంలో అదో అద్భుత దేశం. టెక్నాలజీలో ప్రపంచాన్ని మెప్పించిన దేశం. ఒక్క మాటలో చెప్పాలంటే అదే ఇజ్రాయెల్. వేగంగా పారుతున్న నీటిని ఒడిసి పట్టడం.. పట్టిన నీటిని పొదుపుగా వాడుకోవడం మన స్టైల్.. అదే గాలిలో నుంచి నీటిని.. ఉన్న నీటిని అవసరానికి సరిపడేంత మాత్రమే ఉపయోగించేలా మార్చడం ఆ దేశం స్టైల్. ప్రపంచం అందుకున్న అనేక ఆధునిక సాంకేతికత ఇజ్రాయెల్ నుంచి ఉద్భవించాయి. ప్రపంచం మొత్తం వెర్రితలలు వేస్తున్న ఇజ్రాయెల్‌లో ఇలాంటి ఎన్నో ఆవిష్కరణలు జరిగాయి. ఇజ్రాయెల్ ఐదు ఆసక్తికరమైన సాంకేతికతలను పరిశీలిద్దాం, ఇది ఈ దేశాన్ని ఇతరుల నుండి ప్రత్యేకంగా చేస్తుంది.

పాలస్తీనా ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ హమాస్‌తో యుద్ధం చేస్తోంది ఇజ్రాయెల్. పాలస్తీనా ఉగ్రవాద సంస్థ అయినా లేదా యూదు రాజ్యమైనా.. ఏ ఒక్కటీ వెనక్కి తగ్గడానికి సిద్ధంగా లేవు. ఇజ్రాయెల్, పాలస్తీనా గురించి చర్చ జరుగుతున్నప్పుడు.. ఐరన్ డోమ్ ఖచ్చితంగా ప్రస్తావించబడుతుంది. ఇజ్రాయెల్ భద్రతకు ఐరన్ డోమ్ చాలా ముఖ్యమైనదిగా చెప్పవచ్చు. ఇది ఇజ్రాయెల్ వైమానిక రక్షణ వ్యవస్థ.. ఇది శత్రువుల క్షిపణులను ఆకాశంలోనే కాల్చివేస్తుంది. ఈ దేశం సైనిక ఆధారిత సాంకేతికతకు మాత్రమే కాకుండా ఇతర సాంకేతికతలకు కూడా ప్రసిద్ధి చెందింది. ప్రపంచం ఎప్పటికీ మరచిపోలేని 5 ఇజ్రాయెల్ సాంకేతికతలను ఈ రోజు మేము మీ కోసం తీసుకువచ్చాము.

ఇజ్రాయెల్ జనాభా దాదాపు 97 లక్షలు. విస్తీర్ణం పరంగా కూడా ఈ దేశం చాలా చిన్నది. అయితే తన కఠోర శ్రమతో ప్రపంచంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. నేడు ఇది ప్రపంచంలోని సురక్షితమైన దేశాలలో ఒకటిగా పేరు తెచ్చుకుంది. అయితే, హమాస్ దాడి తర్వాత ఇజ్రాయెల్‌కు ఇది కష్టకాలంగా చెప్పవచ్చు. ఈ సమయంలో ఇజ్రాయెల్ ప్రపంచ దేశాలకు తమ టెక్నాలజీని పంచింది. అందరికి తాము ఆవిష్కరించిన టెక్నాలజీని ఇచ్చింది. ఇజ్రాయెల్ ప్రపంచ దేశాలకు వచ్చిన 5 ఆసక్తికరమైన సాంకేతికతల గురించి ఇక్కడ చూద్దాం.

వాటర్జెన్: గాలి నుండి నీరు..చాలా దేశాలకు స్వచ్ఛమైన తాగునీరు పెద్ద సమస్య. ముఖ్యంగా ఆఫ్రికన్ దేశాల్లో ప్రజలు స్వచ్ఛమైన నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడంలో ఇజ్రాయిల్‌కు చెందిన వాటర్‌జెన్ కంపెనీ సహాయం చేసింది. %ూతీఎవష్ట్ర ఖశీష్ట్రుజఱ% ఈ కంపెనీ వ్యవస్థాపకుడు, అతను స్వచ్ఛమైన నీటిని తయారు చేయడానికి ఒక యంత్రాన్ని కనుగొన్నాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. వాటర్‌జెన్ యంత్రం గాలి నుండి నీటిని తయారు చేస్తుంది. వాటర్‌జెన్ జనరేటర్లు నీటిలో ఉండే తేమను చల్లబరుస్తాయి. ఈ యంత్రం ఒక యూనిట్ విద్యుత్‌తో నాలుగు లీటర్ల స్వచ్ఛమైన తాగునీటిని సిద్ధం చేయగలదు.

తక్కువ నీటిలో సాగు

ఇజ్రాయెల్ ఒక మధ్య-ప్రాచ్య దేశం, కాబట్టి ఇది ఎడారి ప్రాంతం కూడా.. నీటి కొరత తీవ్రంగా ఉన్నందున అటువంటి ప్రాంతంలో వ్యవసాయం చేయడం చాలా కష్టమైన పని. అలా అని వ్యవసాయాన్ని ఇజ్రాయెల్ వదులుకోలేదు. ఈ సమస్యకు పరిష్కారాన్ని కనుగొంది. 1965లో ఈ దేశం మైక్రో ఇరిగేషన్ సిస్టమ్ నెటాఫిమ్‌ను ప్రపంచానికి అందించింది.

సాగు కోసం నీటి చుక్కల వ్యవస్థను ప్రారంభించారు. పైపులకు రంధ్రాలు చేసి పంటకు చుక్కల నీటిని అందించారు. దీని వల్ల తక్కువ నీటితో కూడా మంచి వ్యవసాయం చేయవచ్చన్నారు. 1967లో %చీమ్ఝటఱఎ% అంటే నీటి చుక్క అని అర్థం. నేడు భారతదేశంతో సహా అనేక దేశాలు ఈ ఇజ్రాయెల్ సాంకేతికతను ఉపయోగిస్తున్నాయి.

పిల్‌క్యామ్: కెమెరాను మింగడం

ఇజ్రాయెల్‌కు చెందిన శాస్త్రవేత్త గాబ్రియల్‌కు కడుపులో కొంత సమస్య ఉండింది. తన అనుభవంతో స్ఫూర్తి పొంది.. మింగడానికి కెమెరాను రూపొందించాడు. ఇప్పుడు పిల్‌క్యామ్ అంటువ్యాధులు.. పేగు సమస్యలు, జీర్ణవ్యవస్థలో సమస్యలు మొదలైన వాటి కోసం ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించబడుతుంది. ఈ కెమెరా శరీరం లోపల ఉన్న పూర్తి వివరాలను బయటికి అందిస్తుంది.

అనేది వ్యాధులను గుర్తించే రోగనిర్ధారణ సాధనం. ఇది యూరోపియన్ కమిషన్ నుంచి 2018 ఇన్నోవేషన్ అవార్డును కూడా అందుకుంది. ఇది రోగి వాసన నుంచి అతను ఏ వ్యాధితో బాధపడుతున్నాడో కనుగొంటుంది. ఇది చాలా సులభమైన సాంకేతికత.. దీనిని స్మార్ట్‌ఫోన్‌తో కనెక్ట్ చేయడం ద్వారా కూడా ఉపయోగించవచ్చు.

ఫైర్‌వాల్: మాల్వేర్ నుండి రక్షణ

ప్రస్తుతం సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మాల్వేర్ నుంచి కంప్యూటర్ సిస్టమ్‌లను రక్షించడానికి ఉపయోగించే ఫైర్‌వాల్ కూడా ఇజ్రాయెల్ సహకారంతో తయారు చేసిందే.. ఇజ్రాయెల్ ఆధారిత చెక్ పాయింట్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ మొదటిసారిగా 1993లో వాణిజ్య ఉపయోగం కోసం ఫైర్‌వాల్‌ను అభివృద్ధి చేసింది. నేడు మాల్వేర్ దాడుల నుంచి తమను తాము రక్షించుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఫైర్‌వాల్‌లపై ఆధారపడుతున్నారు.

# పఠాన్‌కోట్ ఉగ్రదాడి సూత్రధారి షాహిద్ లతీఫ్ హతం.. పాక్‌లో కాల్చిచంపిన గుర్తుతెలియని వ్యక్తులు




**అమెరికా:** పఠాన్‌కోట్ దాడి సూత్రధారి, భారతదేశానికి చెందిన మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ షాహిద్ లతీఫ్ పాకిస్తాన్‌లో హత్యకు గురయ్యాడు. 2016లో పంజాబ్‌లోని పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై ఉగ్రదాడి జరిగింది. జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ఈ దాడికి పాల్పడింది. ఈ దాడిలో భారత సైన్యానికి చెందిన ఏడుగురు జవాన్లు వీరమరణం పొందారు. ఈ దాడికి లతీఫ్ ప్రధాన సూత్రధారి అని ఎన్ఐఏ విచారణలో తేలింది. పాకిస్తాన్‌లో నక్కిన టాప్ టెర్రరిస్టులు ఒక్కొక్కరు ఆకస్మాత్తుగా ఖతం అవుతున్నారు . పంజాబ్ లోని పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై దాడిలో మాస్టర్‌మైండ్‌గా ఉన్న భారత్ మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది షాహిద్ లతీఫ్ హత్యకు గురయ్యాడు. పాకిస్థాన్‌లోని సియాల్‌కోట్‌లో గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపేశారు.

పఠాన్‌కోట్ దాడి సూత్రధారి, భారతదేశానికి చెందిన మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ షాహిద్ లతీఫ్ పాకిస్తాన్‌లో హత్యకు గురయ్యాడు. 2016లో పంజాబ్‌లోని పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై ఉగ్రదాడి జరిగింది. జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ఈ దాడికి పాల్పడింది. ఈ దాడిలో భారత సైన్యానికి చెందిన ఏడుగురు జవాన్లు వీరమరణం పొందారు. ఈ దాడికి లతీఫ్ ప్రధాన సూత్రధారి అని ఎన్ఐఏ విచారణలో తేలింది. పాకిస్థాన్‌లోని ఒక మసీదులో గుర్తు తెలియని దుండగులు అతన్ని కాల్చి చంపారు. అతను పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లోని సియాల్‌కోట్ నగరంలో హత్యకు గురయ్యాడు.

పఠాన్‌కోట్‌లో ఉగ్రదాడికి ప్లానర్..

పఠాన్‌కోట్ ఉగ్రదాడిని పాకిస్థాన్‌లో ప్లాన్ చేసి అమలు చేసినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. జైషే మహ్మద్ అనే ఉగ్రవాద సంస్థ దాడి చేసేందుకు నలుగురు ఆత్మాహుతి బాంబర్లకు శిక్షణ ఇచ్చి పంపింది. దాడి చేసేందుకు భారత భూభాగంలోకి చొరబడిన ఉగ్రవాదుల సూత్రధారులు, హ్యాండ్లర్లు పాకిస్థాన్‌లోనే ఉన్నారని ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది.

నిషేధిత ఉగ్రసంస్థ జైషే మహమ్మద్‌లో సభ్యుడైన 41 ఏండ్ల లతీఫ్.. 2016, జనవరి 2న జరిగిన పఠాన్‌కోట్ దాడికి వ్యూహరచన చేశాడు. దానిని అమలు చేయడానికి సియాల్‌కోట్ నుంచి నలుగురు ఉగ్రవాదులను పంపించాడు. 1994, నవంబర్‌లో చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టం (%ఖూూూా%) కింద లతీఫ్‌ను పోలీసులు భారత్‌లో అరెస్టు చేశారు. 2010లో జైలు నుంచి విడుదలైన అతడు.. వాఘా సరిహద్దుల మీదుగా పాకిస్థాన్‌కు పరారయ్యాడు.

మోస్ట్‌వాంటెడ్ టెర్రరిస్టుగా..

పాకిస్తాన్‌కు వెళ్లిన తరువాత జైషే మహమ్మద్‌లో చేరిన లతీఫ్ భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను నిర్వహిస్తున్నాడు. 1999లో జరిగిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం హైజాక్‌లో అతడు నిందితుడిగా ఉన్నాడు. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (%చీ×ూ%) అతడిని మోస్ట్‌వాంటెడ్ టెర్రరిస్టుగా ప్రకటించింది.. పఠాన్‌కోట్ ఉగ్రదాడిని పాకిస్థాన్‌లో ప్లాన్ చేసి అమలు చేసినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. జైషే మహ్మద్ అనే ఉగ్రవాద సంస్థ దాడి చేసేందుకు నలుగురు ఆత్మాహుతి బాంబర్లకు శిక్షణ ఇచ్చి పంపింది. దాడి చేసేందుకు భారత భూభాగంలోకి చొరబడిన ఉగ్రవాదుల సూత్రధారులు, హ్యాండ్లర్లు పాకిస్థాన్‌లోనే ఉన్నారని ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది.

47 ఏళ్ల షాహిద్ లతీఫ్ పాకిస్థాన్‌లోని గుజ్రాన్‌వాలాలోని అమీనాబాద్ పట్టణంలోని మోర్ గ్రామంలో నివాసి. షాహిద్ లతీఫ్‌ను జైషే లాంచింగ్ కమాండర్‌గా పిలుస్తారు. నలుగురు జైషే మహ్మద్ ఉగ్రవాదులను పఠాన్‌కోట్‌కు పంపాడు.

షాహిద్ 11 ఏళ్ల పాటు భారత జైల్లో..

షాహిద్ లతీఫ్ 1993లో ఉగ్రవాద ఆరోపణలపై భారతదేశంలో అరెస్టయ్యాడు. అతనిపై విచారణ జరిపి జైలుకు పంపారు. షాహిద్ లతీఫ్ దాదాపు 11 ఏళ్ల పాటు భారతీయ జైలులో బంధిగా ఉన్నాడు. భారత్‌లో శిక్షాకాలం పూర్తయిన తర్వాత 2010లో పాకిస్థాన్‌కు పంపబడ్డాడు. భారత్ నుంచి బహిష్కరణకు గురైన షాహిద్ లతీఫ్ తిరిగి పాకిస్థాన్‌లోని జిహాదీ ఫ్యాక్టరీకి వెళ్లి పఠాన్‌కోట్ ఉగ్రదాడిలో కీలక పాత్ర పోషించాడని %చీ×ూ% దర్యాప్తులో తేలింది.

# ఇజ్రాయెల్‌పై హమాస్ అంత ఈజీగా ఎలా ఎటాక్ చేసింది..? ఇజ్రాయెల్ చెప్తుందంటే..

**ఇజ్రాయెల్:** ఇజ్రాయెల్‌పై పాలస్తీనా హమాస్ తీవ్రవాదులు జరిపిన దాడుల్లో ఒక్క మ్యూజిక్ ఫెస్టివల్ ప్రాంగణంలోనే ఇప్పటి వరకు 260 మృతదేహాలను గుర్తించారు. మొత్తం 700 మంది ఇజ్రాయెలీలు చనిపోయారు. ఉగ్రవాద దాడులను ఎదుర్కోవడం ఇజ్రాయెల్‌కు కొత్తేమీ కాదు. అయితే శనివారం జరిగిన మారణహోమం ఆ దేశం ఊహించని పరిణామం. దీనికి ప్రధాన కారణం.. ఇజ్రాయెల్ సైన్యంలో సన్నద్ధత లోపించడమే. ఇజ్రాయెల్‌పై పాలస్తీనా హమాస్ తీవ్రవాదులు జరిపిన దాడుల్లో ఒక్క మ్యూజిక్ ఫెస్టివల్ ప్రాంగణంలోనే ఇప్పటి వరకు 260 మృతదేహాలను గుర్తించారు. మొత్తం 700 మంది ఇజ్రాయెలీలు చనిపోయారు. ఉగ్రవాద దాడులను ఎదుర్కోవడం ఇజ్రాయెల్‌కు కొత్తేమీ కాదు. అయితే శనివారం జరిగిన మారణహోమం ఆ దేశం ఊహించని పరిణామం. దీనికి ప్రధాన కారణం.. ఇజ్రాయెల్ సైన్యంలో సన్నద్ధత లోపించడమే. 2006లో జరిగిన లెబనాన్ ఘర్షణల సమయంలో హెజ్‌బొల్లా.. ఇజ్రాయెల్‌పై వేల రాకెట్లతో విరుచుకుపడింది. అనేకమంది పౌరులు ఇందులో ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటివాటిని తిప్పికొట్టడానికి స్వీయ గగనతల రక్షణ వ్యవస్థ ఐరన్ డోమ్‌ను ఇజ్రాయోలః 2011లో వినియోగంలోకి తెచ్చింది. ఐరన్ డోమ్ అనేది ప్రపంచంలోనే అత్యుత్తమ గగనతల రక్షణ వ్యవస్థల్లో ఒకటి. ఇజ్రాయెల్‌కు చెందిన రఫేల్ సంస్థ దీన్ని అభివృద్ధి చేసింది. దీనికి అమెరికా తోడ్పాటు అందించింది. ప్రస్తుతం దుర్భేద్యమనుకున్న ఐరన్ డోమ్‌లో లోపాలు తాజాగా బయటపడ్డాయి. ఈ కంచె వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇజ్రాయెల్ గోప్యంగా ఉంచుతోంది. హెజ్‌బొల్లా, ఇరాన్‌తో పోలిస్తే హమాస్ నుంచి పెద్దగా ముప్పు ఉండబోదన్న భరోసాలో ఇజ్రాయెల్ ఉండిపోయింది. ఈ నేపథ్యంలో పటిష్ఠమైన కంచె నిర్మించినప్పటికీ దాని వెంబడి సరిపడా బలగాలను మోహరించలేదు. ఈ కంచెను ధ్వంసం చేసుకొని.. భారీ స్థాయిలో హమాస్ మిలిటెంట్లు దాడులకు దిగే సాహసం చేస్తారని ఊహించలేదు. తీవ్రవాదులు తక్కువ సంఖ్యలో



## ఎడిటోరియల్

# కృత్రిమ మేధతో కష్టకాలం!

%'ఉద్యోగం పురుష లక్షణం' అన్నది ఒకప్పటి పెద్దల మాట. మగవాడు ఏదో ఒక ఉద్యోగం చేయాలన్నది అప్పటి పెద్దల భావన. కాస్తో కూస్తో చదువుకొన్నవాడు ఉద్యోగం కోసం వెంపర్లాడకుండా వ్యవసాయం లేదా కుల వృత్తో చేసుకునేవాడు. అదే ఇంటర్ లేదా డిగ్రీ దాకా చదువుకొన్నవాడయితే ఏ టీచరుగానో లేదా ప్రభుత్వ కార్యాలయాల్లో క్లర్క్ గానో లేదా కాస్త పైస్థాయి ఉద్యోగంలోనో స్థిరపడాలనుకునేవాడు. కార్యాలయాల్లో కాస్త పని ఒత్తిడి ఉన్నా నెల తిరిగే సరికి జీతం కళ్ల చూస్తామనే ధీమా ఉండేది. అలా ఏ ముప్పై ఏళ్లో, అంతకుపైబడి ఒకే శాఖలోనో, కార్యాలయంలోనే పని చేసి రిటైర్ అయ్యేవాళ్లు. ఇలాంటి బలమైన వేతన జీవుల వర్గం సమాజంలో ఉంటూ వచ్చింది.

అయితే ఇప్పుడు ఈ వర్గం క్రమేణా కనురుగయ్యే స్థితి వస్తోంది అని నిపుణులు అంటున్నారు. వీరి స్థానాన్ని ఆటోమేషన్, ఏఐగా పిలుచుకునే కృత్రిమ మేధస్సు ఆక్రమించనుందనేది వారి అంచనా. భారత దేశం ఈ కొత్త దశలోకి ప్రవేశించిందని వారు అభిప్రాయం. మన తల్లిదండ్రులు ఒకే సంస్థలో 30 ఏళ్లు పని చేసిన పాత విధానం అంతరించపోనుంది. భారతీయ మధ్య తరగతి నిర్మాణం, ఉద్యోగ వ్యవస్థ ఇక ఎంతో కాలం మనజాలదు' అని ప్రముఖ మార్కెట్ నిపుణుడు, పోర్టుఫోలియో మేనేజ్‌మెంట్ సేవల సంస్థ మార్సెలస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ వ్యవస్థాపకుడు సౌరభ్ ముఖర్జియా అంటున్నారు. ఆయన మాటల్లో చెప్పాలంటే వైట్‌కాలర్ ఉద్యోగులు చేసే పనుల్లో చాలా వరకు ఇప్పుడు కృత్రిమమేధ చేసేస్తోంది. తమ కోడింగ్‌లో మూడింట ఒక వంతు కృత్రిమ మేధ చేసేస్తోందని ఇప్పటికే గూగుల్ సంస్థ అంటోంది.భారతీయ ఐటి, మీడియా, ఫైనాన్సింగ్ రంగాల్లోనూ ఇదే పరిస్థితి వస్తోంది. టెక్నాలజీ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కారణంగా మధ్యస్థాయి కెరీర్ అవకాశాలు క్రమంగా కనుమరుగయ్యే సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని కూడా ఆయన గుర్తు చేస్తున్నారు. అంటే రాబోయే రోజుల్లో ఉదయం 10.00 గంటలకు ఆఫీసుకు వెళ్లి సాయంత్రం 5 గంటల దాకా ఫ్యాన్ కింద కూర్చొని పని చేసి ఒకటో తేదీ నాటికల్లా ఠంచనుగా జీతం తీసుకుంటూ నిశ్చింతగా జీవితం గడిపేసే వేతన జీవులు ఇకపై క్రమేణా తగ్గిపోతారన్న మాట. కంప్యూటర్లు, కృత్రిమ మేధ వారి పని చేసేస్తాయేమో! అందుకే గత కొన్నేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల ఖాళీలను కూడా భర్తీ చేయడం లేదు.ప్రభుత్వ ఉద్యోగమనేది అందని మానిపండులాగా మారడంతో నిరుద్యోగులు సైతం ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ప్రైవేటు ఉద్యోగాలను వెతుక్కొంటున్నారు. కాని నిరుద్యోగులు లక్షల్లో ఉండడంతో ఆ ఉద్యోగాలు కూడా కొంత మంది అదృష్టవంతులకే దక్కుతున్నాయి. మిగిలిన వారు అటు ఉద్యోగం దొరక్క, ఇటు వేరే పని చేయడం చేతకాక 'రెంటికీ చెడ్డ రేవడి' గా మారిపోతున్నారు. కొందరైతే నిరాశా నిస్పృహలకు లోనై ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. అయితే దీనికి ఎవరినీ నిందించాల్సిన పని లేదు. కాలం తెచ్చిన మార్పు ఇది. అందుకే ప్రభుత్వం సైతం ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఉద్యోగాలను సృష్టించే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మారాలని విద్యావంతులైన నిరుద్యోగులకు సలహా ఇస్తోంది. ఆ దిశగా చర్యలు కూడా తీసుకుంటోంది. ఫలితంగా ఇప్పుడు గత కొన్నేళ్లుగా ప్రభుత్వం చెప్పుకోదగ్గ విజయాలను కూడా సాధించింది. దీన్నే 'జామ్ ట్రినిటీ'గా వ్యవహరిస్తున్నారు.జన్‌ధన్, ఆధార్, మొబైల్ ఈ మూడింటి సహకారంతో కొత్త ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తయారవుతున్నారు. స్టార్టప్‌లు అలాంటి వాటిలో ప్రధానమైనవి. అలాగే ఇంటి వద్దే కూర్చుని వేలాది రూపాయలు ఆర్జించే స్థాయికి చాలా మంది చేరుకుంటున్నారు. ఇప్పుడు తక్కువ ఆదాయ వర్గాల వారికి సైతం బ్యాంకులు, ప్రభుత్వాలు అందించే సబ్సిడీ, రుణ పథకాలకు సంబంధించిన సమాచారం సులువుగా లభించడంతో వాటి సహాయంతో స్వయంగా వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలుగా మారుతున్నారు. ఇదే స్ఫూర్తిని కార్పొరేట్ కెరీర్‌లలోనూ కొనసాగించినట్లయితే లక్షలాది మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తయారవుతారని, దేశం అభివృద్ధికి మరో కొత్త చోదకశక్తిగా మారుతారని నిపుణులు అంటున్నారు.నిలకడైన జీవితం, నెల తిరిగే సరికి జీతం అందుకునే మనస్తత్వం నుంచి భారతీయ సమాజం మారాల్సిన అవసరం ఉందని కూడా వారు సలహా ఇస్తున్నారు. మనది డబ్బుతో అన్నింటినీ అంచనా వేసే సమాజం. మీరు పొందే వేతనంతో మీ సక్సెస్‌ను అంచనా వేస్తుంటారు. ఈ మనస్తత్వం ఇకపై మారాల్సిన అవసరం ఉంది. కేవలం ప్రతినెలా వచ్చే ఆదాయం కాకుండా సంతోషం కోసం కొత్త మార్గాలను అన్వేషించుకోవలసిన అవసరం ఉంది. మన పిల్లలను కేవలం ఉద్యోగాల కోసం ఎదురు చూసే పిల్లలుగా తయారు చేయడం ఇకపై మానుకోవడం మంచిది. ఎందుకంటే, రాబోయే రోజుల్లో ఉద్యోగాలు అనేవి ఉండవేమోనని నిపుణుల అభిప్రాయం. మరి ఆ స్థితికి భారతీయులు మారుతారా! అలాంటి పరిస్థితి ఎన్నేళ్లలో వస్తుంది? ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి.

# దండకారణ్యంలో ఆగని హత్యాకాండ



'హింస ద్వారా హింసను ఎప్పటికీ ఆపలేరు. ప్రేమ ద్వారా మాత్రమే హింసను జయించగలం. ఇది శాశ్వతమైన సత్యం' అని బుద్ధుడు అన్నారు. 'ప్రజలే అసలైన హీరోలు, అయితే వారిని అణచివేస్తే తిరుగుబాటు తప్పదు' అని మావో అన్నారు. ఇద్దరి మాటలూ అహింస, ప్రేమ, శాంతి మార్గమే మానవ మనుగడకు అనుసరణీయమని చెబుతున్నాయి. ఆది వాసీల జల్, జంగల్, జమీన్, ఇజ్జత్‌ల కోసం మావోయిస్టులు చేస్తున్న పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా అత్యంత దారుణంగా అణచివేస్తోంది. 'ఆపరేషన్ కగార్' పేరుతో అది సాగిస్తున్న సైనిక చర్యతో దండకారణ్యం అగ్నిగుండంలా రగులుతోంది. ఎన్‌కౌంటర్లు, వాయుసేన దాడులతో ఈ ప్రాంతాన్ని మరింత రక్తసిక్తం చేస్తోంది.చత్తీస్‌గఢ్‌తో మొదలై మహారాష్ట్ర, ఒడిశా, జార□ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు విస్తరించిన ఈ దుర్మార్గపు యుద్ధం అమాయక ఆదివాసీల జీవితాలను బలిగొంటోంది. సొంత ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి ప్రభుత్వం ఏం సాధిస్తుంది? ఇది కేవలం దూకుడు, ఆత్మరక్షణ శక్తుల మధ్య పోరాటం కాదు. ఇది భారత ప్రభుత్వం తన కార్పొరేట్ అనుకూల విధానాలను రుద్దడానికి సాగిస్తున్న ఏకపక్ష యుద్ధం. ఈ హింసాత్మక వాతావరణంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి శాంతి చర్చలే ఏకైక మార్గమని మావోయిస్టులు చేస్తున్న ప్రకటన వారి చిత్తశుద్ధికి నిదర్శనం. సాయుధ పోరాటం కంటే ఇతర శాంతియుత మార్గాల్లోనూ ప్రజల ప్రయోజనాలను సాధించవచ్చని వారు విశ్వసిస్తున్నారు.


బుద్ధుడు, మావో ఆలోచనా విధానాలను పాటిస్తున్నారు. ఒకవైపు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటిస్తున్నా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం చర్చలకు ముందుగానే మావోయిస్టులు లొంగిపోవాలనే షరతు విధించడం అత్యంత హాస్యాస్పదమైన విషయం. ప్రభుత్వం ముందుగా చర్చలకు వచ్చి మిగిలిన అంశాలను తేల్చాక కదా లొంగిపోవాలనే డిమాండ్ పెట్టేది. ఈ పోరాటంలో భారత ప్రభుత్వం సామాన్య ప్రజలను నేరుగా లక్ష్యంగా చేసుకుంటోందని మావోయిస్టులు అంటున్నారు. పైకి ఇది మావోయిస్టులకు వ్యతిరేకంగా జరుగుతున్నట్టు చిత్రీకరిస్తున్నా 'ఆపరేషన్ కగార్' కారణంగా చనిపోతున్న వారిలో దాదాపు ముప్పావు వంతు మావోయిస్టులు కాని, నిరాయుధులైన పౌరులేనని వారు వాదిస్తున్నారు.మధ్య భారతదేశంలో సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టేందుకే భారత ప్రభుత్వం ఈ యుద్ధాన్ని ప్రారంభించిందని శాంతి చర్చల కమిటీ కూడా తీవ్రంగా ఆరోపిస్తోంది. ఆ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న ఆదివాసీలను తుడిచిపెట్టి, భారతదేశాన్ని ఆదివాసీ- ముక్త దేశంగా మార్చడమే ప్రభుత్వ అసలు లక్ష్యమని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది బలగాలు, వందలాది సైనిక శిబిరాల మధ్య నలిగిపోతున్న ఆదివాసీల జీవితాలు క్షణక్షణం ప్రమాదంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టు పార్టీ తమ దండకారణ్య కమిటీ చేసిన ప్రతిపాదనలను చత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి పంపింది. చత్తీస్‌గఢ్‌తో పాటు మహారాష్ట్ర, ఒడిశా, జార□ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు కూడా వెంటనే శాంతి చర్చలకు రావాలని మావోయిస్టులు విజ్ఞప్తి చేస్తున్నారు. 'అణచివేతకు గురైన ప్రజలు, అణగారిన వర్గాలు, అణచివేతకు గురైన జాతీయతలకు వ్యతిరేకంగా 'కగార్' యుద్ధం జరుగుతోంది' అని మావోయిస్టులు కుండబద్దలు కొట్టినట్టు స్పష్టం చేస్తున్నారు.

ఇది కేవలం మావోయిస్టులకు, ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న సాధారణ వివాదం కాదు. జనవరి 2024 నుంచి 'ఆపరేషన్ కగార్' పేరుతో కొనసాగుతున్న ఈ మారణహోమంలో ఇప్పటివరకు 400 మందికి పైగా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ మానవ విధ్వంసానికి వ్యతిరేకంగా దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగానూ గళాలు వినిపిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో సైతం భారతదేశంలో ఆదివాసీల హక్కుల ఉల్లంఘన తీవ్రంగా చర్చకు వచ్చింది. ఈ దారుణమైన యుద్ధంలో భారత ప్రభుత్వం కేవలం తన సైనిక బలగాలనే కాకుండా ఆదివాసీ యువతను సైతం నియమించి, వారిచేత ఇతర ఆదివాసీలను చంపిస్తోంది.

బలవంతంగా లొంగిపోయిన నక్సలైట్లను కూడా ప్రభుత్వ అణచివేత వ్యూహంలో భాగంగా ఉపయోగించే ప్రమాదం ఉంది. ఇది ఆ ప్రాంతంలో అంతర్యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తోంది. గత ఏడాది ప్రధాని నరేంద్ర మోడీ ఆస్ట్రియా పర్యటన సందర్భంగా వియన్నాలో జరిగిన కమ్యూనిటీ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ బుద్ధుడిని ఇచ్చిందని, యుద్ధాన్ని కాదని ప్రపంచానికి గర్వంగా చెప్పగలమని అన్నారు. అంతేకాదు భారతదేశం ఎప్పుడూ శాంతి గురించి మాట్లాడుతుందన్నారు. మరి ఆయన ప్రభుత్వం దేశంలో చేస్తున్నదేమిటని ప్రపంచ దేశాలు ప్రశ్నిస్తున్నాయి. సొంత ప్రజలను సొంత ప్రజలపైనే ఉసిగొల్పుతున్న ప్రభుత్వ దుర్మార్గపు చర్య ఇది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఏర్పడిన శాంతి చర్చల కమిటీ తక్షణమే కాల్పుల విరమణ పాటించి శాంతి చర్చలకు రావాలని ప్రభుత్వానికి, మావోయిస్టులకు విజ్ఞప్తి చేసింది. ఇప్పుడు మరోసారి హైదరాబాద్‌లో ఏర్పడిన శాంతి చర్చల కమిటీ చేసిన ప్రతిపాదనకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సానుకూలంగా స్పందించింది.

ప్రజల ప్రయోజనాలను కేవలం సాయుధపోరాటం ద్వారానే కాకుండా ఇతర శాంతియుత మార్గాల్లోనూ సాధించవచ్చని వారు స్పష్టం చేశారు. తీవ్రమైన పోరాటంలో చిక్కుకున్నా మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధంగా ఉండడం వారి రాజకీయ పరిణతిని, ప్రజలపట్ల వారికున్న నిబద్ధతను తెలుపుతోంది. కేవలం ఆదివాసీల గురించే కాకుండా ఆదివాసీయేతర ప్రజల ప్రయోజనాల గురించి కూడా వారు ఆలోచిస్తున్నారు. శాంతి చర్చలకు అనుకూలమైన వాతావరణం ఏర్పడితే, పాలకుల అభివృద్ధి నమూనా తెచ్చిన మారణహోమం, రాజ్యాంగ పాలనలో నెలకొన్న సామాజిక, సాంస్కృతిక ఆందోళనల గురించి కూడా చర్చించడానికి వారు సిద్ధంగా ఉన్నారు.మతపరమైన మైనారిటీలపై జరుగుతున్న వివక్ష, ఆదివాసీ, ఆదివాసీయేతర ప్రజల సాంస్కృతిక సంప్రదాయాల రక్షణ గురించి వారు గళం విప్పుతున్నారు. పౌరుల ప్రాణాలకు అత్యంత విలువనిస్తూ, మావోయిస్టులు శాంతి చర్చలకు సుముఖత వ్యక్తంచేయడం వారి మానవత్వాన్ని చాటుతోంది. ఆరు రాష్ట్రాల్లో భీకర యుద్ధం కొనసాగుతున్నా, పౌర సమాజం హృదయపూర్వక పిలుపునకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ వెంటనే స్పందించడం గమనార్హం. చర్చలతో తమకు లాభం చేకూరుతుందా లేదా అనే స్వార్థపూరిత ఆలోచనను పక్కనబెట్టి, శాంతి ప్రతిపాదన వచ్చినప్పుడల్లా మావోయిస్టులు సానుకూలంగా స్పందించడం వారి చిత్తశుద్ధిని, ప్రజల పట్ల వారికున్న బాధ్యతను తెలుపుతోంది.

# విధానాల లోపం.. ఈశాన్యానికి శాపం




ఈశాన్య భారతంలోని రాష్ట్రాల పురోభివృద్ధికోసం 1991 లో భారత ప్రభుత్వం చేపట్టిన లుక్ ఈస్ట్ పాలసీ (ఎల్ఇపి ), 2014లో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రకటించిన యాక్ట్ ఈస్ట్ పాలసీ (ఎఇపి) కోరుకున్న లక్ష్యాలను సాధించలేకపోయాయి. ఈశాన్య భారతంతో తూర్పు, ఆగ్నేయాసియా సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో భారత విదేశాం గ విధానంలో రూపుదిద్దుకున్న కీలక విధానాలు ఇవి. భారతదేశ భౌగోళిక, రాజకీయ, ఆర్థిక ప్రాధాన్యతల దృష్టితో ఈ విధానాలను రూపొందించారు. ఆసియాలో బలమైన ఆర్థిక వ్యవస్థలతో దేశాన్ని అనుసంధానం చేయడానికి, ప్రాంతీయ శక్తులను సమతుల్యం చేయడానికి, దాని వ్యూహాత్మక ప్రభావం పెంచేందుకు ఈ విధానాలు తోడ్పడతాయి.

తూర్పు దేశాలతో భారత దేశ సంబంధాల పటిష్టతకు ఎల్ఇపి పునాది వేసినా, ఎఇపి ఈ సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి, అమలుకు కృషి చేసింది. రెండు విధానాలు ఈశాన్య భారతాన్ని ఆగ్నేయాసియాకు కీలకమైన ద్వారంగా నిలిపాయి. ఈశాన్యంలో 8 రాష్ట్రాలు- ఆసోం, అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర రాష్ట్రాలు బంగ్లాదేశ్, భూటాన్, చైనా, మయన్మార్, నేపాల్ దేశాలతో సరిహద్దులను పంచుకుంటాయి. దీంతో ఈ ప్రాంతం భౌగోళికంగా, రాజకీయంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది.భౌగోళికంగా ఒంటరితనం, మౌలిక సదుపాయాల లేమి, తిరుగుబాట్ల కారణంగా ఈశాన్యప్రాంతం చరిత్రాత్మకం గా అణచివేతకు గురైంది. అటువంటి ప్రాంతం ఎల్ఇపి, ఎఇపి విధానాలకు కేంద్ర బిందువు అయింది. ఈ ప్రాంతాలను ఆర్థిక కార్యకలాపాలు, కనెక్టివిటీ, వ్యూహాత్మకంగా స్పష్టమైన కేంద్రంగా మార్చాలని ఈ విధానాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ప్రస్తుతం రెండు విధాల లక్ష్యాలు, సాధించిన విజయాలు, లోపాలను విమర్శనాత్మకంగా పరిశీలించాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ రాష్ట్రాలు భారతదేశ ప్రాంతీయ ఉనికిని గణనీయంగా విస్తరించినా, వాటి విజయం, అమలులో సవాళ్లు, దేశీయపరమైన పరిమితులు, భౌగోళిక, రాజకీయ క్లిష్ట పరిస్థితులు వల్ల పెద్దగా లక్ష్యాలు నెరవేరలేదేమో.1990వ దశకం ప్రారంభంలో ప్రధాని పివి నరసింహారావు హయాంలో భారతదేశ ఆర్థిక సరళీకృత విధానంతో సమానంగా లుక్ ఈస్ట్ పాలసీ రూపుదిద్దుకుంది. అదే సమయంలో భారతదేశానికి అత్యంత మిత్రదేశమైన సోవియెట్ యూనియన్ పతనంతో మన దేశం ప్రత్యామ్నాయ ఆర్థిక భాగస్వామ్య దేశాలను వెతుక్కోవలసిన అవసరం ఏర్పడింది. దీంతో మన దేశం సింగపూర్, మలేషియా, థాయిలాండ్ వంటి ఆగ్నేయాసియా దేశాలతో పాటు, జపాన్, దక్షిణకొరియా వంటి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు గల తూర్పు ఆసియా దేశాలపై దృష్టి సారించాల్సివచ్చింది. అలాగే, మౌలిక సదుపాయాల అభివృద్ధి కీలకమైంది. ఎఇపి కింద బంగ్లాదేశ్‌తో అగర్తల అఖౌరా రైలు లింక్, మణిపూర్, అసోంలో రహదారుల అభివృద్ధి వంటి ప్రాజెక్టులు చేపట్టారు. దీంతో అంతర్ ప్రాంతీయ, సరిహద్దు కనెక్టివిటీ కొంతమేరకు మెరుగుపడింది.మోడీ సర్కార్ చేపట్టిన ఎఇపి విధానం కింద ఈశాన్య కనెక్టివిటీ విజన్ 2020 అమలుతో రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలలో పెట్టుబడులకు వీలుకలిగింది. భారతదేశంతోపాటు, పొరుగు దేశాలనుంచి ఈశాన్య భారతం ఒంటరితనం కాస్తతగ్గింది. అయితే, మణిపూర్‌లో ఇండో మయన్మార్ సరిహద్దుకు కంచెవేయాల్సి రావడం, మయన్మార్ భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య విధానాన్ని భారతదేశం రద్దు చేయడం వంటి చర్యలు ఎల్ఇపి, ఎఇపి విధానాల అమలుపై ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వ పతనం తర్వాత ఇండో బంగ్లాదేశ్ సంబంధాలు దెబ్బ తినడం కూడా కీలక అవరోధంగా పనిచేశాయి. 2014లో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాక్ట్ ఈస్ట్ పాలసీ, ఎల్ఇపి పునాదులపై నిర్మించినప్పటికీ, ఎఇపి నిష్క్రియాత్మక దశుంచి చురుగ్గా అభివృద్ధి పై దృష్టి పెట్టింది.ఎఇపి తన భౌగోళిక పరిధిని ఆగ్నేయాసియాకు మాత్రమేకాక, తూర్పు ఆసియా, ఇండో- ఫసిఫిక్, ఆస్ట్రేలియా, పసిఫిక్ దేశాలకు కూడా విస్తరించింది. అయితే రెండు విధానాలు అమలులో లోటు ఆందోళన కల్గిస్తోంది. భారతదేశం- మయన్మార్, థాయిలాండ్ త్రైపాక్షిక రహదారి వంటి భారీ కార్యక్రమాలు తీవ్ర అసమర్థత, నిధుల కొరతవల్ల తీవ్రజాప్యాన్ని ఎదుర్కొంటున్నందువల్ల ప్రాజెక్టుల అమలు దెబ్బతింది. ఎఇపి విధానం ప్రతిష్ఠాత్మకంగా దార్శనికతతో చేపట్టినా, ఆచరణలో ఇబ్బందులు ఎదురయ్యా యి. ఉదాహరణకు జపాన్‌తో ప్రతిపాదించిన ఆసియా -ఆఫ్రికా గ్రోత్ కారిడార్ పురోగతి చైనా చేపట్టిన బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బిఆర్ఐ) ప్రాజెక్టుతో పోలిస్తే నత్తనడకగా సాగింది. మన దేశం దేశీయ మౌలిక సదుపాయాలలో అడ్డంకులు, ఇతర లోపాలు, విదేశీ పెట్టుబడిదారులు ఆసక్తి చూపకపోవడం మరింత నిరుత్సాహపరచాయి. దీంతో ఎఇపి లక్ష్యమైన కనెక్టివిటీ దెబ్బతింది. నిజానికి దేశీయంగా, ఈశాన్య ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, కనెక్టివిటీ ప్రాజెక్టులను వేగవంతం చేయడం వల్ల ఆగ్నేయాసియాకు ప్రవేశద్వారంగా ఈ ప్రాంతం సామర్థ్యం ఎంతగానో పెరుగుతుంది. చైనా ఆర్థిక ఆధిపత్యాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు భారతదేశం విలువలతో కూడిన ప్రజలతో పరస్పర సంబంధాలను నిర్మించుకునేందుకు, సాంస్కృతిక సంబంధాలను మరింత పటిష్టపరచుకునేందుకు కృషిచేయాలి. ఎఇపి విజయం స్థిరమైన రాజకీయ సంకల్పం, సమర్థంగా అమలు, ఈ ప్రాంతం భౌగోళిక రాజకీయ సంక్లిష్టతలను పరిష్కరించేందుకు స్పష్టమైన వ్యూహాన్ని అనుసరించడంపై ఆధారపడి ఉంటుంది. ఈశాన్య ప్రాంతాన్ని ఆగ్నేయాసియాకు వారధిగా నిర్మించేందుకు భారత విస్తృత విదేశాంగ విధానాల లక్ష్యాలతో ఎఇపి, ఎల్ఇపిలను అనుసంధారపరచడం కీలకం.ఆగ్నేయాసియా దేశాలతో ముఖ్యం గా మయన్మార్, థాయిలాండ్లతో సరిహద్దు వాణిజ్యం, కనెక్టివిటీ ప్రోత్సహించడం ద్వారా ఈశాన్య ప్రాంతాన్ని ఆర్థిక నెట్ వర్క్‌లతో అనుసంధానం చేసేందుకు ఎల్ఇపి విధానం తోడ్పడింది. ఆర్థిక వ్యవహారాలకు అతీతంగా ఈ విధానాలు భద్రతాపరమైన సహకారాన్ని పెంపొందించడం ద్వారా ఈశాన్య రాష్ట్రాల వ్యూహాత్మక ఔచిత్యాన్ని పెంచుతాయి. ఎఇపి మయన్మార్‌తో సంబంధాల ద్వారా సరిహద్దు తిరుగుబాట్లు, అక్రమ రవాణాను ఎదుర్కొనడానికి ప్రాధాన్యత ఇచ్చింది. అయితే వియత్నాం వంటి ఆసియన్ దేశాలతో భారతదేశ రక్షణ సంబంధాలు ప్రాంతీయ భద్రత విస్తరణలో ఈశాన్య రాష్ట్రాల పాత్రను పరోక్షంగా బలోపేతం చేస్తాయి.ఇలాంటి ప్రాధాన్యం ఉన్నా, ఎల్ఇపి, ఎఇపి ఈశాన్య ప్రాంతాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడంలో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొన్నాయి. అమలులో జాప్యం క్లిష్టమైన అడ్డంకిగా మారింది. మయన్మార్‌లో ప్రభుత్వం అసమర్థతలు, నిధుల కొరత, రాజకీయ అస్థిరత కారణంగా ట్రైలేటరల్ హైవే, కలడాన్ ప్రాజెక్టులకు పెను సవాళ్లు ఎదురయ్యాయి. విపరీతమైన జాప్యం కారణంగా ఈశాన్య రాష్ట్రాల ప్రాంతీయ వాణిజ్య నెట్ వర్క్ అమలు దెబ్బతింది. ఈశాన్య రాష్ట్రాలలో ఆర్థిక అసమానతలు కూడా సవాళ్లుగా నిలిచాయి. అసోం, త్రిపుర వంటి రాష్ట్రాలు కనెక్టివిటీ, వాణిజ్య కార్యక్రమాల ద్వారా ప్రయోజనం పొందగా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ వంటి కొండ ప్రాంత రాష్ట్రాలలో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో అభివృద్ధి చెందలేదు. కేవలం పెద్ద ప్రాజెక్టులపైనే దృష్టి సారించి, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయకపోవడం, స్థానిక మార్కెట్‌లను ప్రోత్సహించకపోవడంతో సమగ్ర అభివృద్ధి దెబ్బతింది. ఇవి ప్రాంతీయ అభివృద్ధిలో కీలకమైనవి. దేశీయపరమైన ఇబ్బందులు, పరిమితులు, విధానాల ప్రభావాన్ని తగ్గిస్తాయి.నిరంతర విద్యుత్ సరఫరా, బలమైన పారిశ్రామిక అభివృద్ధి లేకపోవడమే కాక, మౌలిక సదుపాయాలు మరీ దారుణంగా ఉండడంతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకట్టుకోలేకపోయాయి. ఈ ప్రాంతం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులపై పూర్తిగా ఆధారపడడం, అవినీతి, పాలనాపరమైన సమస్యలు ప్రాజెక్టుల అమలుకు పెద్ద అవరోధం అయ్యాయి. ఆగ్నేయాసియాలో దూసుకుపోతున్న చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ ప్రాజెక్టుతో పోల్చినప్పుడు భారతదేశం అమలు చేస్తున్న ఎఇపికి తగినంత ఆర్థిక వనరులు అందలేదు. ఈ లోపాలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలి.అంకితభావంతో నిధుల కేటాయింపు చేపట్టి పాలనా యంత్రాంగాన్ని మరింత క్రమబద్ధీకరించి ప్రాజెక్టు అమలును వేగవంతం చేయాలి.

# ఢిల్లీ ధమాకా.. లక్నోపై ఘన విజయం








లక్నో: బౌలర్లతో పాటు బ్యాటర్లూ సమిష్టిగా రాణించడంతో ఢిల్లీ క్యాపిటల్స్ ఈ సీజన్‌లో ఆరో విజయాన్ని నమోదు చేసింది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు.. ప్రత్యర్థిపై 8 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఈ సీజన్ ఆరంభంలో ఢిల్లీ చేతిలో ఎదురైన పరాభవానికి బదులు తీర్చుకోవాలన్న లక్నో ఆశలపై నీళ్లు చల్లుతూ.. ఆ జట్టు నిర్దేశించిన 160 పరుగుల లక్ష్యాన్ని 17.5 ఓవర్లలోనే దంచేసింది. రాహుల్ (42 బంతుల్లో 57 నాటౌట్, 3ఫోర్లు, 3సిక్సులు), అభిషేక్ పొరెల్ (36 బంతుల్లో 51, 5 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకాలతో రాణించారు. తొలుత లక్నో.. ఢిల్లీ బౌలర్ల ధాటికి 159/6కే పరిమితమైంది. మార్క్రమ్ (33 బంతుల్లో 52, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) ఆల్‌రౌండ్ (బంతితో 2/30) మెరుపులు వృథా అయ్యాయి. క్యాపిటల్స్ బౌలర్ ముకేశ్ కుమార్ (4/33) లక్నోను స్వల్ప ఛేదనను ఢిల్లీ దూకుడుగా ఆడి 17.5 ఓవర్లలోనే దంచేసింది. యువ ఓపెనర్ పొరెల్.. రాహుల్‌తో పాటు అక్షర్ పటేల్ (34 నాటౌట్) ధనాధన్ మెరుపులతో లక్ష్యం మరింత చిన్నదైంది. రెండు బౌండరీలు, ఓ సిక్సర్‌తో ఇన్నింగ్స్‌ను వేగంగా మొదలుపెట్టిన కరుణ్ నాయర్ (15) మార్క్రమ్ బౌలింగ్‌లో పెవిలియన్ చేరినా ఈ త్రయం దంచడంతో లక్నోకు ఓటమి తప్పలేదు. పొరెల్ తొలి ఓవర్ నుంచే బౌండరీలతో విరుచుకుపడ్డాడు. బిష్ణోయ్ 11వ ఓవర్లో 83 మీటర్ల భారీ సిక్సర్‌తో పొరెల్ హాఫ్ సెంచరీ పూర్తిచేశాడు.

ఇదే ఓవర్లో రాహుల్ కూడా 86 మీటర్ల సిక్సర్ బాదాడు. అయితే మార్క్రమ్ 12వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయిన పొరెల్.. డీప్ మిడ్ వికెట్ వద్ద మిల్లర్ చేతికి చిక్కడంతో 69 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. పొరెల్ నిష్క్రమించినా అక్షర్ దూకుడు ఆపలేదు. బిష్ణోయ్ 14వ ఓవర్లో అతడు రెండు భారీ సిక్సర్లు బాదిన అక్షర్.. దిగ్వేశ్ బౌలింగ్‌లోనూ బంతిని స్టాండ్స్‌లోకి పంపాడు. తన మాజీ జట్టు అయిన లక్నోపై రాహుల్ రాణించడం మ్యాచ్‌లో కొసమెరుపు!

స్లో టర్నర్ అయిన లక్నో పిచ్.. తొలి ఇన్నింగ్స్‌లో భిన్నంగా స్పందించడంతో పంత్ సేనకు బ్యాటింగ్ తిప్పలు తప్పలేదు. పిచ్ స్వభావం తెలిసిన ఢిల్లీ సారథి అక్షర్.. బౌలింగ్ దాడిని ప్రారంభించడంతో పాటు పవర్ ప్లేలో వరుసగా మూడు ఓవర్లూ (19 పరుగులే ఇచ్చాడు) తానే వేశాడు. మార్ష్ (45) బ్యాట్ ఝుళిపించేందుకు ఇబ్బందులు పడగా.. మార్క్రమ్ కూడా ఆరంభంలో తడబడ్డా తర్వాత పుంజుకున్నాడు.

ముకేశ్ 4వ ఓవర్లో అతడు 4, 6 కొట్టగా చమీర ఓవర్లో మార్ష్ సిక్సర్‌తో లక్నో 50 పరుగుల మార్కును అందుకుంది. గత ఆరు ఇన్నింగ్స్‌లలో అతడికి ఇది నాలుగో అర్ధ శతకం. కానీ మార్క్రమ్,( మార్ష్ క్రీజులో ఉన్నా 10 ఓవర్లకు లక్నో చేసింది 87 పరుగులే. 9వ ఓవర్ ఆఖరి బంతికి చమీర.. మార్క్రమ్‌ను ఔట్ చేసి 87 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరదించాడు. పూరన్ (9)ను స్టార్క్ బోల్తా కొట్టించాడు. ముకేశ్ 14వ ఓవర్లో.. సమద్ (2)తో పాటు మార్ష్‌నూ ఔట్ చేసి లక్నోకు డబుల్ షాకులిచ్చాడు. బదోని (21 బంతుల్లో 36, 6 ఫోర్లు) వేగంగా ఆడగా 15 బంతులెదుర్కొన్న మిల్లర్ (14 నాటౌట్) ధాటిగా ఆడలేకపోయాడు.

సంక్షిప్త స్కోర్లు

లక్నో: 20 ఓవర్లలో 159/6 (మార్క్రమ్ 52, మార్ష్ 45, ముకేశ్ 4/33, స్టార్క్ 1/25)బీ

ఢిల్లీ: 17.5 ఓవర్లలో 161/2(రాహుల్ 57 నాటౌట్, పొరెల్ 51, మార్క్రమ్ 2/30)




## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| గుజరాత్ | 8 | 6 | 2 | 12 | 1.10 |
| ఢిల్లీ | 8 | 6 | 2 | 12 | 0.65 |
| బెంగళూరు | 8 | 5 | 3 | 10 | 0.47 |
| పంజాబ్ | 8 | 5 | 3 | 10 | 0.17 |
| లక్నో | 9 | 5 | 4 | 10 | -0.05 |
| ముంబై | 8 | 4 | 4 | 8 | 0.48 |
| కోల్‌కతా | 8 | 3 | 5 | 6 | 0.21 |
| రాజస్థాన్ | 8 | 2 | 6 | 4 | -0.63 |
| హైదరాబాద్ | 7 | 2 | 5 | 4 | -1.21 |
| చెన్నై | 8 | 2 | 6 | 4 | -1.39 |

నోట్: జ- జట్టు, మ్యా- మ్యాచ్,
గె-గెలుపు, ఓ-ఓటమి,

# దోపిడీ రహిత సమాజం కోసం.. పునరంకితమవుదాం


**వందేళ్ల కిందట మన దేశంలో మొట్టమొదటిసారిగా మే డే జరుపుకున్నాం. 1923లో మే డే సందర్భంగా మద్రాస్ మెరీనా బీచ్‌లో కామ్రేడ్ సింగరవేలు ఎర్రజెండా ఆవిష్కరించారు. అయితే నేడు మన కార్మిక వర్గం తిరిగి బ్రిటిష్ వలస పాలన నాటి పరిస్థితులలోకి నెట్టివేయబడుతోంది. ఎనిమిది గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల స్వేచ్ఛాధీనం కోసం చేసిన పోరాటానికి చిహ్నం మేడే. కార్మిక వర్గ పోరాటాలు, త్యాగాల ఫలితంగానే 8 గంటల పని విధానం ఏర్పడింది. గరిష్టంగా రోజుకి 8 గంటల పని, వారానికి 48 గంటల పని వుండాలని 1919లో జరిగిన ఐఎల్ఓ (అంతర్జాతీయ కార్మిక సంస్థ) మొదటి సమావేశం నిర్ణయించింది. అంతేగాదు, కార్మికులు వర్గపోరాటం ద్వారా మాత్రమే మెరుగైన పని పరిస్థితులను సాధించుకోగలిగారు. సంఘాన్ని ఏర్పాటుచేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కూడా వారు పొందగలిగారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే 1948లో ఫ్యాక్టరీల చట్టం రూపొందించబడింది. స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్న కార్మికవర్గ ఆకాంక్షలు కొంతమేరకు ప్రతిబింబించేలా పని గంటలకు సంబంధించిన కొన్ని సెక్షన్లను ఈ చట్టంలో పొందుపరిచారు. అయితే, పెట్టుబడిదారుల లాభాల పెంపుకోసం ఏర్పడిన నయా ఉదారవాద పాలనలో పని గంటలను పెంచడం ద్వారా, వారు కష్టపడి సాధించుకున్న హక్కులపై దాడి చేయడం ద్వారా కార్మికులను దోచుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి.**

మోడీ ప్రభుత్వం ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్లలో ఒకటైన ఉపాధి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన నిబంధనల విషయమై సంస్థలకు మినహాయింపునిచ్చే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తున్నది. ఆ వెంటనే పలు రాష్ట్ర ప్రభుత్వాలు పని గంటలను 8 నుంచి 12కు పెంచుతూ ఫ్యాక్టరీ చట్టాన్ని సవరించాయి. అయితే కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వాటిలో కొన్ని రాష్ట్రాలు వెనక్కి తగ్గాయి. ఈ క్రమంలోనే బిజెపి పాలనలో వున్న కర్ణాటక, డిఎంకె నాయకత్వంలోని తమిళనాడు ప్రభుత్వం కార్మికుల పనిగంటలను పెంచేలా ఫ్యాక్టరీల చట్టాన్ని సవరించాయి. కార్మిక సంఘాలతో పాటు పాలక డిఎంకె మిత్రపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో తమిళనాడు ముఖ్యమంత్రి బిల్లును నిలిపివేస్తున్నట్టు ప్రకటించాల్సి వచ్చింది. కార్మికుడి నుంచి మరింత శ్రమను పిండుకోవాలన్నా, యజమాని లాభాలను మరింత పెంచుకోవాలన్నా పని గంటల పెంపు ముఖ్య సాధనంగా ఉపయోగపడుతుందన్నది తెలిసిన విషయమే.ద్రవ్యోల్బణం పెరిగిపోతోంటే మరీ ముఖ్యంగా ఆహారం, చమురు ధరలు పెరిగిపోతోంటే...అమెరికా, బ్రిటన్, అనేక యూరోపియన్ యూనియన్ దేశాలలో నిజవేతనాలు పడిపోతున్నాయి. బ్రిటన్‌లో జీవన ప్రమాణాలు 2022లో దారుణంగా పడిపోయాయి. భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2022-23 ఆర్థిక సర్వే ప్రకారం గత రెండేళ్లలో సుమారు 36.5 కోట్ల మంది గ్రామీణ కార్మికుల నిజవేతనాలు స్తబ్ధుగా వున్నాయి. 2014-15 నుంచి 2021-22 మధ్య నిజ వేతనాల వృద్ధి రేటు ఏడాదికి ఒక్క శాతం కంటే తక్కువగా నమోదైంది.

ప్రపంచవ్యాప్తంగా కార్మికవర్గం మేడే జరుపుకుంటున్న ఈ సందర్భంలో...పెట్టుబడిదారీ దేశాలలో 8 గంటల పని దినంతో పాటుగా కష్టపడి సాధించుకున్న హక్కులన్నీ దాడికి గురవుతున్నాయి. వేతనాలు, బోనస్‌లు, పింఛన్లు కోతకు గురవుతున్నాయి. పూర్తి పెన్షన్ పొందేందుకు రిటైర్మెంట్ వయసు పెంచుతున్నారు. కార్మిక సంఘాల హక్కులపై, మరీ ముఖ్యంగా సమ్మె చేసే హక్కుపైన దాడి జరుగుతోంది.

వ్యవస్థాగత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పెట్టుబడిదారీ వ్యవస్థ దాని నుంచి బైటపడే పరిష్కార మార్గాన్ని ఇప్పటికీ కనిపెట్టలేకపోయింది. కార్మిక వర్గం, శ్రమ జీవులు సృష్టించిన అపార సంపదను కొన్ని ధనిక దేశాలలో కొద్దిమంది స్వాధీనం చేసుకుంటున్నారు. అపూర్వమైన శాస్త్రసాంకేతిక పురోగతులను ప్రజా ప్రయోజనాల కోసం గాక, బడా కార్పొరేట్లు, బహుళజాతి కంపెనీల లాభాల కోసం వినియోగిస్తున్నారు. 1970లలో పెట్టుబడిదారీ సంక్షోభానికి పరిష్కారంగా తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానం విఫలమైనట్టుగా చాలా చోట్ల అంగీకరిస్తున్నారు. సంపద సృష్టికర్తలైన కార్మికులకు, ఆ సంపదను సొంతం చేసుకొనే బడా పెట్టుబడిదారులకు మధ్య తీవ్రమౌతున్న వైరుధ్యాలకు పరిష్కారాన్ని కనుగొనలేకపోతున్నట్లు పెట్టుబడిదారీ విధానం గ్రహించింది.

ఈ తీవ్ర వైరుధ్యాలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అన్ని రకాల భారీ పోరాటాలలోనూ



కనిపిస్తున్నాయి. రవాణా కార్మికులు, రైల్వే కార్మికులు, నర్సులు, డాక్టర్లతో సహా ఇతర ఆరోగ్య రంగ కార్మికులు, టీచర్లు, లెక్చరర్లు, విద్యారంగ ఉద్యోగులు, రిటైల్ రంగ కార్మికులు, ప్రభుత్వ రంగ ఉద్యోగులు, ఆటోమొబైల్ కార్మికులు, అమేజాన్, గూగుల్, స్టార్‌బక్స్ కార్మికులు, గిగ్ వర్కర్లు తదితరులు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, గ్రీస్...ఇతర అనేక దేశాలలో మునుపెన్నడూ లేని విధంగా సుదీర్ఘ సమ్మెలకు, అపూర్వమైన పోరాటాలకు దిగుతున్నారు.

మన దేశానికి వచ్చేసరికి 2022 మార్చిలో పది కేంద్ర కార్మిక సంఘాలు ఐక్య వేదికను ఏర్పాటు చేసుకుని రెండు రోజుల పాటు సమ్మె చేశాయి. ఇదిగాక బొగ్గు కార్మికులు, విద్యుత్, స్టీల్, బ్యాంకు, బీమా, స్కీమ్ వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు రంగాల వారీగా పోరాటాలు చేపడుతున్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాను, ఇతర డిమాండ్ల సాధన కోసం సమ్మెలు చేస్తున్నారు. ఈ పోరాటాల ధాటికి నూతన ఆర్థిక విధానాలు కొంత మేరకు వెనకపట్టు పట్టాయి. లేబర్‌కోడ్లు పార్లమెంట్‌లో పాసై మూడు సంవత్సరాలైనప్పటికీ వాటిని ప్రకటించలేకపోయింది. స్కీమ్ వర్కర్లు పోరాటాల ద్వారా వేతనం, ఇతర బెనిఫిట్లను సాధించుకోగలిగారు. పేదలకు, మరీ ముఖ్యంగా మహిళలు పిల్లలకు సేవ చేసే ఈ పథకాలను ప్రైవేటీకరించకుండా, నిర్వీర్యం చేయకుండా అడ్డుకోగలిగారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వాన రైతాంగం చేపట్టిన చారిత్రిక పోరాటంతో మోడీ ప్రభుత్వం దిగివచ్చి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాల్సి వచ్చింది.

సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు తమ ఉమ్మడి సమస్యలపై పోరాడేందుకు కలిసికట్టుగా ముందుకొస్తున్నారు. నేడు కేంద్రంలో అధికారంలో వున్న మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దూకుడుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలే వారి సమస్యలకు మూల కారణం. అందుకే వీటికి వ్యతిరేకంగా సిఐటియు, ఎఐకెఎస్, ఎఐడబ్ల్యుయు ఏప్రిల్ ఐదవ తేదీన భారీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని నిర్వహించాయి. అయితే, మన దేశంతోపాటు ప్రపంచ స్థాయి అనుభవాలను చూసినట్లయితే కేవలం పోరాటాలే సరిపోవు. నాయకత్వానికి నయా ఉదారవాద విధానాల పట్ల స్పష్టమైన ప్రత్యామ్నాయ దృక్పథం లేకపోవడాన్ని...

దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు చెందిన మితవాద శక్తులు అవకాశంగా తీసుకుని ప్రజల్లో వున్న అసంతృప్తి నుంచి ప్రయోజనం పొందుతున్నాయి. ఫ్రాన్స్, ఇటలీ, హంగేరి, పోలాండ్, నెదర్లాండ్స్...వంటి అనేక యూరోపియన్ దేశాలలోను, అమెరికాలోను ఇదే విధంగా జరిగింది. మన దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ నేతృత్వంలోని మతతత్వ విభజన శక్తులు లాభం పొందుతున్నాయి. మితవాద శక్తులు ఉదారవాదాన్ని వ్యతిరేకించకుండా...కులం, మతం, జాతి, భాష పేరిట శ్రామికుల మధ్య చిచ్చు పెట్టి ఐక్య పోరాటాలను బలహీన పరుస్తున్నాయి. భారత దేశంలో మనం చూస్తున్నట్టుగా పాలక వర్గాలు మితవాద శక్తులకు మద్దతునిస్తున్నాయి. అపఖ్యాతి పాలైన ఉదారవాదానికి స్పష్టమైన ప్రజానుకూల ప్రత్యామ్నాయాన్ని కలిగివున్న వామపక్షాలు పోరాటాల్లో గెలుపొందకూడదన్నదే వాటి లక్ష్యంగా వుంది.

అందుకే, తమ తక్షణ సమస్యలైన పని గంటలు, వేతనాలు, సాంఘిక భద్రత, పని ప్రాంత హక్కులు వంటి వాటికి...ఈ విధానాలను పెంచి పోషించే నయా ఉదారవాద రాజకీయాలకు మధ్య గల సంబంధాన్ని కార్మికులకు, ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. కార్మిక వర్గానికి, శ్రమజీవులకు తమ తక్షణ శత్రువు ఎవరో మిత్రుడు ఎవరో తెలుసుకునేలా చేయాలి. వారి అసలు శత్రువులైన నయా ఉదారవాద విధానాలకు, దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు, పాలక- కాషాయ-కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరు సల్పేలా దిశానిర్దేశం చేయాలి. దోపిడీ రహిత సమాజాన్ని సాధించుకునే దిశగా కదలాలి. కష్టపడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మాత్రమే కాకుండా...పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి మొత్తం సమాజాన్ని విముక్తి చేయడం కోసం పునరంకితమవుదాం. 2023 మేడే నాడు మనం చేస్తున్న ప్రతిజ్ఞ ఇది.

# ప్రపంచీకరణపై సంధించిన కవితాస్త్రం

**అనునిత్యం మనిషిని సమ్మోహనపరుస్తూనే ఇప్పుడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్నఅతిపెద్ద సమస్య అయిపోయింది ప్రపంచీకరణ. జనజీవితమంతా మెల్లమెల్లగా దాని వ్యామోహపు కోరల్లో చిక్కుకొని దాని ఉక్కు పిడికిలిలో బిగుసుకుపోతూవుంది. ఆది చాప కింద నీరులా ప్రపంచ మంతా ఆక్రమించుకుంటూ వుంటే మనిషి దానికి దాసోహమైపోయి తన అస్తిత్వాన్నే కోల్పోతున్నాడు. ప్రపంచీ కరణ ఆవాహనతో మన సంపదే మనకు దూరమైపోతూ వుంది. మన హృదయాల్ని స్పృశించే అనుబంధాలు ఆర్థిక బంధాలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ధాటికి కవిత్వమూ నిరసన వెల్లువవుతోంది. అగ్రరాజ్యాల సామ్రాజ్యవాద దాహానికి చిన్నదేశాలు దాసోహమయ్యే వైనాన్ని అది తూర్పారబడుతోంది. ప్రపంచీకరణ నీడలో మనుగడ సాగిస్తున్న మనిషి జీవితం విలువలు కోల్పోవడాన్ని అది ఎత్తిచూపుతోంది. గ్లోబలైజేషన్ ఉక్కుపాదాల కింద నలిగిపోతున్న జనజీవితాల విషాదాన్నీ, పైకి కనిపించే పూల దరహాసం వంటి మోజులో పడి పతనమైపోతున్న సంస్కృతిని చూసి కవిత్వం కన్నీళ్ళ పర్యంతమై పోతోంది. రోజురోజుకూ సహజ సౌందర్యాలను కోల్పోతూ కృత్రిమత్వాన్ని నింపుకుంటున్న మన పల్లెల దీనస్థితిని అది దృశ్యమానం చేస్తూ ప్రపంచీకరణ పట్ల వుండవలసిన అప్రమత్తతను ప్రమాద హెచ్చరికలా గుర్తుచేస్తూ వుంది.**



'భారతదేశం అట్లాంటిక్ మహాసముద్రం మీదికి ఒరిగి పోతోంది' అంటూ మూడు వాక్యాల్లో సామ్రాజ్యవాదపు వికటాట్టహాసాన్ని ధ్వనింపజేశాడు కవివరేణ్యుడు అద్దేపల్లి రామమోహనరావు. సామ్రాజ్యవాద దాహానికి అట్లాంటిక్ మహాసముద్రం ప్రతీక అయింది. మనిషికి ముంచుకొచ్చే ప్రమాదానికి సముద్రం సంకేతమైంది.

'ఇలా వుంటుందనుకోలేదు/ఉరితాడు
ఇంత అందంగా వుంటుందనుకోలేదు
ఒకర్నుంచి ఒకరిని వేరుచేసి
ఇంటినిండా శ్మశానం చేస్తుందనుకోలేదు
అందరం ఒకే ఇంటిలో వుంటాం
ప్రక్కప్రక్కనే కూర్చోనున్నా
ఒకరితో ఒకరం మాట్లాడుకోలేం
ఇల్లంతా పరచుకున్న రంగుల్లో
ఊపిరాడక మునకవేస్తుంటాం'
('ఉరితాడు' ఖండిక నుంచి)

అంటూ ఉరితాడై మానవజీవితాన్ని కబళిస్తూ మనిషి అనుభూతుల్నీ, అనుబంధాల్ని పూర్తిగా తన వశం చేసుకుంటున్న ప్రపంచీకరణ పదఘట్టనల ఉధృతాన్ని వర్ణిస్తాడు వర్తమాన కవి ఆశారాజు. ప్రపంచీకరణ విసిరిన అందమైన సాంకేతికత వలలో చిక్కుకుని విలవిలలాడు తోంది మానవ జీవితం. మన శరీరాలు మాత్రం పక్కపక్కనే వున్నా ఆప్యాయంగా మాట్లాడుకోలేని మన మనసులు మాత్రం ఆ సాంకేతికతకు కనెక్టు అయిపోయి వుంటుంది. మన ఆప్యాయతల్నీ, అనుబంధాల్నీ రంగరంగుల చానళ్ల రూపంలో, ఎన్నో హంగుల సోషల్ మీడియా యాప్‌ల రూపంలో హరించివేయడానికి మనమధ్యే పొంచివుంటుంది ప్రపంచీకరణ. అవును%ా%దానికి ఉరితాడును మించిన ప్రతీక ఏముంటుంది!? అది మనిషి నిండా కృత్రిమత్వాన్ని, యాంత్రికతనూ నింపేస్తూ అతనిలోని అసల్కైన స్పృహను మాయం చేసేస్తూవుంది. ఆ యాంత్రికతలోనే మనిషి కొట్టుమిట్టాడుతూ మనిషితనాన్నే కోల్పోతూ వుంటాడు. అందుకే మనచుట్టూ అన్నీ వున్నా, మనచుట్టూ అందరూ వున్నా ఎవరూ లేనితనంతో మనం తెచ్చిపెట్టుకున్న శ్మశాన వైరాగ్యాన్ని అనుభవిస్తుంటాం. మనల్ని ఆవహించేసిన టెక్నాలజీలో ఊపిరి తీసుకోవడం కూడా కష్టమైపోతోంది.

'చురుకుదారాలను ఒంటికి చుట్టుకొని
పెరటిబావి దగ్గర జలకాలాడిన
జ్ఞాపకాల ఊట ఒకటుండేది
జీవన వ్యాసార్థాలకు అటూ ఇటూ
గంటలమోతలేని రెక్కల విహారం
పక్షుల్ని కర్ణభేరీలకు తగిలించుకొని
లోపలి లోకాన్ని మేల్కొలిపే ప్రభాతగానం
కావిట్లో తెచ్చిన చెరువు చే్రవాలును
వసారాలో మట్టికుండతో అనుసంధానించే విన్యాసం
ఒకటుండేది ఒకటుండేది ఒకటుండేది'
('చాలా ఒకట్లుండేవి' ఖండిక నుంచి)

ఎన్నెన్నో అందాల్ని వొలికించిన, ఎన్నెన్నో మధురానుబూతుల్ని అందించిన జ్ఞాపకాలు ప్రపంచీకరణ ఉచ్చులో చిక్కుకొని క్రమంగా మాయమైపోతూ పురాజ్ఞాపకాలుగా మిగిలిపోవడాన్ని గుర్తుచేసుకుంటాడు వర్తమాన కవి ఎమ్వీ రామిరెడ్డి. పెరటిబావి, మనసులో రాగాల్ని పలికించే పక్షుల ప్రభాతగానం, మట్టికుండ ద్వారా మన వొంటినిండా ఆరోగ్యాన్నందించే చెరువు చే్రవాలు%ా% ఇప్పుడు ఈ పల్లె సౌందర్యాలన్నీ పురాజ్ఞాపకాల్కె పోతున్నాయి. ఆ జ్ఞాపకాల కోసం మనిషి పదేపదే పలవరించే క్షణాలు దాపురించే పరిస్థితి ఇప్పుడు వచ్చింది. ఆ పల్లెలోని పచ్చని పొలాలు కాలుష్యాన్ని వొంటినిండా నింపుకొనే ఫ్యాక్టరీలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ఒక అదృశ్యశక్తిలా మనిషి నుంచి అందమైన జీవితాన్ని వేరుచేసేస్తూ వుంది. అతడి పలుకుకూ, కులుకుకూ, ఆఖరికి అతడి పూర్తి బతుకుకూ కృత్రిమత్వపు నాజూకుతనాన్ని తొడిగేస్తూవుంది. అతడిలోని అసల్కైన మనిషితనాన్ని కడిగేస్తూవుంది. ఆ దృశ్యాల్ని చూసి కవిత్వం కొండంత ఆవేదనను వెళ్లగక్కుతూ పూలకీ, ప్లాస్టిక్ పూలకీ గల తేడాను విడమరచిచెబుతోంది. అది మనిషి మనుగడను ప్రశ్నిస్తూ ఒక బృహత్తర బాధ్యతతో చైతన్యవాహికై అనేక హెచ్చరికలు చేస్తూనేవుంది.